RNI NO. TELTEL/2021/81092
Published from Jagtial
Email: prajamantalu@gmail.com

# ప్రజా మంటలు

తెలంగాణ జాతీయ దినపత్రిక
సంపుటి (Volume) : 3 పేజీలు - 8
సంచిక (Issue) : 303 వెల - రూ 5:00
ఎడిటర్ : సిహెచ్.వి. ప్రభాకర్ రావు
prajamantalu.com

శనివారం
18, మార్చి 2023

Published From Jagithyal, Circulated to Jagtial, Jangaon,Jayashankar Bhoopalpally, Jogulamba Gadwal, Kamareddy, Karimnagar, Khammam, Komaram Bheem Asifabad, Mahabubabad, Mahabubnagar, Mancherial, Medak, Medchal, Nagarkurnool, Nalgonda, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla,Rangareddy, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal (Rural), Warangal (Urban), Yadadri Bhuvanagiri,

## విచారణ నిలిపివేయండి

**ఎమ్మెల్యేల కొనుగోలు కేసులో సుప్రీం కీలక వ్యాఖ్యలు**

**సిట్ విచారణ ఆపేయాలని ఆదేశాలు**



**హైదరాబాద్, మార్చి17(ప్రజామంటలు):** ఎమ్మెల్యేల కొనుగోలు కేసులో తెలంగాణ ప్రభుత్వం దాఖలు చేసిన పిటీషన్ పై సుప్రీంకోర్టులో విచారణ జరిగింది. సిబిఐ దర్యాప్తు ను నిలిపివేసి, సిట్ దర్యాప్తు సాగించాలని పిటిషన్ కోరారు. తెలంగాణ పోలీసుల దర్యాప్తు కూడా నిలుపుదల చేయాలన్న

మిగతా... 2లో



కొంపముంచిన

# అజాగ్రత్త..!

**షార్ట్ సర్క్యూటే ప్రధానకారణం**

**5, 7 అంతస్తుల్లోని దుకాణాలు పూర్తిగా కాలిపోయాయి**

**ఆరుగురు ప్రాణాలు కోల్పోయారు**

**భవనం లోపల చిక్కుకుపోయిన 12 మందిని కాపాడాం**

**అగ్నిమాపక శాఖ డీజీ నాగిరెడ్డి వెల్లడి**

**స్వప్నలోక్ కాంప్లెక్స్ ఘటనపై అగ్నిమాపక శాఖ వివరణ**

**ఘటనపట్ల తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన కేసీఆర్**

**మృతుల కుటుంబాలకు రూ. 5 లక్షల ఎక్స్‌గ్రేషియా ప్రకటన**

**కేసు నమోదు చేసిన మహంకాళి స్టేషన్ పోలీసులు**

**హైదరాబాద్, మార్చి17(ప్రజామంటలు):** సికింద్రాబాద్‌లోని స్వప్నలోక్ కాంప్లెక్స్‌లో జరిగిన అగ్ని ప్రమాదానికి షార్ట్ సర్క్యూటే కారణం అని ప్రాథ మికంగా భావిస్తున్నట్లు అగ్నిమాపక శాఖ డీజీ నాగిరెడ్డి తెలిపారు.

మిగతా... 2లో



# గ్రూప్-1 పరీక్ష రద్దు



## 4 పరీక్షలను రద్దు చేసిన టీఎస్పీఎస్సీ

**మరో రెండు పరీక్షలు కూడా రద్దుచేసే అవకాశం..!**

**రద్దైన ప్రిలిమినరీ పరీక్ష జూన్ 11న నిర్వహణ**

**వాయిదా పడనున్న గ్రూప్ 1 మెయిన్స్!!**

**అక్టోబర్‌లో నిర్వహించే అవకాశాలు**

**హైదరాబాద్, మార్చి17(ప్రజామంటలు):** ప్రశ్నాపత్రాల లీకేజీ వ్యవహారం కుదిపేస్తున్న నేపథ్యంలో తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ కీలక నిర్ణయం తీసుకుంది. గ్రూప్-1 ప్రిలిమ్స్ పరీక్ష తో పాటు ఏఈఈ, డీఏవో పరీక్షలను రద్దు చేస్తున్నట్లు ప్రకటించింది. రద్దు చేసిన గ్రూప్-1 ప్రిలిమ్స్ పరీక్షను ఈ ఏడాది జూన్ 11న నిర్వహించాలని నిర్ణయించింది. మిగతా పరీక్షల తేదీలను త్వరలోనే ప్రకటించనున్నట్టు ఓ ప్రకటనలో తెలిపింది. ఇటీవల అసిస్టెంట్ ఇంజినీర్ (ఏఈ) పేపర్ లీకేజీ కారణంగా ప్రత్యేక దర్యాప్తు బృందం(సిట్) నివేదిక ఆధారంగానే ఈ పరీక్షలను సైతం రద్దు చేయాలని నిర్ణయించినట్టు టీఎస్‌పీఎస్సీ తెలిపింది. గతేడాది అక్టోబర్ 16న గ్రూప్-1 ప్రిలిమ్స్ పరీక్ష నిర్వహించారు. ఈ ఏడాది జనవరి 22న ఏఈఈ, ఫిబ్రవరి 26న డీఏవో పరీక్షలను నిర్వహించారు. ఇవికాకుండా త్వరలో నిర్వహించనున్న మరిన్ని పరీక్షలను కూడా వాయిదా వేసే యోచనలో టీఎస్‌పీఎస్సీ ఉన్నట్లు సమాచారం. టీఎస్‌పీఎస్సీ ప్రశ్నపత్రాల లీకేజీ వ్యవహారంలో సిట్ దర్యాప్తు కొనసాగుతోంది. ఏఈ ప్రశ్నపత్రం మాత్రమే లీకైందని గుర్తించిన టీఎస్‌పీఎస్సీ అధికారులు మార్చి 5న జరిగిన అసిస్టెంట్ ఇంజినీర్ (ఏఈ) పరీక్షను రద్దు చేసినట్టు ఇప్పటికే ప్రకటించారు. కానీ, ప్రవీణ్ దగ్గర ఉన్న పెన్ డ్రైవ్‌లో ఏఈ ప్రశ్నపత్రంతో పాటు టౌన్‌ప్లానింగ్, వెటర్నరీ అసిస్టెంట్, గ్రౌండ్ వాటర్ డిపార్ట్‌మెంట్ పరీక్షకు సంబంధించిన ప్రశ్నపత్రాలు కూడా ఉన్నట్టు సిట్ అధికారులు అనుమానించారు. దీంతో ప్రవీణ్ వద్ద ఉన్న సెల్‌ఫోన్‌తో పాటు పెన్‌డ్రైవ్‌ను సిట్ అధికారులు స్వాధీనం చేసుకుని ఎఫ్ఎస్ఎల్‌కు పంపించారు. వాటిని విశ్లేషించిన ఎఫ్ఎస్ఎల్

మిగతా... 2లో



సాగని బడ్జెట్

## సమావేశాలు

**పార్లమెంట్ ఉభయ సభల్లో నిత్యం రచ్చ**

**సజావుగా ముందుకు సాగని బడ్జెట్ సమావేశాలు**

**సభలో బీజేపీ, విపక్షాల పోటాపోటీ నినాదాలు**

**సోమవారానికి వాయిదా పడ్డ పార్లమెంట్ ఉభయసభలు**

**న్యూఢిల్లీ,మార్చి17(ప్రజామంటలు):** ఐదవ రోజు కూడా బడ్జెట్ సమావేశం వాయిదా పడింది. గందరగోళం తగ్గే అవకాశం లేదు. అధికార పక్షం, ప్రతిపక్షాల మధ్య మాటల యుద్ధం కొనసాగుతోంది. అధికార, ప్రతిక్షల ప్రతినిధులు తమ డిమాండ్ల కోసం పట్టుబడవుతాన్నాయి. తమ డిమాండ్లపై పార్లమెంట్ ఉభయ సభల్లో నిత్యం రచ్చ సృష్టిస్తున్నాయి. శుక్రవారం కూడా పార్లమెంట్ కార్యకలాపాల నిర్వహణపై పార్టీల మధ్య ఏకాభిప్రాయం కుదరలేదు. పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలను సజావుగా సాగనిచ్చేలా కనిపించడం లేదు..ఈ వ్యవహారం ఉభయ సభల్లో గందరగోళానికి కారణమైంది. ఉభయసభల్లో బీజేపీ, విపక్షాల పోటాపోటీ నినాదాలు చేశారు.. రాహుల్ క్షమాపణ చెప్పాలని బీజేపీ నేతలు డిమాండ్ చేస్తే..అదానీ అంశాన్ని జేపీసీకి

మిగతా... 2లో

## జూన్ 11న గ్రూప్-1 ప్రిలిమ్స్



**హైదరాబాద్, మార్చి 17 (ప్రజామంటలు):** తెలంగాణలో గ్రూప్-1తో పాటు డీఏఓ, ఏఈఈ పరీక్షలను రద్దు చేస్తూ టీఎస్పీఎస్సీ నిర్ణయం తీసుకుంది. జూన్ 11న గ్రూప్-1 ప్రిలిమ్స్‌ను తిరిగి నిర్వహించనున్నట్లు ప్రకటించింది. ఇటీవల పేపర్ లీక్ అయినట్లు నిర్ధారణ కావడంతో ఏఈ పరీక్షను రద్దు చేస్తున్నట్లు ప్రకటించిన పబ్లిక్ సర్వీస్ కమిషన్ తాజాగా గ్రూప్-1, డీఏఓ పరీక్షలను సైతం రద్దు చేస్తున్నట్లు వెల్లడించింది.

మిగతా... 2లో

- కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఛలో టీఎస్పీఎస్సీ ముట్టడికి పిలుపు
- గాంధీభవన్ దగ్గర ఉద్రిక్త పరిస్థితులు
- టీఎస్పీఎస్సీ ముట్టడికి పెద్దఎత్తున కార్యకర్తల ర్యాలీ
- బారిగేట్లు ఏర్పాటు చేసి అడ్డుకున్న పోలీసులు
- గన్ పార్క్ వద్ద దీక్షకు దిగిన బండి సంజయ్
- గన్ పార్క్ వద్ద హైటెన్షన్ వాతావరణం
- బండి సంజయ్, ఈటలను అరెస్ట్ చేసిన పోలీసులు

పేపర్ లీక్ వ్యవహారంపై

## విపక్షాల నిరసన

**హైదరాబాద్, మార్చి17(ప్రజామంటలు):** తెలంగాణ కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఛలో టీఎస్పీఎస్సీ ముట్టడికి పిలుపునిచ్చిన నేపథ్యంలో గాంధీభవన్ దగ్గర ఉద్రిక్త పరిస్థితులు నెల కొన్నాయి. పెద్ద ఎత్తున కాంగ్రెస్ కార్యకర్తలు గాంధీభవన్ నుండి ముట్టడికి వెళ్తుండగా పోలీసులు వారిని అడ్డుకున్నారు. అలాగే బారిగేట్లు

మిగతా... 2లో

## కూలిన కోల్డ్ స్టోరేజ్ పైకప్పు

**ఉత్తర్‌ప్రదేశ్‌లో ప్రమాదంలో 10 మంది మృతి**

**హైదరాబాద్, మార్చి17(ప్రజామంటలు):** ఉత్తర్ ప్రదేశ్ రాష్ట్రంలో కోల్డ్ స్టోరేజ్ పైకప్పు కుప్పకూలిన ఘటనలో మృతుల సంఖ్య పెరుగుతూనే ఉంది. శుక్రవారం నాటికి ఈ ప్రమాదంలో మరణించిన వారి సంఖ్య 10కి చేరుకుంది. సంభాల్ జిల్లాలోని కోల్డ్ స్టోరేజ్ పైకప్పు



కూలింది. కోల్డ్ స్టోరేజీ కుప్పకూలిన ఘటనలో శిథిలాల నుంచి 21 మందిని బయటకు తీస్తే ఇందులో 10 మంది మరణించారు. మరో ముగ్గురు తీవ్రగాయాల పాలైనట్లు అధికారులు వెల్లడించారు. ఈ ఘటనపై యోగి ఆదిత్య నాథ్ దర్యాప్తు చేయడానికి కమిటీని ఏర్పాటు చేశారు. ప్రస్తుతం ఇంకా సహాయక చర్యలు కొనసాగుతూనే ఉన్నాయి. చనిపోయిన వ్యక్తుల కుటుంబాలకు ఒక్కొక్కరికి రూ.2 లక్షలు, తీవ్రగాయాల పాలైనవారికి రూ. 50,000 పరిహారాన్ని అందించనున్నట్లు ప్రభుత్వం వెల్లడించింది.

మిగతా... 2లో

అకాలవర్షం..

# అపారనష్టం

- అకాల వర్షాలకు నీట మునిగిన పంటలు
- మార్కెట్ యార్డుల్లో తడిసిన ధాన్యం
- రైతన్నను నిండా ముంచిన వాన
- ఆందోళన చెందుతున్న అన్నదాత
- రాష్ట్రవ్యాప్తంగా రెండురోజులుగా విస్తారంగా వర్షాలు

**హైదరాబాద్, మార్చి 17 (ప్రజామంటలు):** తెలంగాణలో రెండు రోజుల నుంచి ఒక్కసారిగా వాతావరణం మారిపోయింది. ద్రోణి ప్రభావంతో జిల్లాలో పలు ప్రాంతాల్లో తేలికపాటి నుంచి మోస్తారు వానలు పడుతున్నాయి. ఉరుములు, మెరుపులతో కూడిన జల్లు పడుతున్నాయి. అయితే అకాల వర్షాలకు రైతన్నల్లు లబోదిబోమంటున్నారు. వానల కారణంగా పంటలు తడిసి ముద్దవుతున్నాయని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మార్కెట్

మిగతా... 5లో





## ఫ్రెడ్డీ తుఫాను బీభత్సం

- ఆఫ్రికాను కుదిపేస్తున్న తుఫాను
- నాలుగు రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలు
- తుఫాను ధాటికి 326 మందికి పైగా మృతి

**న్యూఢిల్లీ, మార్చి 17 (ప్రజామంటలు):** ఆగ్నేయ ఆఫ్రికాలో ఫ్రెడ్డీ తుఫాను బీభత్సం సృష్టించింది. ఓ వైపు తుఫాన్, మరోవైపు నాలుగు రోజులుగా కురుస్తున్న వర్షాలతో ప్రజలు అనేక సమస్యల బారిన పడుతున్నారు. మొజాంబిక్, మలావిలో సంభవించిన వరదల కారణంగా ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ తుఫాను 326 మందికి పైగా మరణించారు. వేలాది మంది ప్రజలు నిరాశ్రయులయ్యారు. అయితే ప్రస్తుతం ఫ్రెడ్డీ తుఫాను ప్రభావం తగ్గినా.. ప్రభావిత ప్రాంతాల్లో వరదలు, కొండచరియలు విరిగిపడే ప్రమాదం ఇంకా ఉందని డిపార్ట్‌మెంట్ ఆ ఆర్థిక రాజధాని బ్లాంటైర్‌తో సహా దక్షిణ మలావిలో కనీసం 326 మంది మరణించినట్లు అధికారులు తెలిపారు. దాదాపు 88,000 మంది ప్రజలు నిరాశ్రయులయ్యారు. ఈ ప్రాంతంలోని అనేక ప్రాంతాల్లో సహాయ కార్యక్రమాలు జరుగుతున్నాయి. మలావీ అధ్యక్షుడు లాజరస్ చక్వేరా 14 రోజుల జాతీయ

మిగతా... 2లో

## ప్రజానాడి




## బీజేపీ దేశవ్యతిరేకుల పార్టీ

**స్వాతంత్ర్య ఉద్యమంలో ఎన్నడూ పాల్గొనలేదు**

**బ్రిటిష్ వారి కోసం పని చేశారు**

**రాహుల్ గాంధీని చూసి బీజేపీ భయపడిపోతుంది**

**కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే తీవ్ర విమర్శలు**

**అదానీపై విచారణకు పట్టుబట్టిన విపక్షాలు**

**న్యూఢిల్లీ,మార్చి17(ప్రజామంటలు):** 'జాతీయ వ్యతిరేక టూల్ కిట్'లో రాహుల్ గాంధీది శాశ్వత భాగస్వామ్యం అంటూ బీజేపీ అధ్యక్షుడు జేపీ నడ్డా చేసిన వ్యాఖ్యలపై కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే విరుచుకుపడ్డారు. బీజేపీనే దేశ వ్యతిరేకుల పార్టీ అని, వారు భారతస్వాతంత్ర్య ఉద్యమంలో ఎన్నడూ పాల్గొనలేదని ఆయన అన్నారు. బ్రిటిష్ వారి కోసం పని చేశారని దుయ్యబట్టారు. ఇంత చేసినవారు ఇతరులను దేశ వ్యతిరేకులుగా పిలుస్తున్నారంటూ వ్యాఖ్యానించారు. బీజేపీ పార్టీ సమస్యల నుంచి తప్పించుకోవడానికి ఇలా చేస్తోందని, నిరుద్యోగం, ద్రవ్యోల్బణం, ప్రజాస్వామ్యం గురించి చర్చించే రాహుల్ గాంధీ వంటి వారు దేశవ్యతిరేకులా..? అని ప్రశ్నించారు. జేపీ నడ్డా చేసిన



ప్రకటనను ఖండిస్తున్నట్లు ఆయన అన్నారు, రాహుల్ గాంధీ యూకే పర్యటనలో చేసిన వ్యాఖ్యలపై క్షమాపణలు చెప్పే ప్రసక్తే లేదిన మరోసారి స్పష్టం చేశారు ఖర్గే. రాహుల్ గాంధీని చూసి బీజేపీ భయపడిపోతుందని, అందుకే

మిగతా... 2లో

## కస్టడీ పొడగింపు

**మనీష్ సిసోడియాకు మరో 5 రోజుల కస్టడీ పొడగింపు**

**న్యూఢిల్లీ,మార్చి17(ప్రజామంటలు):** ఢిల్లీ లిక్కర్ కేసులో ఢిల్లీ మాజీ ముఖ్యమంత్రి మనీష్ సిసోడియాకు మరో 5 రోజుల కస్టడీని పొడగిస్తూ కోర్టు నిర్ణయం తీసుకుంది.



ఈ కేసులో మరో 7 రోజులు సిసోడియాను విచారించేందుకు సమయం కావాలని ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) కోర్టును కోరింది. అయితే కోర్టు మరో 5 రోజుల కస్టడీకి అప్పగించింది. మార్చి 20తో సిసోడియా కస్టడీ ముగుస్తుండటంతో విచారణకు మరింత సమయం కావాలని

మిగతా... 2లో



## దర్యాప్తుకు సహకరించండి

**ఎంపీ అవినాష్ రెడ్డికి హైకోర్టులో చుక్కెదురు**

**మధ్యంతర పిటిషన్లను తోసిపుచ్చిన హైకోర్టు**

**అమరావతి, మార్చి17(ప్రజామంటలు):** వైఎస్ వివేకా హత్య కేసు విచారణకు సంబంధించి కడప ఎంపీ అవినాష్ రెడ్డి వేసిన మధ్యంతర పిటిషన్లను తెలంగాణ హైకోర్టు తోసిపుచ్చింది. సీబీఐ విచారణకు సహకరించాలని ఆదేశించింది. అరెస్ట్ విషయంలోనూ జోక్యం చేసుకోబోమని కోర్టు వెల్లడించింది. తదుపరి విచారణపై స్టే ఇవ్వలేమని స్పష్టం చేసింది. వివేక హత్య కేసు విచారణలో ఆడియో, వీడియో రికార్డింగ్ చేయాలని దర్యాప్తు అధికారులకు

మిగతా... 2లో

## జూన్ 11న గ్రూప్-1 ప్రిలిమ్స్

**మొదటి పేజీ తరువాయి..**

పేపర్ లీక్ పై విచారణ చేపట్టిన స్పెషల్ ఇన్వెస్టిగేషన్ టీమ్ (సిట్) నుంచి అందిన రిపోర్ట్ ఆధారంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు ప్రకటించింది. సిట్ విచారణలో గ్రూప్-1 పేపర్ సైతం లీక్ అయినట్లు నిర్ధారణ కావడంతోనే టీఎస్పీఎస్సీ ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. పేపర్ లీక్ కేసులో ప్రధాన నిందితుడైన ప్రవీణ్ గ్రూప్-1 ప్రిలిమ్స్ పరీక్షకు హాజరు కావడం.. ఇంకా అతనికి 103 మార్కులు వచ్చినట్లు నిర్ధారణ కావడంతో పేపర్ లీక్ అయిందన్న అనుమానాలు అందరిలో వ్యక్తం అయ్యాయి. సిట్ సైతం ఆ విషయాన్ని కన్ఫామ్ చేయడంతో పరీక్ష రద్దు చేయాల్సిన పరిస్థితి ఏర్పడింది. తెలంగాణ ఆవిర్భావం తర్వాత తొలి గ్రూప్-1 నోటిఫికేషన్ ను మొత్తం 503 ఖాళీలతో విడుదల చేసింది పబ్లిక్ సర్వీస్ కమిషన్. ఇందుకు సంబంధించిన ప్రిలిమినరీ ఎగ్జామ్ ను అక్టోబర్ 16న నిర్వహించింది. మొత్తం 503 పోస్టులకు గాను.. 3,80,081 మంది దరఖాస్తు చేసుకోగా.. వీరిలో 2,85,916 మంది ప్రిలిమ్స్ పరీక్షకు హాజరయ్యారు. ఒక్కో పోస్టుకు 50 మందిని చొప్పున మొత్తం 25,050 మందిని మెయిన్స్ కు ఎంపిక చేసింది పబ్లిక్ సర్వీస్ కమిషన్. దీంతో మెయిన్స్ కు ఎంపికైన అభ్యర్థులంతా సీరియస్ గా ప్రిపరేషన్లో ఉన్నారు. ఇప్పుడు పరీక్షను రద్దు చేస్తూ టీఎస్పీఎస్సీ నిర్ణయం తీసుకోవడంతో వీరంతా ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

## సాగని బడ్జెట్ సమావేశాలు

**మొదటి పేజీ తరువాయి..**

ఇవ్వాలని కాంగ్రెస్ ఆరోపిస్తోంది.. దీంతో ఉభయ సభల్లో గందరగోళం నెలకొంది.. సభలోనే ఆందోళనకు దిగారు సభ్యులు.. ఎంత చెప్పినా ప్రతిపక్ష సభ్యులు ఆందోళనలు విరమించలేదు. సభ వెల్‌లోకి దూసుకెళ్లారు.దీంతో సభ్యుల ఆందోళనల మధ్యే ఉభయ సభలు సోమవారానికి వాయిదా పడ్డాయి.. అదానీ వ్యవహారంపై జేపీసీ దర్యాప్తుపై విపక్షాలు వెనక్కి తగ్గడం లేదు. అదానీ సంక్షోభంపై జాయింట్ పార్లమెంటరీ కమిటీ వేయాలని బీఆర్ఎస్ డిమాండ్ చేసింది. అంతకుముందు పార్లమెంట్ ఆవరణలోనూ సభ్యులు ప్లకార్డులతో ఆందోళనకు దిగారు. దర్యాప్తు సంస్థల దుర్వినియోగానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు.

## విచారణ నిలిపివేయండి

**మొదటి పేజీ తరువాయి..**

ధర్మాసనం ఆదేశించింది. తెలంగాణ పోలీసుల దర్యాప్తు ఆగిపోయి చాలా రోజులైందని కోర్టుకు తెలిపారు తెలంగాణ ప్రభుత్వ తరఫు న్యాయవాది. ఎమ్మెల్యేల కొనుగోళ్ల కేసును సుప్రీంకోర్టులో ప్రస్తావించింది తెలంగాణ ప్రభుత్వం. గత విచారణ సందర్భంగా సీబీఐ దర్యాప్తును నిలిపివేయాలంటూ ఇచ్చిన ఆదేశాలపై నోటీసులు ఇవ్వలేదని తెలిపింది ప్రభుత్వం. తెలంగాణ పోలీసుల దర్యాప్తు సైతం నిలిపివేయాలని స్పష్టం చేసింది ధర్మాసనం. హైకోర్టులో కేంద్రం, సీబీఐ తరపున ఎవరూ హాజరుకాలేదని వెల్లడించింది. కేంద్ర ప్రభుత్వం మినహా మిగతా ప్రతివాదుల (సీబీఐ)కు నోటీసులు జారీ చేయాలని ఆదేశించింది ధర్మాసనం. హైకోర్టు సింగిల్ జడ్జి తీర్పుపై తెలంగాణ ప్రభుత్వం సుప్రీం కోర్టును ఆశ్రయించిన సంగతి తెలిసిందే. ఈ కేసులో ప్రధాన నిందితులు బీజేపీకి చెందిన వారని.., కేంద్ర దర్యాప్తు సంస్థకు కేసును అప్పగిస్తే నీరుగారిపోయే ప్రమాదం ఉందని రాష్ట్ర ప్రభుత్వం తరఫున సీనియర్ న్యాయవాది దుశ్యంత్ దవే గత నెలలో వాదనలు వినిపించారు.

## దర్యాప్తుకు సహకరించండి

**మొదటి పేజీ తరువాయి..**

ధర్మాసనం సూచించింది. అవినాష్ రెడ్డి విచారణ ప్రాంతానికి న్యాయవాదిని అనుమతించలేమని.. కానీ న్యాయవాదికి కనిపించేలా విచారణ చేయాలని ఆదేశించింది. తనపై తొందరపాటు చర్యలు తీసుకోకుండా సీబీఐని నిలువరించాలని, విచారణకు పిలవకుండా అడ్డుకోవాలని అవినాష్‌రెడ్డి కోర్టును కోరారు. తాజాగా అందుకు నిరాకరిస్తూ న్యాయస్థానం తీర్పు ఇచ్చింది. అటు వైఎస్ అవినాష్ రెడ్డి, ఇటు తండ్రి భాస్కర్ రెడ్డి, ఇద్దర్నీ వరుసగా విచారిస్తూ హీట్ పెంచేస్తోంది సీబీఐ. ఇన్నాళ్లు అటూఇటూ తిరిగిన వైఎస్ వివేకా మర్డర్ కేసు చివరికి అవినాష్‌రెడ్డి ఫ్యామిలీ దగ్గరకొచ్చి ఆగింది. ఇప్పటివరకు తెరపైకి వచ్చిన పేర్లన్నీ సైడ్ అవుతూ ఎంపీ అవినాష్‌రెడ్డి ఆయన తండ్రి భాస్కర్‌రెడ్డి చుట్టే తిరుగుతోంది.ఎంపీ అవినాష్‌రెడ్డి ఫ్యామిలీ నుంచి మొత్తం ఐదుగురు విచారణను ఎదుర్కొంటున్నారు. అందులో అవినాష్‌రెడ్డి మెయిన్ పర్సన్ కాగా, ఆ తర్వాత ఆయన తండ్రి భాస్కర్‌రెడ్డి, పెదనాన్నలు ప్రకాష్‌రెడ్డి, ప్రతాప్‌రెడ్డి, చిన్నాయన మనోహర్‌రెడ్డి ఉన్నారు.

## కస్టడీ పొడగింపు

**మొదటి పేజీ తరువాయి..**

ఈడీ కోరిన నేపథ్యంలో కస్టడీని పొడగించింది. ఈడీ తనను ప్రతీ రోజు 30 నిమిషాల నుంచి గంట వరకు విచారించిందని, ఇకపై తనను జైలులో ఉంచాల్సిన అవసరం లేదని మనీష్ సిసోడియా కోర్టులో వాదించారు. రోజూ ఈడీ తనను అవే ప్రశ్నలు అడుగుతున్నారని కోర్టుకు సిసోడియా వెల్లడించారు.ఢిల్లీ కొత్త లిక్కర్ పాలసీలో అవినీతికి పాల్పడ్డారనే అభియోగంపై ఇటీవల సీబీఐ మనీస్ సిసోడియాను అరెస్ట్ చేసింది. ఆ తరువాత ఈడీ తన కస్టడీలోకి తీసుకుంది. గత నెల ఫిబ్రవరి 26 నుంచి సిసోడియా జైలులో ఉన్నారు. మనీలాండరింగ్ కేసులో ఈడీ ప్రస్తుతం విచారణ జరుపుతోంది. ఏడు నెలల పాలు కేసును విచారించిన తర్వాత, కస్టడీకి కోరారని, దర్యాప్తు సంస్థలు దీని వల్ల ఏం సంపాదించిందో చూపించాలని సిసోడియా తరుపున న్యాయవాది కోరారు. తనకు కస్టడీని పొడగించడాన్ని సిసోడియా వ్యతిరేకించారు. ఈడీ, సీబీఐ పని చేస్తోందని ఆరోపించారు. ఈడీ కేవలం నేరం ద్వారా వచ్చిన ఆదాయాలపై మాత్రమే దర్యాప్తు చేయగలదని, నేరంపై కాదని సిసోడియా కోర్టులో పేర్కొన్నారు. ఈ కేసులో సిసోడియా ఆయన సెల్ ఫోన్ ను పలుమార్లు మార్చాడని ఈడీ ఆరోపించింది. ఈడీ ఎప్పుడూ మొబైల్ ఫోన్ల ధ్వంసం చేశారనే అంశాన్ని లేవనెత్తుతోందని, సీబీఐ, ఈడీలు దీన్ని రిమాండ్ రిపోర్టులోనే ప్రస్తావించారని, ఎఫ్ఐఆర్ నమోదు చేసినప్పటి నుంచి దర్యాప్తు సంస్థలు ఏంచేస్తున్నాయంటూ సిసోడియా లాయర్ కోర్టులో ప్రశ్నించారు. సిసోడియాను ఎట్టి పరిస్థితుల్లో జైలులోనే ఉంచాలని వారు కోరకుంటున్నారని ఆప్ పార్టీ నేతలు ఆరోపిస్తున్నారు.ఇదిలా ఉంటే బీజేపీ కావాలనే ఆప్ పై తప్పుడు ఆరోపణలు చేస్తోందని ఆ పార్టీ నేతలు ఆరోపిస్తున్నారు. ఢిల్లీ విద్యావ్యవస్థలో మార్పులు తీసుకువచ్చిన సిసోడియాను కావాలనే టార్గెట్ చేస్తున్నట్లు ఢిల్లీ సీఎం, ఆప్ చీఫ్ కేజ్రీవాల్ విమర్శిస్తున్నారు. ఢిల్లీ లిక్కర్ పాలసీలో సౌత్ గ్రూప్ తో సిసోడియా అక్రమాలకు పాల్పడ్డారని దర్యాప్తు సంస్థలు ఆరోపిస్తున్నాయి.

## కూలిన కోల్డ్ స్టోరేజ్ పైకప్పు

**మొదటి పేజీ తరువాయి..**

గాయపడిన వారిందరికి ఉచిత చికిత్స అందించాలని ప్రభుత్వం ఆదేశించింది. పైకప్పు కూలిపోవడానికి గల కారణాలపై విచారణ జరిపేందుకు మొరాదాబాద్‌లోని పోలీసు కమిషనర్, డీఐజీ నేతృత్వంలో విచారణ కమిటీని కూడా ముఖ్యమంత్రి ఏర్పాటు చేశారు. కమిటీ తన నివేదికను వీలైనంత త్వరగా సమర్పించాలని కోరినట్లు అధికారులు తెలిపారు. నేషనల్ డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్ (ఎన్‌డిఆర్ఎఫ్) మరియు స్టేట్ డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్ (ఎస్‌డిఆర్ఎఫ్) రెస్క్యూ ఆపరేషన్ రాత్రి వరకు కొనసాగుతుందని అధికారులు వెల్లడించారు. రాత్రి సమయంలో రెస్క్యూ ఆపరేషన్ చేసేందుకు సెర్చ్ లైట్స్ ఏర్పాటు చేశారు. మంత్రులు గులాబ్ దేవి, ధరమ్ పాల్ సింగ్ సంఘటన స్థలానికి చేరుకుని సహాయక చర్యలను పర్యవేక్షిస్తున్నారు. కోల్డ్ స్టోరేజిని అనుమతి లేకుండా మూడు నెలల క్రితం నిర్మించినట్లు, దీంట్లో స్టోర్ చేసిన బంగాళాదుంపల పరిమాణం స్టోరేజ్ పరిమాణానికి మించి ఉందని పోలీసులు వెల్లడించారు. కోల్డ్ స్టోరేజ్ యజమానులైన అంకుర్ అగర్వాల్, రోహిత్ అగర్వాల్‌లపై కేసులు నమోదు చేశారు.

# పేపర్ లీక్ వ్యవహారంపై విపక్షాల నిరసన

**మొదటి పేజీ తరువాయి..**

ఏర్పాటు చేసి వారిని అడ్డుకున్నారు. కాగా టీఎస్పీఎస్సీర్యాలయం వద్ద 144 సెక్షన్ అమలులో ఉన్న సంగతి తెలిసిందే. ఇకపోతే కొన్నిరోజులుగా పేపర్ లీకేజి వ్యవహారం రాష్ట్రంలో దుమారం రేపుతోంది. దీనితో ప్రతిపక్షాలు అధికార పార్టీ నిర్లక్ష్యంపై ముట్టడికి పిలుపునిస్తున్నారు. ఈరోజు ఉదయం షర్మిల, ఆర్ఎస్ ప్రవీణ్ కూడా టీఎస్పీఎస్సీ ముట్టడికి పిలుపునివ్వగా..వారిని పోలీసులు అరెస్ట్ చేశారు. మరోవైపు హైదరాబాద్ లోని గన్ పార్క్ వద్ద కూడా హైటెన్షన్ వాతావరణం నెలకొంది. పేపర్ లీకేజి వ్యవహారాన్ని నిరసిస్తూ తెలంగాణబీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ దీక్షకు దిగారు. ఈ క్రమంలో ఆయన అమరవీరుల స్మారక స్థూపానికి నివాళులు అర్పించడానికి బీజేపీ కార్యాలయం నుంచి కాలినడకన బయలుదేరిన ఆయనను పోలీసులు అడ్డుకున్నారు. అయితే



అమరవీరుల స్మారక స్థూపానికి నివాళులు అర్పించడానికి ఎలాంటి అనుమతులు అవసరం లేదని బండి సంజయ్ పోలీసులను ప్రశ్నించారు. ఇక అక్కడి నుంచి గన్ పార్క్ కు చేరుకున్న బండి సంజయ్ అధికార బీఆర్ఎస్ పై మండిపడ్డారు. పేపర్ లీకేజీపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలి. అలాగే మంత్రి కేటీఆర్ ను బర్తరఫ్ చేయాలనీ బండి సంజయ్ డిమాండ్ చేశారు. ఈ దీక్షలో పాల్గొన్న బండి సంజయ్ ను, బీజేపీ ఎమ్మెల్యే ఈటెల రాజేందర్ సహా పలువురు నాయకులూ, కార్యకర్తలను పోలీసులు గన్ పార్క్ వద్ద అరెస్ట్ చేశారు. బండి సంజయ్ దీక్ష నేపథ్యంలో గన్ పార్క్ వద్ద భారీగా పోలీసులు మోహరించారు. బండి సంజయ్ దీక్షను భగ్నం చేసేందుకు పోలీసులు ప్రయత్నించగా..పోలీసులు గో బ్యాక్..కేసీఆర్ డౌన్ డౌన్ అంటూ బీజేపీ కార్యకర్తలు పెద్ద ఎత్తున నిరసనలు తెలిపారు. దీక్షా స్థలిని వదిలి వెళ్లాలని..ప్రజలు ట్రాఫిక్ తో ఇబ్బంది పడుతున్నారని పోలీసులు చెప్పగా..తాము ప్రశాంతంగా దీక్ష చేస్తున్నామని బండి సంజయ్ చెప్పుకొచ్చారు. కార్యకర్తలను బలవంతంగా తరలిస్తే తీవ్ర పరిణామాలుంటాయని బండి హెచ్చరించారు. నిరుద్యోగుల జీవితాలను నాశనం చేస్తున్న కేసీఆర్ పాలన "ఇక సాలు దొర సెలవు దొర" అంటూ బీజేపీ కార్యకర్తలు నిరసన గళం వినిపిస్తున్నారు. ఈ క్రమంలో పోలీసులకు, బీజేపీ కార్యకర్తలకు మధ్య వాగ్వాదం చోటు చేసుకుంది.

# గ్రూప్-1 పరీక్ష రద్దు

**మొదటి పేజీ తరువాయి..**

అధికారులు ప్రవీణ్ పెన్‌డ్రైవ్‌లో మరి కొన్ని ప్రశ్నపత్రాలు గుర్తించినట్టు తెలుస్తోంది.అయితే, ప్రస్తుతం కేసు దర్యాప్తు దశలో ఉన్నందున దీనిపై టీఎస్‌పీఎస్సీ అధికారులు కానీ, సిట్ అధికారులు కానీ ఇప్పటివరకు ఎలాంటి వివరణ ఇవ్వలేదు. కాగా, గ్రూప్-1 ప్రిలిమ్స్, ఏఈఈ, డీఏవో పరీక్షలను రద్దు చేస్తున్నట్లు తాజాగా టీఎస్‌పీఎస్సీ ప్రకటించింది. దీంతో నెలల తరబడి కష్టపడి రాసిన పరీక్ష రద్దు కావడంతో నిరుద్యోగుల్లో ఆందోళన నెలకొంది. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పాటైన తర్వాత మొత్తం 503 గ్రూప్ -1 పోస్టుల భర్తీకి విడుదల చేసిన తొలి నోటిఫికేషన్ ఇదే కావడం గమనార్హం. మొత్తం 19 విభాగాలకు చెందిన 503 పోస్టులకు గతేడాది అక్టోబర్




16న గ్రూప్ 1 ప్రిలిమినరీ పరీక్ష నిర్వహించారు. ఈ పరీక్షకు 3,80,202 మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకోగా.. 3.42లక్షల మంది హాల్‌టికెట్లు డౌన్‌లోడ్ చేసుకున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 1,019 కేంద్రాల్లో జరిగిన ఈ పరీక్షను 2.86లక్షల మంది రాశారు. ఆ తర్వాత గ్రూప్ 1 మెయిన్స్ పరీక్ష తేదీలను సైతం టీఎస్‌పీఎస్సీ ఖరారు చేసింది. ఈ ఏడాది జూన్ 5 నుంచి 12వరకు మెయిన్స్ నిర్వహించనున్నట్టు గతంలో ప్రకటించింది. గ్రూప్ 1 ప్రిలిమ్స్ పరీక్ష రాసిన వారిలో 25,050 మంది మెయిన్స్‌కు అర్హత సాధించారు. పేపర్ లీకేజీ వ్యవహారం కలకలం రేపడంతో పరిస్థితి అంతా ఒక్కసారిగా మారిపోయింది. రద్దు చేసిన ఈ గ్రూప్ 1 ప్రిలిమ్స్ పరీక్షను జూన్ 11న నిర్వహించాలని నిర్ణయించినట్టు టీఎస్‌పీఎస్సీ తాజాగా ఓ ప్రకటనలో వెల్లడించింది. తెలంగాణలో టీఎస్పీఎస్సీ ద్వారా మొత్తం 26 నోటిఫికేషన్లు విడుదలయ్యాయి. వీటిలో మొత్తం 7 పరీక్షలను నిర్వహించింది టీఎస్పీఎస్సీ. అక్టోబర్ 16న గ్రూప్ 1 పరీక్షను నిర్వహించిన అధికారులు.. జనవరి 03న సీడీపీఓ పరీక్షను నిర్వహించారు. ఇలా.. మార్చి 05 వరకు 7 పరీక్షలను నిర్వహించారు. వీటిలో మొత్తం 05 పరీక్షలను రద్దు చేశారు. సీడీపీఓ, ఏఓ పరీక్షలపై అధికారులు ఎలాంటి నిర్ణయం తీసుకోలేదు. అయితే.. ఇప్పటి వరకు టీఎస్పీఎస్సీ నిర్వహించిన పరీక్షల వివరాలు ఇలా ఉన్నాయి. అక్టోబర్ 16, 2022న తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ గ్రూప్-1 ప్రిలిమ్స్ పరీక్షను నిర్వహించిన విషయం తెలిసిందే. దీనికి సంబంధించి ఫలితాలను కూడా టీఎస్పీఎస్సీ మూడు నెలల తర్వాత విడుదల చేసింది. వీటిలో ఒక్క పోస్టుకు 50 మంది చొప్పున సెలెక్ట్ చేశారు. అయితే ఈ పరీక్ష పేపర్ కూడా టీఎస్పీఎస్సీలో పనిచేస్తున్న ప్రవీణ్ లీక్ చేసినట్లు సిట్ దర్యాప్తులో తేలగా.. తాజాగా ఈ పరీక్షను రద్దు చేశారు. గ్రూప్ 1 ప్రిలిమినరీ పరీక్షను జూన్ 11, 2023న నిర్వహించనున్నట్లు తాజాగా టీఎస్పీఎస్సీ ప్రకటించింది. టీఎస్పీఎస్సీ నుంచి ఇటీవల మహిళాభివృద్ధి మరియు శిశు సంక్షేమశాఖలో ఉమెన్ %డ% చైల్డ్ వెల్ఫేర్ ఆఫీసర్ పోస్టుల భర్తీకి ప్రకటన విడుదల చేసిన సంగతి తెలిసిందే. ఈ ఉద్యోగాలకు మహిళలకు మాత్రమే అర్హులు. ఈ నోటిఫికేషన్ ద్వారా మొత్తం 23 పోస్టులను భర్తీ చేయనున్నారు. మల్టీజోన్ల వారీగా ఈ పోస్టులను భర్తీ చేయనున్నారు. మల్టీ జోన్ 1 లో మొత్తం 17 పోస్టులు ఉండగా.. మల్టీ జోన్ 2లో మొత్తం 06 పోస్టులను ఈ నోటిఫికేషన్ ద్వారా భర్తీ చేయనున్నారు. ఎంపికైన అభ్యర్థులకు నెలకు రూ.51,320 నుంచి రూ.1,27,310 చెల్లించనున్నారు. మొత్తం ఈ పోస్టులకు 19,814 మంది దరఖాస్తులు చేశారు. ఈ పరీక్షను జనవరి 03, 2023న నిర్వహించారు. అయితే ఈ పరీక్ష ఆన్‌లైన్ విధానంలో నిర్వహించారు. ఈ పరీక్షను టీఎస్పీఎస్సీ అధికారులు వాయిదా వేయలేదు. వీటిపై కూడా అధికారులు నిర్ణయం తీసుకోకున్నారు. ఉమెన్ డెవలప్‌మెంట్ అండ్ చైల్డ్ వెల్ఫేర్ డిపార్ట్‌మెంట్‌లో ఎక్స్‌టెన్షన్ ఆఫీసర్ పోస్టుల భర్తీకి మహిళా అభ్యర్థుల నుంచి టీఎస్‌పీఎస్సీ దరఖాస్తులు కోరింది. సంబంధిత విభాగంలో బ్యాచిలర్ డిగ్రీ పూర్తిచేసిన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవడానికి అర్హులుగా నోటిఫికేషన్ లో పేర్కొన్నారు. సెప్టెంబరు 8 నుంచి 29 వరకు దరఖాస్తు ప్రక్రియ కొనసాగింది. మొత్తం 181 పోస్టులను ఈ నోటిఫికేషన్ ద్వారా భర్తీ చేయనున్నారు. ఇక ఈ 181 పోస్టులకు మొత్తం 26,752 మంది దరఖాస్తు చేసుకున్నారు. ఈ పోస్టులకు సంబంధించి పరీక్షను జనవరి 08, 2023న ఆన్ లైన్ విధానంలో నిర్వహించారు. అయితే.. ఈ పరీక్షను అధికారులు వాయిదా వేయలేదు. వీటిపై కూడా అధికారులు నిర్ణయం తీసుకోకున్నారు. తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ 1547 పోస్టుల భర్తీకి సంబంధించి ఇటీవల నోటిఫికేషన్ విడుదల చేసిన సంగతి తెలిసిందే. అప్లికేషన్స్ అనేవి సెప్టెంబర్ 22 నుంచి ... అక్టోబర్ 14, 2022 వరకు స్వీకరించారు. మొత్తం ఈ పోస్టులకు 81,871 మంది దరఖాస్తులు చేసుకున్నారు. ఈ పరీక్షను జనవరి 22, 2023న నిర్వహించారు. అయితే.. పరీక్ష పేపర్ కూడా లీకైనట్లు సిట్ అధికారులు నిర్ధారించడంతో.. ఈ పరీక్షను కూడా రద్దు చేశారు. త్వరలోనే ఈ పరీక్షను నిర్వహించనున్నారు. అసిస్టెంట్ ఇంజనీర్ పోస్టులకు ఇటీవల టీఎస్పీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేసింది. ఈ నోటిఫికేషన్ ద్వారా అసిస్టెంట్ ఇంజనీర్, మున్సిపల్ అసిస్టెంట్ ఇంజనీర్ పోస్టులు, టెక్నికల్ ఆఫీసర్, జూనియర్ టెక్నికల్ ఆఫీసర్ పోస్టులను భర్తీ చేస్తారు. ఇలా వివిధ విభాగాల్లో 833 ఇంజనీరింగ్ ఉద్యోగాలను భర్తీ చేయనున్నారు. ఈ పోస్టులకు మొత్తం 74,488 మంది దరఖాస్తు చేసుకున్నారు. ఈ నోటిఫికేషన్ కు సంబంధించి పరీక్ష తేదీ మార్చి 05, 2023న నిర్వహించారు. దీనికి అభ్యర్థులు 55వేలకు పైగా పరీక్షను రాశారు. ఈ పరీక్ష పేపర్ ను టీఎస్పీఎస్సీలో పనిచేసే ప్రవీణ్ లీక్ చేసినట్లు పోలీసులు స్పష్టం చేయడంతో.. వెంటనే పరీక్షను వాయిదా వేశారు. తాజాగా ఈ పరీక్షను మళ్లీ.. ఏప్రిల్ 04, 2023వ తేదీన నిర్వహించనున్నట్లు టీఎస్పీఎస్సీ ప్రకటించింది. టీఎస్పీఎస్సీ నుంచి వెల్లడైన డివిజినల్ అకౌంట్స్ ఆఫీసర్(డీఏఓ) ఉద్యోగాలకు సంబంధించి దరఖాస్తు ప్రక్రియ ముగిసిన విషయం తెలిసిందే. ఈ నోటిఫికేషన్ ద్వారా 53 పోస్టులకు సంబంధించి నోటిఫికేషన్ విడుదల చేయగా.. 1,06,263 దరఖాస్తులు వచ్చాయి. దీనికి ఫిబ్రవరి 26న రాత పరీక్ష నిర్వహించారు. దీనిలో 60వేలకు పైగా అభ్యర్థులు హాజరయ్యారు. ఇంత వరకు పేపర్ కీ ని కూడా ప్రకటించకుండానే.. పేపర్ లీకైనట్లు అధికారులు తేల్చారు. దీంతో ఈ పరీక్షను కూడా టీఎస్పీఎస్సీ వాయిదా వేసింది. మున్సిపల్ శాఖలో 175 టౌన్ ప్లానింగ్ బిల్డింగ్ ఓవర్సీర్ ఉద్యోగాల భర్తీకి టీఎస్‌పీఎస్సీ ఇటీవల నోటిఫికేషన్ విడుదల చేసింది. ఈ పోస్టుల దరఖాస్తు ప్రక్రియ సెప్టెంబర్ 20 నుంచి అక్టోబరు 13 వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తులు స్వీకరించారు. సంబంధిత విభాగంలో గ్రాడ్యుయేషన్ అర్హత ఉన్నవారు దరఖాస్తు చేసుకున్నారు. మొత్తం ఈ పోస్టులకు 33,342మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకున్నారు. ఈ పోస్టులకు సంబంధించి పరీక్ష తేదీని మార్చి 12, 2023గా నిర్ణయించారు. కానీ పరీక్ష పేపర్ లేకేజీ నేపథ్యంలో ఈ పరీక్షను వాయిదా వేశారు. కొత్త పరీక్షల తేదీలను ఇంకా ప్రకటించలేదు.

## బీజేపీ దేశవ్యతిరేకుల పార్టీ

**మొదటి పేజీ తరువాయి..**

పార్లమెంట్‌లో ఆయనకు మాట్లాడే అవకాశం ఇవ్వడం లేదని అన్నారు. నిజానికి ప్రధాని నరేంద్ర మోదీనే చాలా సార్లు విదేశాల్లో దేశాన్ని అవమానించారని అన్నారు.ప్రదాని నరేంద్రమోదీ ఆరేడు దేశాల్లో పర్యటించే సందర్భంలో మాట్లాడుతూ.. వ్యాపారులు, ప్రజలు భారత్ లో పుట్టి ఏం పాపం చేశారు అని అంటున్నారని అన్నారని, ముందుగా మోదీనే దేశానికి క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. ఇటీవల యూకే పర్యటనలో భాగంగా లండన్ లోని కేంబ్రిడ్జ్ యూనివర్శిటీలో రాహుల్ గాంధీ ప్రసంగించారు. భారతదేశంలో ప్రజాస్వామ్యం, న్యాయవ్యవస్థ, మీడియా దాడులకు గురవుతున్నాయంటూ వ్యాఖ్యానించారు. ఈ వ్యాఖ్యలపై రాహుల్ గాంధీ క్షమాపణలు చెప్పాలంటూ బీజేపీ డిమాండ్ చేస్తుండగా, హిండన్ వ్యవహారంలో అదానీపై సంయుక్త పార్లమెంటరీ కమిటీ విచారణకు విపక్షాలు పట్టుబడుతున్నాయి.

## ఫ్రెడ్డీ తుఫాను బీభత్సం

**మొదటి పేజీ తరువాయి..**

సంతాప దినాలుగా ప్రకటించారు. కుండపోత వర్షాల కారణంగా వరదలు, బురదజల్లుల్లో చిక్కుకున్న వారిని రక్షించేందుకు సిబ్బంది ప్రయత్నాలు కొనసాగుతున్నాయని చెప్పారు. అంతేకాదు ప్రపంచ దేశాలు సాయం అందించాలని చక్వేరా విజ్ఞప్తి చేశారు. మొజాంబిక్‌లో శనివారం నుండి కనీసం 53 మంది మరణించారని, 50,000 మందికి పైగా ప్రజలు నిరాశ్రయులయ్యారని



అధికారులు చెప్పారు. వేల సంఖ్యలో ప్రజలు తుఫాను సహాయ శిబిరాల్లో ఉన్నారు. ఇటీవల ముగిసిన లా-నినా ప్రభావం ప్రపంచవ్యాప్తంగా చూపిస్తుంది. ఇటీవలి సంవత్సరాలలో ఈ ప్రాంతంలో తుఫానుల ఫ్రీక్వెన్సీ పెరుగుదలకు దారితీసింది. ఫ్రెడ్డీ తుఫాను ఫిబ్రవరి నుండి దక్షిణ ఆఫ్రికాలో విధ్వంసం సృష్టించింది. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ మలావి, మొజాంబిక్, మడగాస్కర్‌లో ఫ్రెడ్డీ తుఫాను కారణంగా ప్రాణనష్టంపై సంతాపం వ్యక్తం చేశారు. కష్ట సమయాల్లో బాధిత దేశాల ప్రజలకు భారత్ అండగా నిలుస్తుందని చెప్పారు.

# కొంపముంచిన అజాగ్రత్త..!

**మొదటి పేజీ తరువాయి..**

ఎప్పుడూ రద్దీగా ఉండే స్వప్నలోక్ కాంప్లెక్స్ అగ్నిప్రమాదంలో 5, 7 అంతస్తుల్లో ఉన్న దుకాణాలు పూర్తిగా కాలిపోయాయని తెలిపారు. గురువారం రాత్రి 7 గంటల సమయంలో మంటలు చెలరేగినట్లు తమకు సమాచారం అందిందని అగ్నిమాపక శాఖ డీజీ వెల్లడించారు. సమాచారం అందిన తర్వాత హుటాహుటినా సంఘటనా స్థలానికి చేరుకుని భవనం లోపల చిక్కుకుపోయిన 12 మందిని కాపాడామని, కానీ దురదృష్టవశాత్తు అందులో ఆరుగురు ప్రాణాలు కోల్పోయినట్లు నాగిరెడ్డి తెలిపారు. స్వప్నలోక్ భవన యజమానులకు ఫైర్ సేఫ్టీ గురించి చెప్పినా వారు నిర్లక్ష్యంగా వ్యవహరించారని నాగిరెడ్డి తెలిపారు. స్వప్నలోక్ కాంప్లెక్స్ లో ఫైర్ సేఫ్టీ ఉన్నప్పటికీ, అవి ఏమాత్రం పని చేయడం లేదని అగ్నిమాపక శాఖ డీజీ వెల్లడించారు. అగ్నిప్రమాద ఘటనలో షాపు కీపర్ల నిర్లక్ష్యం స్పష్టంగాకనిపిస్తోందన్నారు. ప్రస్తుతం భవన పరిస్థితి బాగానే ఉందని చెప్పారు. ఫైర్ ఫైటింగ్ సిస్టమ్ ప్రతి కమర్షియల్ కాంప్లెక్స్ లో తప్పనిసరిగా ఉండాలని సూచించారు. ఫైర్ సేఫ్టీ పెట్టుకుంటే సరిపోదని వాటి నిర్వహణ సరిగ్గా చూసుకోవాలని తెలిపారు. ప్రధానంగా కమర్షియల్ కాంప్లెక్స్ లు లాక్ చేయకూడదన్నారు. తాళాలు వేసి ఉండటంతో కొంత మంది బయటకు రాలేక ప్రాణాలు కోల్పోయారని తెలిపారు. వ్యాపార లావాదేవీలు నిర్వహించే వారు నిర్వహణ విషయంలో నిర్లక్ష్యం వహించకూడదని సూచించారు. ఈ విషయంపై గతంలో స్వప్నలోక్ కాంప్లెక్స్ యాజమాన్యానికి నోటీసులు జారీ చేసినట్లు వెల్లడించారు. ప్రతి కాంప్లెక్స్ లో మెట్ల దారి కూడా తెరిచే ఉంచాలని, ఏ కాంప్లెక్స్ లోనైనా.. మెట్ల దారి లాక్ చేస్తే 101 కు ఫోన్ చేయాలని నాగిరెడ్డి తెలిపారు. సికింద్రాబాద్లో మరో భారీ అగ్ని ప్రమాదంలో ఆరుగురు మృతి చెందారు. మరికొందరు గాయపడ్డారు. స్వప్నలోక్ కాంప్లెక్స్ 7, 8 అంతస్థులో పెద్ద ఎత్తున మంటలు చెలరేగాయి. ఈ ప్రమాదంలో చాలా మంది చిక్కుకున్నారు. వారిలో ఆరుగురు ఊపిరి ఆడక మృతి చెందారు. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది రంగంలోకి దిగి కొందర్ని రక్షించారు. మంటలను అదుపులోకి తీసుకొచ్చారు. ఐదు ఫైర్ ఇంజిన్లతో మంటలు ఆర్పారు. స్వప్నలోక్ కాంప్లెక్స్ లో బట్టల షాపులు, గోడౌన్లు ఉన్నాయి. సెల్ ఫోన్ టార్చు చూపిస్తూ రక్షించాలని పలువురు వేడుకున్నారు. సికింద్రాబాద్ ప్యాట్నీ వద్ద గల స్వప్న లోక్ కాంప్లెక్స్లో భారీ అగ్ని ప్రమాదం చోటు చేసుకుంది. స్వప్నలోక్ కాంప్లెక్స్‌లోని 7,8 అంతస్థులో ఒక్కసారిగా మంటలు ఎగిసిపడ్డాయి. దట్టంగా పొగ వ్యాపించడంతో పలువురు ఆఫీసుల్లోంచి బయటకు రాలేని పరిస్థితి నెలకొంది. ఈ కాంప్లెక్స్‌లో పలు కార్యాలయాలతో పాటు వాణిజ్య సముదాయాలు ఉండడంతో పదుల సంఖ్యలో ఉద్యోగులు చిక్కుకున్నారు. సహాయం కోసం ఫోన్ టార్చ్ చూపిస్తూ ఆర్తనాదాలు చేశారు. మంటల్లో చిక్కుకున్న వారు పొగతో ఉక్కిరి బిక్కిరి అయ్యారు. మరోవైపు ఆరుగురు నిరుపేద యువతీ యువకుల కుటుంబాల్లో అంతులేని విషాదాన్ని మిగిల్చింది స్వప్నలోక్ కాంప్లెక్స్ అగ్నిప్రమాద ఘటన! ఈ ఫైర్ యాక్సిడెంటుపై కేసు నమోదు చేశారు అవసరమైన చర్యలు చేపట్టాల్సిందిగా మంత్రులు మహమూద్ అలీ, తలసానిని సీఎం కేసీఆర్ సూచించారు. మృతిచెందిన వారంతా 20-23 మధ్య వయస్కులు కావడం బాధాకరమన్నారు మంత్రి తలసాని. ఫైర్ సిబ్బంది, పోలీసులు వెంటనే అప్రమత్తం కావడంతో ప్రమాద తీవ్రత తగ్గిందని అభిప్రాయపడ్డారు. పొగతో ఊపిరిఆడకనే ఆరుగురు చనిపోయారని తెలిపారు. స్వప్న లోక్



మహంకాళి పోలీసులు. అగ్నిప్రమాదం సమాచారం అందిన వెంటనే ఘటనా స్థలికి ఫైర్ ఇంజన్లు చేరుకున్నాయి. మంటలను ఆర్పి కొంత మందిని రక్షించారు. క్షతగాత్రులను దగ్గర్లోని ఆసుపత్రులకు తరలించారు. చనిపోయిన ఆరుగురు పొగవల్లే ప్రాణాలు వదిలారని డాక్టర్లు తెలిపారు. భద్రతా చర్యలు తీసుకోవడంలో విఫలమైన స్వప్నలోక్ సూర్యకిరణ్ ఎస్టాబ్లిష్మెంట్ అసోసియేషన్, కేడియా ఇన్ఫోటెక్ లిమిటెడ్, వికాస్ పేపర్ ఫ్లెక్సో ప్యాకేజింగ్ లిమిటెడ్, క్యూనెట్, విహాన్ డైరెక్ట్ సెల్లింగ్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థలపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని పోలీసులు తెలిపారు. సికింద్రాబాద్ స్వప్నలోక్ కాంప్లెక్స్ అగ్నిప్రమాదం పట్ల ముఖ్యమంత్రి కేసీఆర్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ దుర్ఘటనలో ప్రాణనష్టం జరగటంతో పాటు, పలువురు గాయపడటం పట్ల సీఎం విచారం వ్యక్తం చేశారు. మృతుల కుటుబాలకు కేసీఆర్ తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. వారి కుటుంబాలకు రూ. 5 లక్షల ఎక్స్ గ్రేషియాను ప్రకటించారు. గాయపడిన వారికి మెరుగైన చికిత్స అందించాలని అధికారులను ఆదేశించారు సీఎం కేసీఆర్. వారికి ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. క్షేత్రస్థాయిలో వుండి పరిస్థితులను పరిశీలిస్తూ బిల్డింగ్ ఓనర్స్‌పై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. గోడౌన్స్, కమర్షియల్ కాంప్లెక్సులు ఫైర్ సేఫ్టీ మెజర్ మెంట్స్ సరిగా తీసుకోకపోతే కఠిన చర్యలు ఉంటాయని అన్నారు. ఇలాంటి సంఘటనలు పునరావృతమైతే భవిష్యత్తులో నిర్మాణ అనుమతులు రావని స్పష్టం చేశారు. ఈ ఘటనపై పూర్తిస్థాయిలో విచారణ జరుపుతామని చెప్పారు మంత్రి తలసాని. కారణమైన వారి పైన కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. స్పెషల్ డ్రైవ్ చేసి ఫైర్ సేఫ్టీపై అవగాహన కల్పిస్తామన్నారు. స్వప్నలోక్ కాంప్లెక్స్ ఘటనపై హోంమంత్రి మహమూద్ అలీ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. రాత్రి నుంచి ఆయన అక్కడే ఉండి సహాయక చర్యలు ఎప్పటికప్పుడు పరిశీలించారు. స్వప్నలోక్ అగ్ని ప్రమాదంలో మృతిచెందిన కుటుంబాలకు అండగా ఉంటామని నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి భరోసా ఇచ్చారు. మృతుల్లో ముగ్గురు ఆయన నియోజకవర్గానికి చెందినవారే కావడంతో, ఎమ్మెల్యే పెద్ది వారికి బాసటగా నిలిచారు. పోస్ట్ మార్టం అనంతరం మృతదేహాలను స్వగ్రామానికి తరలించడానికి అన్ని ఏర్పాట్లు చేశారు. బాధిత కుటుంబ సభ్యులతో ఫోన్లో మాట్లాడి, ఓదార్చి, ధైర్యం చెప్పారు. ఒక్కో కుటుంబానికి వ్యక్తిగతంగా పెద్ది సుదర్శన్ రెడ్డి రూ. 50 వేల ఆర్థికసాయం ప్రకటించారు .

## వర్షం వలన నష్టం జరిగిన పంటలకు నష్టపరిహారం చెల్లించాలి

**రాయికల్ మార్చి 17 (ప్రజామంటలు):** నిన్న రాత్రి కురిసిన వర్షాలకు ఈదురు గాలులకు మొక్కజొన్న, నువ్వు, మామిడి పంటలు నేలపాలు అయ్యాయి. పూత దశలో ఉన్న వరిపూత రాలి తప్ప పోయే అవకాశాలు ఎక్కువ ఉన్నాయి. పంటలను గ్రామాల





వారిగా సర్వే జరిపి నష్టం జరిగిన పంటలకు నష్టపరిహారం చెల్లించాలని భారతీయ కిసాన్ సంఘ్ జిల్లా ఉపాధ్యక్షులు మెక్కొంద రాంరెడ్డి డిమాండ్ చేశారు. వర్షాల పంటలు అధిక వర్షాల వలన వరదలకు కొట్టుకుపోయి నష్టపోయారు. ఈ సీసన్ వరి రైతులకు మొదటి నుండి మొగి పురుగు వరికర్రలు చనిపోయి చాలా నస్టలపాలయ్యారు.....రైతులను ఆదుకునేందుకు తక్షణ చర్యలు చేపట్టాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గడ్డం మల్లారెడ్డి, కోల రాజు, తోట రాజారెడ్డి, శీలం సంతోష్ పాల్గొన్నారు.

## ముస్లిం సెంట్రల్ కమిటీ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం

**రాయికల్ మార్చి 17 (ప్రజామంటలు):** రాయికల్ పట్టణంలో ఆదివారం రోజున



ముస్లిం షాదిఖానలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేస్తున్నామని ముస్లిం సెంట్రల్ కమిటీ అధ్యక్షుడు మున్ను తెలిపారు. ప్రస్తుత వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకుని అవసరం అయినా వారికి రక్తం అందాలనే ఉద్దేశ్యం మరియు తలసేమియా బాధితులను దృష్టిలో పెట్టుకొని అత్యవసర సమయాల్లో రక్తం అందాలనే చిరు ప్రయత్నంతో రక్త దాన శిబిరం ఏర్పాటు చేస్తున్నామని ప్రతి ఒక్కర దీనిలో భాగస్వాములు కావాలని తెలిపారు. అందరు బాగుండాలి. అందులో మనం ఉండాలి. హిందూ మాస్లిమ్ భాయ్ భాయ్ అనే నినాదంతో మావంతు కృషిగా మా చిరు ప్రయత్నాన్ని విజయవంతం చేయాలని అన్నారు.

## శ్రీ దాసాంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ట, అన్నదానం

**రాయికల్ మార్చి 17 (ప్రజామంటలు):** రాయికల్ మండలంలోని సింగారావుపేట గ్రామంలో శ్రీ దాసాంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక



పూజలు నిర్వహించి అన్నదానం చేశారు. బిజెపి నాయకులు బోగ శ్రావణి, జగిత్యాల్ నియోజకవర్గ అసెంబ్లీ కన్వీనర్ మదన్మోహన్ బిజెపి గ్రామ శాఖ అధ్యక్షులు రాగోజీ లక్ష్మణ్, ప్రధాన కార్యదర్శి మూడపెల్లి వేణు, మండల ఉపాధ్యక్షులు సింగిరెడ్డి రాజేందర్ రెడ్డి, మండల ఎస్సీ మోక్ష ప్రధాన కార్యదర్శి కోరపు రమేష్, బిజేవైఎం గ్రామ అధ్యక్షులు చెలిమెల రమేష్ పాల్గొన్నారు.



తరిగొప్పుల మండలం పోతారం గ్రామానికి చెందిన సుంకు లక్ష్మీ- కీ.శే. నర్సయ్య ల కుమార్తె ఉమ వివాహానికి పుస్తె మట్టెలు అందించిన ముక్కెర తిరుపతి రెడ్డి . పాల్గొన్న మండల అధ్యక్షులు ఆవుల శ్రీనువాస్, బీజేపీ నాయకులు పులి గణేష్, దినేష్, రాజు వినేష్ తదితరులు

## ఘనంగా ముగిసిన బ్రహ్మోత్సవాలు

● రామ కిష్టయ్య సంగన భట్ల...

**ధర్మపురి మార్చి 17 (ప్రజామంటలు):** సుప్రసిద్ధ పుణ్యక్షే త్రమైన ధర్మపురి లో దేవస్థానం ఆధ్వర్యంలో మార్చి 3నుండి మార్చి 15వ తేది వరకు 13రోజుల పాటు నిర్వహించిన శ్రీలక్ష్మీనర సింహ (యోగానంద, ఉగ్ర), శ్రీవేంకటేశ్వర స్వాముల బ్రహ్మోత్సవ కార్యక్రమాలు బుధ వారం అర్ధరాత్రితో ఘనంగా ముగిసాయి. సంపూర్ణంగా సమిష్టి కృషితో జయప్రదమైనాయి. మార్చి 4వ తేదీన కళ్యాణోత్సవం, మార్చి 7,8,9, తేదీలలో కోనేరులో యోగా నంద, ఉగ్ర నారసింహ, వేంకటేశ్వరుల తెప్పోత్సవ, డోలోత్సవాలు, 12న రథో త్సవం, 13,14,15 తేదీలలో ముమ్మరు స్వాముల ఏకాంతోత్సవ వేడుకల ప్రధాన కార్యక్రమాలకు రాష్ట్రేతర సుదూర ప్రాంతాలనుండి అశేష భక్త, యాత్రిక జనం ఏతెంచి, కార్యక్రమాలలో భాగస్వాములై మొక్కులు తీర్చుకున్నారు. కార్యక్రమాల విజయవంతానికి, భక్తులకు వలసిన సదుపాయాల కల్పనకు, సౌకర్యాల మెరుగుదలకు వివిధ ప్రభుత్వ శాఖలకు చెందిన అధికార, ఉద్యోగ వర్గాలు, ప్రజాప్రతినిధులు, స్వచ్ఛంద సేవాసంస్థల బాధ్యులు సంపూర్ణ సహకారాన్ని అందించి ప్రశంసాపాత్రు లైనారు. వివిధ ఆర్టీసీ డిపోలు వ్యూహాత్మకంగా, భక్తుల రద్దీకి అనుగుణంగా, ఎప్పటికప్పుడు పరిస్థితిని సమీక్షిస్తూ ప్రత్యేక బస్సులను నడిపాయి. పోలీసుశాఖ ఎలాంటి అవాంఛనీయాలు చోటుచేసు కోకుండా పకడ్బందీ బందో బస్తు చర్యలు చేపట్టింది. ఎలాంటి అవాంతరాలు కలుగ కుండా విద్యుత్శాఖ సమయోచిత చర్యలు తీసుకుంది. వైద్య ఆరోగ్యశాఖ ప్రత్యేక శిబిరాలను నిర్వహించింది. పారిశుద్ధ్య సౌకర్యాల ఏర్పాట్లలో స్థానిక పురపాలక సంఘం పక్షాన మున్నెన్నడూ లేనట్టి ప్రత్యేక శ్రద్ధ కనబరచి, క్షేత్రంలో చెత్త చెదారం పేరుకుపోకుండా, అంటు రోగాలు ప్రబలకుండా తగు చర్యలు చేపట్టింది. సాంస్కృతిక కార్యక్రమాలలో వివిధ కళాకారులను, వాద్యకారులను రప్పించి, నిర్వహించిన కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. దేవస్థానం పక్షాన బ్రహ్మోత్సవాల సందర్భంగా దాతల చేయూతతో ఏర్పాటు చేసిన నిత్యాన్న కార్యక్రమం, క్షేత్రానికి అరుదెంచిన వేలాది భక్తులకు, యాత్రికులకు ఎంతగానో ఉపయోగపడింది. అన్నదాన కార్యక్రమ సక్రమ నిర్వహణకు సేవాభావంతో స్థానిక చైతన్య భారతి విద్యానికేతన్ ఉన్నత పాఠశాలకు చెందిన నేషనల్ గ్రీన్ కోర్ విద్యార్థులు, ఆర్యవైశ్యులు, స్వచ్ఛంద సంస్థలు, సామాజిక సేవకు బాష్యం చెప్పారు. బ్రాహ్మణ నిత్యాన్న సత్రం, అన్నపూర్ణ సేవా సమితి, ఆర్య వైశ్య నిత్యాన్న సత్రం, ఆర్యవైశ్య సంఘం, స్థానిక విప్రుల గృహాలలో వసతులు, భోజన, త్రాగునీటి సౌకర్యాలు కల్పించి, భక్తులకు అసౌకర్యాలు కలుగకుండా



తమవంతు కృషిసల్పారు. వివిధ ఛానళ్ళ ద్వారా ప్రసారం గావించి, దేశ విదేశాలలో స్వాముల ఉత్సవాలను ప్రత్యక్షంగా చూసే సద వకాశాన్ని కలిగించి, ప్రశంసాపాత్రులైనారు. దేవస్థానం సిబ్బంది, స్థానిక వేద పండితులు, కళాకారులు వివిధ స్వచ్ఛంద సంస్థల బాధ్యులు అంకిత భావంతో, అలుపెరుగక, అవిశ్రాంత సేవలందించారని, దేవాదాయ శాఖాధికారులు మార్గ నిర్దేశం చేశారని, క్షేత్ర, దేవస్థాన పౌరోహితులు, వేదపండితులు, వివిధ స్థాయిల ప్రభుత్వ అధికారులు, సిబ్బంది, స్థానిక దైవ కార్యానురక్తులు, వీడియాను దేవస్థానం ఈఓ శ్రీనివాస్ ప్రశంసించి, ప్రత్యేక కృత్జతలు తెలిపారు.

## ఆలయాల అభివృద్ధి సీఎం కేసీఆర్ తోనే సాధ్యం

● ఎమ్మెల్యే సంజయ్ కుమార్

**రాయికల్ మార్చి 17( ప్రజామంటలు):** తెలంగాణ లో ఆలయాల అభివృద్ధి కెసిఆర్ తోనే సాధ్యమని ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్



అన్నారు. రాయికల్ మండల సింగారావుపేట గ్రామంలో శ్రీ మాధవానంద స్వామి వారి ప్రత్యక్ష పర్యవేక్షణలో శ్రీ దాసాంజనేయ స్వామి శిఖర ధ్వజస్తంభ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమానికి హాజరై ఆంజనేయస్వామిని దర్శించుకునీ ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు చేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.... సీఎం కేసీఆర్ అధికారంలోకి వొచ్చిన తర్వాతే గుళ్ళు, గోపురాలకు మహర్దశ రావడం జరిగిందన్నారు. వేల కోట్లతో మన యాదాద్రి ని అభివృద్ధి చేసుకోవడంతో తెలంగాణకు ఆధ్యాత్మిక వైభవం రావడం జరిగిందన్నారు. కొండగట్టు, వేముల వాడ, ధర్మపురి, భద్రాచలం ఇలా తెలంగాణ యావత్తు ఆలయాల అభివృద్ధికి ముఖ్యమంత్రి కృషి చేస్తున్నారని అన్నారు. జగిత్యాల నియోజకవర్గంలో ప్రజల ఆశీస్సులతో అన్ని ఆలయాలకు నిధులు కేటాయించడం జరిగింది అని అన్నారు. సింగరావుపేట హనుమాన్ ఆలయంలో దీక్షా పరుల సౌకర్యాల కోసం 5 లక్షలను తక్షణమే మంజూరు చేస్తున్నానని పనులు ప్రారంభించకోవాలని అన్నారు. రైతు సంతోషంగా ఉంటేనే సబ్బండ వర్గాలు సంతోషంగా ఉంటారని, నేడు కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా గండు కరువులో గోదారి జలాలు పారించడం



జరుగుతుందన్నారు. సీఎం కేసీఆర్ మార్గదర్శకత్వంలో తెలంగాణ దేశంలోనే నెం1 గా నిలిచిపోతుందన్నారు. సీఎం కేసీఆర్ గారి నాయకత్వం దేశానికి ఎంతో అవసరం ఉందన్నారు. స్వామి వారి కృపతో ప్రజలు బాగుండాలని ప్రత్యేక పూజలు చేశారు ఎమ్మెల్యే.వెంట సర్పంచ్ రామ్ చందర్ రావు, ఎంపీటీసీ సారిక గంగాధర్, భీమయ్య, యూత్ మండల ప్రధాన కార్యదర్శి బార్కం మల్లేశం, గ్రామ శాఖ రవి, మండల పార్టీ అధ్యక్షుడు కొల శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి తలారి రాజేష్, యూత్ అధ్యక్షులు శేఖర్, నాయకులు జాలపటి రెడ్డి, అశోక్, సురేందర్ రెడ్డి, శ్రీనివాస్, కౌన్సిలర్ సాయి, గ్రామ, మండల ముఖ్య నాయకులు,హనుమాన్ మాలదారులు, భక్తులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ ఎన్నికల గెలుపు సంబరాలు

**నర్మెట్ట మార్చి 17 (ప్రజామంటలు):** భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు ధారావత్ రాజు నాయక్ ఆధ్వర్యంలో మహబూబ్నగర్, రంగారెడ్డి మరియు హైదరాబాద్ జిల్లాల ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్ల ఎమ్మెల్సీ అభ్యర్థి ఏవిఎన్ రెడ్డి ఘన విజయం సాధించిన సందర్భంగా నర్మెట్ట ప్రధాన చౌరస్తాలో మిఠాయిలు పంచుకొని బాణాసంచారాలు పేల్చి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.... ఎమ్మెల్సీ ఎన్నికల్లో గెలుపొందిన ఏవీఎన్ రెడ్డికి శు భాకాంక్షలు తెలియజేశారు. అనంతరం బిజెపికి బలపరిచిన అభ్యర్థికి ఓట్లు వేసినా ఉపాధ్యాయులకు ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు. అదే విధంగా తెలంగాణ రాష్ట్రంలో ఎప్పుడు ఎక్కడ ఎన్నికలు జరిగినా కూడా ప్రజలందరూ భారతీయ జనతా పార్టీకే పట్టం కడుతున్నారని తెలంగాణ రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికలు ఎప్పుడు జరిగినా కుటుంబ పాలన అంతం చేసి భారతీయ జనతా పార్టీని పట్టం కట్టి భారతీయ జనతా పార్టీని అధికారంలోకి తీసుకురావడానికి ప్రజలందరూ సిద్ధంగా ఉన్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల ప్రధాన కార్యదర్శి పిన్నిటి శ్రీనివాస్ రెడ్డి గిరిజన మోర్చా మండల



అధ్యక్షులు సాయినాథ్, సోషల్ మీడియా కన్వీనర్ మోహన్ భాష, భూత్ అధ్యక్షుడు సత్యనారాయణ రెడ్డి, కిరణ్, ఆంజనేయులు, నాగేష్, శ్రీధర్, సీనియర్ నాయకులు శంకరయ్య, శ్రీనివాస్, మరియు బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మదర్ ప్రతిభ ఫౌండేషన్ ఆధ్వర్యంలో కుట్టు మిషన్ల పంపిణీ

**రాయికల్ మార్చి 17 (ప్రజామంటలు):** మండలంలోని మైతాపూర్ గ్రామంలో బుడగ జంగాల కాలనీలో మదర్ ప్రతిభ ఫౌండేషన్ ద్వారా నిరుపేద మహిళల కు కుట్టు మిషన్ల ను పంపిణీ చేసిన ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్. ఎమ్మెల్యే చేతుల మీదుగా 10 కుట్టు మిషన్స్ లను నిరుపేద మహిళలకు పంపిణీ చేశారు. అనంతరం బుడగ జంగాల కుల సంఘ భవన నిర్మాణ పనులను పరిశీలించారు. ఎంపీపీ సంధ్యారాణి సురేందర్ నాయక్, సర్పంచ్ అజరొద్దిన్, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి తలారి రాజేష్,ఫౌండేషన్ జిల్లా అధ్యక్షురాలు ఉయ్యాల కావ్య, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ గన్నే రాజరెడ్డి, మాజీ ఎంపీటిసి తలారి నాగమణి, పార్టీ గ్రామ అధ్యక్షుడు అమరేందర్, నాయకులు చిన్న కిష్టయ్య, గంగారెడ్డి, మల్లయ్య, గంగా రెడ్డి, గంగ మల్లయ్య, భవాని, రాములు, అంజయ్య, దశరతం, మండల పార్టీ ఉప అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, మండల కో ఆర్డినేటర్లు లత, సుమలత, లహరి, సురేఖ, ఫౌండేషన్ ఇంచార్జి నోముల సాంబయ్య, నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## శుభకృత్ నామ సంవత్సర త్రైత సిద్ధాంత కాలసూచిక క్యాలెండర్ ఆవిష్కరణ

**భీమదేవరపల్లి మార్చి 17 (ప్రజామంటలు):** శ్రీశ్రీశ్రీ ఆచార్య ప్రబోధానంద యోగీశ్వరుల వారి పాదపద్మములకు సాష్టాంగ దండ ప్రణామములతో శుక్రవారము శోభకృత్ నామ సంవత్సర త్రైత శకం



క్యాలెండర్లను భీమదేవరపల్లి రిజిస్ట్రేషన్ ఆఫీస్ లో సబ్ రిజిస్ట్రార్ భాగ్యలక్ష్మికి త్రైత సిద్ధాంత భగవత్ గీత జ్ఞానం వివరించగా, శ్రద్ధగా విన్నారు. సిబ్బంది అందరికి కాల సూచికలను అందించారు. ఈ కార్యక్రమంలో ఎల్కతుర్తి, హుజూరాబాద్ సభ్యులు పాల్గొన్నారు. ఎల్కతుర్తి కమిటీ అధ్యక్షుడు సదానిరంజన్ సిద్ధాంతి, రాణి శివ నారాయణ సింగ్, సతీష్ చారి, రేవతి, స్రవంతి, రాకేష్, సుమన్, కళ్యాణి, క్షేత్రజ్ఞ లక్ష్మి, లింగమూర్తి, కావ్య, రేణుక, కీర్తన సింగ్, వంశీకృష్ణ, గణేష్ రిజిస్ట్రేషన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వంగర నూతన ఎస్సైగా బాధ్యతలు చేపట్టిన వెంకటేశ్వర్లు

**భీమదేవరపల్లి మార్చ్ 17 (ప్రజామంటలు):** మండలంలోని వంగర పోలీస్ స్టేషన్ నూతన ఎస్సైగా శుక్రవారం నీలోజు వెంకటేశ్వర్లు శు క్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటిదాకా ఇక్కడ పనిచేసిన మౌనిక బదిలీపై వెళ్లగా వెంకటేశ్వర్లు బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో శాంతి భద్రత పరిరక్షణకు ప్రజలు సహకరించాలని కోరారు. శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే ఎంతటి వారి పైన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. నూతన ఎస్సై కి వంగర పోలీస్ స్టేషన్ సిబ్బంది ఘన స్వాగతం పలికారు.





నర్మెట్ట మండల అమ్మాపురం కు చెందిన ముత్తిగారి బాలమణి రాములు కూతురు భవ్య వివాహానికి పుస్తె మట్టెలు అందించిన బిజెపి రాష్ట్ర నాయకులు ముక్కెర తిరుపతి రెడ్డి. పాల్గొన్న బిజెపి నర్మెట్ట మండల అధ్యక్షుడు ధరావత్ రాజు నాయక్, బూత్ అధ్యక్షులు కుంటి శ్రీధర్, అంకోజ్ ఆంజనేయులు, సోషల్ మీడియా కన్వీనర్ మోహన్ భాష, బిజెపి నాయకులు కొమురవెల్లి రాములు

## లక్ష్మీనరసింహ స్వామి వార్షికోత్సవ వేడుకల్లో పాల్గొన్న శ్రీశ్రీశ్రీ రాజయోగి సిద్దేశ్వర మహారాజ్

**భీమదేవరపల్లి మార్చి 17 (ప్రజామంటలు):** హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం మల్లారం గ్రామంలో శ్రీ తాపాల లక్ష్మీనరసింహ స్వామి వార్షికోత్సవ వేడుకలలో భాగంగా లోక



కళ్యాణార్థం లక్ష్మీ నరసింహ స్వామి కళ్యాణం 108 అష్టోత్తర శతగుండాత్మక శ్రీ మహా సుదర్శన హెూమం శ్రీశ్రీశ్రీ సిద్దేశ్వర మహారాజ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హనుమకొండ జడ్పీ చైర్మన్ డాక్టర్ మారపల్లి సుధీర్ కుమార్, జడ్పిటిసి వంగ రవి, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు మారుపాటి మహేందర్ రెడ్డి, బీజెపి నాయకులు జన్నపురెడ్డి సురేందర్ రెడ్డి, చాడ శ్రీనివాస్ రెడ్డి, సామాజిక సేవకురాలు కర్ణకంటి మంజుల రెడ్డి మల్లారం గ్రామస్తులు మండలంలోని వివిధ గ్రామాల భక్తులు హెూమం కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం భక్తులు సిద్ధాశ్రమం పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ రాజయోగి సిద్ధేశ్వర్ మహారాజు ఆశీర్వాదాలు అందుకున్నారు.

## గుండంపల్లి గ్రామంలో పిడుగులు పడి ఇల్లు ధ్వంసం

**మల్లాపూర్ మార్చి 17 (ప్రజామంటలు):** మల్లాపూర్ మండలంలోని గుండంపల్లి గ్రామం లో గ్రామానికి చెందిన ఇందిరమ్మ కాలనీలో సంకోజి రాజేందర్ ఇంటిపై రాత్రి పిడుగు పడి తీవ్ర ఆస్తి నష్టం జరిగింది స్లాపు పగిలి పోయి వైరింగ్ ధ్వంసం అయింది. దీంతో కుటుంబ సభ్యులు ఆవేదన చెందు తున్నారు. ప్రభుత్వం అధికారులు ఆదుకో వాలని కోరుతున్నారు.



# మహమ్మారి మరోమారు దండయాత్ర!

ఆర్థిక వ్యవస్థపై మరోమారు దండయాత్రకు కరోనా మహమ్మారి సిద్ధమవుతోంది. రెండు సంవత్సరాలకు పైగా ప్రపంచ వ్యాప్తంగా లక్షలాది మంది ప్రాణాలను బలితీసుకున్న, కరోనా భూతం తిరిగొచ్చింది. అది సృష్టించిన ఆర్థిక సంక్షోభం నుంచి ఇప్పుడిప్పుడే కుదుట పడుతున్నదని భావిస్తున్న తరుణంలో మల్లె కోరలు చాస్తోంది. అవును ఎక్కడో కొవిడ్ పుట్టిల్లు చైనాలో కాదు, మన దేశంలోనే కరోనా కేసులు పెరుగుతున్నాయని కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాలను హెచ్చరించింది. తెలంగాణ సహా ఆరు రాష్ట్రాల్లో నమోదవుతున్న కరోనా కేసుల సంఖ్య రోజు రోజుకు పెరుగుతున్న నేపథ్యంలో రాష్ట్రాలు అప్రమత్తంగా ఉండాలంటూ కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాలకు లేఖ రాసింది. ఈ జాబితాలో తెలంగాణ పొరుగునున్న మహారాష్ట్ర, కర్ణాటక కూడా ఉన్నాయి. వీటితో పాటు తమిళనాడు, కేరళ, గుజరాత్‌కూ గురువారం(మార్చి 16)కేంద్రం హెచ్చరికలు జారీ చేసింది. వైరస్ కట్టడికి చర్యలు తీసుకోవాలని ఆదేశించింది. కరోనా కేసులు అకస్మాత్తుగా ఎందుకు పెరుగుతున్నాయో దృష్టిసారించాలని పేర్కొంది. కొన్ని రాష్ట్రాల్లో స్థానిక వ్యాప్తి ద్వారా కేసులు పెరుగుతున్నాయి. ఇలాంటిచోట ముప్పు అంచనాతో ముందు జాగ్రత్త, కట్టడి కీలకం. నియంత్రణ చర్యల్లో ప్రస్తుత పరిస్థితిని కొనసాగించడం అత్యవసరం. ఎక్కడైనా వ్యాప్తి ఆందోళనకరంగా ఉంటే నిరోధానికి ముందస్తు చర్యలు తీసుకోండి. గతంలో విడుదల చేసిన మార్గదర్శకాలను పాటించండి అని కేంద్ర ఆరోగ్య మంత్రి మన్‌సుఖ్ మాండవీయ ఆయా రాష్ట్రాలకు రాసిన లేఖలో సూచించారు.

కాగా, తెలంగాణలో చాలారోజుల తర్వాత బుధవారం పాజిటివ్ రేటు రెండంకెల గీత దాటింది. ఒకే రోజున 54 కరోనా కేసులు నమోదయ్యాయి. మరోవైపు గత ఏడాది నవంబరు 12న దేశవ్యాప్తంగా 734 కేసులు వచ్చాయి. నాలుగు నెలల విరామం తర్వాత మళ్లీ గురువారం కేసుల సంఖ్య 700 దాటింది. బుధవారం(మార్చి 15) ఉదయం నుంచి గురువారం (మార్చి 16) ఉదయం వరకు 24 గంటల వ్యవధిలో దేశంలో 754 కొత్త కేసులు నమోదయ్యాయి. గత ఏడాది నవంబర్‌లో తర్వాత కేసులు ఈ స్థాయిలో నమోదవడం ఇదే తొలిసారి. కరోనా మహమ్మారితో కర్ణాటకలో ఒకరు మృతి చెందారు. ప్రస్తుతం దేశంలో 4,633 యాక్టివ్



కరోనా కేసులున్నట్లు ఆరోగ్య మంత్రిత్వ శాఖ తెలిపింది. భారత్‌లో లో ఇప్పటివరకు నమోదైన కొవిడ్ కేసుల సంఖ్య 4,46,92,710కు చేరింది. వైరస్ కారణంగా ఇప్పటి వరకు 5,30,790 మంది ప్రాణాలు కోల్పోయారు. కొవిడ్ నుంచి కోలుకున్న వారి సంఖ్య 4,41,57,297కి చేరింది. దేశవ్యాప్తంగా 220.64 కోట్ల వాక్సిన్ డోస్‌లు పంపిణీ చేసినట్లు ఆరోగ్యశాఖ వివరించింది. ఇలా ఒక్క సారిగా కేసులు పెరగటానికి దేశంలో టెస్టులు గణనీయంగా తగ్గడం కూడా కారణం కావచ్చని, కేంద్ర ఆరోగ్య శాఖ కార్యదర్శి రాజేశ్ భూషణ్ అన్ని రాష్ట్రాలు/యూటీలను అప్రమత్తం చేస్తూ రాసిన లేఖలో పేర్కొన్నారు. కొన్ని రాష్ట్రాల్లో పాజిటివిటీ రేటు పెరుగుదలపై హెచ్చరిక చేశారు. కొవిడ్ మహమ్మారికి వ్యతిరేకంగా చేసిన పోరాటంలో ఇప్పటి వరకు సాధించిన విజయాలను దృష్టిలో ఉంచుకొని.. ఇన్ఫెక్షన్‌ను నివారించేందుకు చర్యలు చేపట్టాలని కేంద్ర ఆరోగ్య శాఖ కార్యదర్శి లేఖల్లో రాష్ట్ర ప్రభుత్వాలకు సూచించారు. రాష్ట్రాలు తప్పనిసరిగా జిల్లాల వారీగా పరిస్థితిపై సమీక్షించాలని, కొవిడ్ ప్రోటోకాల్స్ సమర్థ వంతంగా పాటించేలా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. టెస్ట్ ట్రాక్, ట్రీట్ వ్యాక్సినేషన్ అనుసరించాలని కేంద్రం కోరింది. అయితే, కరోనా గురించి ఇప్పుడు అంతగా ఆందోళన చెందవలసిన అవసరం లేదని, అప్రమత్తంగా ఉంటే సరిపోతుందని వైద్యులు సూచిస్తున్నారు. ముఖ్యంగా మాస్క్ ధరించడం, భౌతిక దూరం పాటించడం, చేతులు శుభ్రంగా ఉంచుకోవడం వంటి వ్యక్తిగత జాగ్రత్తలతో కరోనాను జయించ వచ్చని అంటున్నారు. అయితే, అదే సమయంలో, నిర్లక్ష్యం చేస్తే, మరో మారు మహమ్మారి విజృంభించే ప్రమాదం లేక పోలేదని వైద్యులు, నిపుణులు హెచ్చరిస్తున్నారు. నిపుణుల సూచనలు పాటిస్తే మహమ్మారిని త్వరగా తరిమేయవచ్చు.

## సాహితీ ప్రేమికులకు ప్రత్యేకం




"ప్రజా మంటలు" తెలంగాణ జాతీయ దినపత్రికలో ప్రతి రోజు ఒక కథను ప్రచురిస్తున్నాం. ముఖ్యంగా బాలల కథలకే ప్రాధాన్యత ఇస్తున్నవిషయాన్ని గమనించి ఉంటారు. ఇందులో ప్రచురించిన కథలలో, ఎంపిక చేసిన వాటిని "యూ ట్యూబ్"లో కూడా పెట్టగలము. కథకులు ఈ విషయాన్ని గమనించి, సంభాషణలు చిన్నవిగా, వర్ణన తక్కువగా, సూటిగా విషయాన్ని చెప్పే కథలను పంపండి. రచయితలు తమ కథలను mantalukathalu@gmail.comకు పంపవచ్చు...

-ఎడిటర్

## మాట నిలకడ లేని మనిషి

రామాపురంలో రామగుప్తుడు,సోమగుప్తుడు అనే ఇద్దరు మిత్రులుండే వారు. వాళ్ళు చిన్న వ్యాపారస్థులు. సంతకెళ్ళి సరుకులు తెచ్చి, తమ గ్రామంలో అమ్ముకుని వచ్చిన స్వల్ప ఆదాయంతో జీవనం సాగిస్తూ వుండేవారు. అలా కొంతకాలం జరిగింది. ఒకరోజు సంతలో వారిద్దరికి బాగా పరిచయం వున్నవ్యక్తి ఒకరు కనిపించి," ఎంతకాలం ఎదుగుబొదుగులేని చిన్నవ్యాపారం చేస్తారు?పక్కనే రేవుపట్నం వుందికదా!



సముద్రవ్యాపారం చేసి మంచి లాభాలుగడించండి! ఆలోచించండి"అంటూ సలహా యిచ్చాడు.

"సముద్ర వ్యాపారం అంటే మాటలా? బోలెడంత డబ్బు కావాలి! మా వద్ద అంత డబ్బులేదు"అన్నారు మిత్రులు ."అందరూ వున్నవాళ్ళేనా సముద్రవ్యాపారం చేస్తున్నది? అప్పొసప్పోచేయండి. ఆదాయాలొచ్చాక తీర్చేయవచ్చు"అని సలహా యిచ్చి ఆ పరిచయస్థుడు తన దారిన తాను పోయాడు. ఆలోచించి చూస్తే మిత్రులిద్దరికి అతను చెప్పింది నచ్చింది. వారిద్దరూ గ్రామంలో వున్న ధనికుని వద్దకు వెళ్ళి, అప్పుకోసం ప్రయత్నించారు. అందుకాయన అంగీకరించి, ఏడాదిలోగా ఋణంతీర్చేయాలన్న నిబంధన మీద వారికి ధనం యిచ్చాడు.

మిత్రులిద్దరూ ఆ ధనంతో సముద్రవ్యాపారం ప్రారంభించి ఏడాదిలో మంచి లాభాలు గడించారు. రామగుప్తుడు, సోమగుప్తుడితో, "ధనికుని వద్ద తీసుకున్న ఋణం తీర్చేద్దాం "అన్నాడు. దానికి సోమగుప్తుడు,"దానికేం తొందరొచ్చింది? పై ఏడాది వచ్చే లాభాల్లో తీరుద్దాం"అన్నాడు

రామగుప్తుడికది నచ్చలేదు .అలాచేస్తే మాట పోతుందని ధనికుని ఇంటికివెళ్ళి ఋణం తీర్చేశాడు. అందుకాయన సంతోషించాడు. సోమగుప్తుడు ఆ తరవాత ఏడాది కూడ ఋణం తీర్చలేదు.ధనికుడు అడగడం, సోమగుప్తుడు ఏదో సాకు చెప్పి,వాయిదా వేయడం చాలా సార్లు జరిగింది. ధనికుడు బాధపడసాగాడు.అయినా సోమగుప్తుడు. లెక్క పెట్టలేదు.

ఇలా కొంతకాలం జరిగింది. ఒకసారి మిత్రులిద్దరి సరుకులు తీసుకెళ్ళిన ఓడ సముద్రంలో మునిగిపోయింది. ఇద్దరికి భారీ నష్టం కలిగింది. తోటి వ్యాపారస్థులు వారిద్దరితో, "బాధపడకండి, సముద్రవ్యాపారం అన్నాక ఇలాంటివి మామూలే! ఈ సారి వ్యాపారంలో లాభాలు గడించి నష్టాలుపూడ్చుకోవచ్చు.అధైర్యపడొద్దు."అంటూ ధైర్యం చెప్పారు.

ఈ సారి పెట్టుబడి పెద్దఎత్తున పెట్టి అధికలాభాలు గడించాలి అని మిత్రులిద్దరూ అనుకున్నారు. కానీ ధనం సమకూరేదెలా?అని సోమగుప్తుడు దిగులు పడ్డాడు. తను ధనికుని వద్దకు వెళ్ళి ధనం అడగాలంటే ముఖం చెల్లడంలేదు. గ్రామంలో వున్న పెద్దరైతులిద్దరిని అడిగి చూశాడు సోమగుప్తుడు "నీకు ధనం ఇవ్వడం అంటే, గోడకు సున్నం వేయడమే !. అదెట్లా తిరిగి రాదో నీకిచ్చిందీ తిరిగిరాదు"అని ముఖంమీదే అనేశారు వాళ్ళు. ఆ సంగతి గ్రామం అంతా పాకిపోయిందే అని సోమగుప్తుడు బాధపడ్డాడు. ఇదంతా గమనిస్తున్న రామగుప్తుడే ధనికుని వద్దకు వెళ్ళి ఇద్దరికీ కావల్సినంత ధనం తనపేరు మీదే ఋణంగా తెచ్చి,మిత్రునికిచ్చి సరుకులు ఓడకెత్తించి పంపాడు. ఈసారిమంచి లాభాలతో ఓడలు తిరిగి వచ్చాయి. రామగుప్తుడు, సోమగుప్తుడితో సహా కలిసి ధనికుడివద్దకు వెళ్ళితన ఋణం,సోమగుప్తుడి పాతఋణం కూడా తీర్చివేశాడు. సోమగుప్తుడు ధనికునికి క్షమాపణలు చెప్పాడు. రామగుప్తునికి కృతజ్ఞతలు తెలిపాడు.

అప్పుడు సోమగుప్తునితో రామగుప్తుడు ఇలా అన్నాడు,"అవసరానికి మనకు ధనం యిచ్చిన వారిని వాయిదాలు వేస్తూ, బాధ పెట్టకూడదు. ఎగగొట్టాలని చూడడం అసలే చేయరాదు.అలా చేయడంవల్ల అందరికీ ఆ విషయం తెలిసి పోతుంది. .తిరిగి ఎక్కడా అప్పు పుట్టదు.ఎప్పుడు ఏ అవసరం వస్తుందో ఎవరూ ఊహించలేరు. అప్పు పుట్టని ఊర్లో వుండ కూడదని పెద్దలు ఎప్పుడో చెప్పారు. నువు ఈ విషయాలు మనసులో వుంచుకో, మాట నిలకడ లేని మనిషిని ఎవరూ నమ్మరు. ఒకసారి నమ్మకం పోగొట్టుకుంటే మళ్ళీరాదు."అంటూ హితవు చెప్పాడు. ఆ తరవాత మిత్రుడి హిత వచనాలు తుచ తప్పక పాటిస్తూ మాట తప్పకుండా జాగ్రత్తగా వుంటూ వ్యాపారంలో వృద్ధిలోకి వచ్చాడుసోమగుప్తుడు.

– డా.గంగిశెట్టి శివకుమార్.
నెల్లూరు, 9441895343.

## విశ్వాసం

అనగనగా ఒక ఊరిలో బంగారయ్య అనే రైతు ఉండేవాడు. అతనికి ఒక కొడుకు ఉన్నాడు. అతని పేరు రాజు. బంగారయ్యకు ఒక పెంపుడు కుక్క కూడా ఉండేది. దాని పేరు జూలీ. బంగారయ్యకు మూగజీవులంటే ప్రాణం. వాటిని ఎంతో ప్రేమగా చూసుకునేవాడు. రాజుకు మాత్రం జంతువులు అంటే ఇష్టం ఉండేది కాదు. జూలీ పట్ల అసహ్యంతో ఉండేవాడు. అలా ఉండకూడదని జంతువుల పట్ల దయ కలిగి ఉండాలని, తండ్రి ఎంత చెప్పినా రాజు వినిపించుకునేవాడు కాదు.

ఒక రోజు ఆదివారం బడి లేక పోవడం వలన బంగారయ్యతో రాజు కూడా పొలం దగ్గరకు వెళ్తాడు. వారితో పాటు జూలీ కుక్క కూడా పొలం వద్దకు వెళ్తుంది. బంగారయ్య పొలం పనిలో ఉండగా రాజు ఆడుకోవడానికి కొంచెం దూరం వెళ్తాడు. ఆటలోపడి రాజు చూసుకోకుండా పక్కన ఉన్న వ్యవసాయ బావిలో పడిపోతాడు.

అది గమనించిన పెంపుడు కుక్క జూలీ బంగారయ్య వద్దకు పరిగెత్తుకుంటూ వెళ్లి అతడిని బావి దగ్గరకు లాగుకు వచ్చింది. బంగారయ్య బావిలోకి తొంగి చూడగా మునిగిపోతున్న తన కొడుకు రాజు కనిపించాడు. వెంటనే అతడు బావిలోకి దూకి, రాజును భుజాల పైకి ఎక్కించుకొని బావిలోని పైపు పట్టుకొని పైకి వస్తాడు. జూలీ మొరగడంతో, పరిసరాలలో ఉన్న రైతులు బావి దగ్గరకు వస్తారు. వారు రాజు పొట్టపై ఒత్తి మింగిన నీటిని బయటికి పంపిస్తారు. తర్వాత హాస్పిటల్ తీసుకువెళ్తారు. రాజు క్షేమంగా బయటపడ్డాడు.



"నీవు ఎప్పుడు అసహ్యించుకునే జూలీ వలన నీకు ప్రాణాలు నిలిచాయి" అని బంగారయ్య రాజుతో అంటాడు. తన తండ్రి రోజు అన్నం పెట్టిన విశ్వాసంతో జూలీ నన్ను కాపాడింది. ఈ రోజు జూలీ లేక పోతే నేను ఉండేవాడిని కాదు అని అనుకుంటాడు. అప్పటి నుండి రాజు కూడా జూలీ పట్ల మరియు ఇతర మూగ జీవల పట్ల ప్రేమగా ఉండసాగాడు. వాటికి ఆహారం పెట్టి ఆకలి తీర్చేవాడు. జంతువుల పట్ల రాజు అభిప్రాయం మారినందుకు బంగారయ్య సంతోషించాడు.

– కె. శివాంజలి, 8వ తరగతి,
జి.ప.ఉ.పా. నర్సింహులపల్లి,
పెద్దపల్లి జిల్లా.

# తడిచి ముద్దయిన ఏపీలోని పలు జిల్లాలు..!!

రెండు తెలుగు రాష్ట్రాల్లో ఇవ్వాళ భారీ వర్షం కురిసింది. పలు జిల్లాల్లో ఓ మోస్తరు నుంచి భారీ వర్షం పడింది. తెలంగాణలోని వికారాబాద్, సంగారెడ్డి జిల్లాల్లో వడగండ్లు పడ్డాయి. ఏపీలో రాయలసీమ, ఉత్తరాంధ్ర జిల్లాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు విస్తారంగా కురిశాయి. రాయలసీమలోని అన్నమయ్య రాయచోటి, ప్రకాశం జిల్లాల్లో పిడుగుపాటుకు ఇద్దరు వ్యక్తులు మరణించారు. మరి కొందరు గాయపడ్డారు. తమిళనాడు ఉత్తర ప్రాంతం నుంచి కర్ణాటక మీదుగా కొంకణ్ తీరం వరకూ అల్పపీడన ద్రోణి ఏర్పడింది. సముద్ర మట్టానికి 0.9 కిలోమీటర్ల ఎత్తున ఇది విస్తరించింది. దీని ప్రభావంతో రెండు రోజులుగా పలుచోట్ల వర్షాలు కురుస్తున్నాయి. కర్ణాటకలో చిక్‌మగళూరు, చామరాజనగర జిల్లాలు, మంగళూరులో ఓ మోస్తరు నుంచి భారీవర్షం కురిసింది. బెంగళూరులో కొన్ని ప్రాంతాల్లో తేలికపాటి వర్షం పడింది. ఈ ద్రోణి మరింత విస్తరించింది. కర్ణాటక, తమిళనాడుకు ఆనుకుని ఉండే రాయలసీమ జిల్లాలపై ప్రభావాన్ని చూపింది. అన్నమయ్య రాయచోటి, కడప జిల్లాల్లో భారీ వర్షం కురిసింది. అటు ఉత్తరాంధ్రలోని పాడేరు, అరకు, పార్వతిపురం ఏజెన్సీ ప్రాంతాల్లోనూ వర్షం కురిసింది. అరకులో అత్యధిక వర్షపాతం నమోదైనట్లు భారత వాతావరణం కేంద్రం తెలిపింది. అన్నమయ్య జిల్లా వాల్మీకిపురం మండలంలో ఉరుములు మెరుపులతో కూడిన వర్షం కురిసింది. పిడుగు పడటంతో జహంగీర్ బాబా అనే వ్యక్తి మరణించాడు. మరో నలుగురికి గాయాలయ్యాయి. ప్రకాశం జిల్లా గోళ్లవిడిపిలో పిడుగు పడటంతో నరసింహులు అనే రైతు మృతి చెందాడు. మరో ఇద్దరికి గాయాలయ్యాయి.

కాగా– ఉపరితల ద్రోణి ప్రభావంతో మరో మూడు రోజుల పాటు రాష్ట్రవ్యాప్తంగా తేలికపాటి నుంచి ఓ మోస్తరు వర్షాలు కురుస్తాయని ఏపీ విపత్తు నిర్వహణ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ బీఆర్ అంబేద్కర్ తెలిపారు. కొన్ని చోట్ల పిడుగులు పడే ప్రమాదం ఉందని హెచ్చరించారు. రైతులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. వర్షం పడే సమయంలో చెట్ల కింద నిల్చోవద్దని పేర్కొన్నారు.

# ఆది శంకరుల అవతారులు నృసింహ భారతి

### మార్చి 18... శృంగేరీ 33వ జగద్గురు జయంతి సందర్భంగా

అద్వైత మత స్థాపనాచార్యులైన ఆదిశంకరులు తూర్పున జగన్నాథంలో "గోవర్ధన మఠం", పశ్చిమాన ద్వారకలో "శారదామఠం", ఉత్తరాన కేదారంలో "జ్యోతిర్మఠం", దక్షిణాన శృంగేరి యందు "శృంగగిరి మఠం" స్థాపించి మత కార్యనిర్వహణార్థం దేశం నలు



చెరుగులా సంచరించి, అద్వైత తత్వాన్ని వివరించి, దిగ్విజయ యాత్ర కొనసాగించారు. దుష్టాచారాలను నశింప చేసేందుకై కైలాస నాథుడే ఆది శంకరుని రూపంలో అవతరించారని "శివన్యాసం" స్పష్టపరుస్తున్నది.

"కరిష్యత్య్వవతారం స్వం శంకరో నీలలోహిత:, శ్రౌత స్మార్త ప్రతిష్ఠార్థం భక్తానాం హిత కామ్యాయా". శ్రౌత, స్మార్త క్రియలను సుప్రతిష్ఠం చేసి, వైదిక మార్గాన్ని సక్రమంగా నిలబెట్టడానికి త్రినేత్రుడే స్వయంగా శంకరుల రూపంలో అవతరించారని "కూర్మపురాణం" విశదీకరిస్తున్నది. ఆదిశంకరులు స్థాపించిన శృంగగిరి మఠానికి 1989నుండి తంగిరాల సీతారామ ఆంజనేయులు 36వ పీఠాధిపతి భారతీ తీర్థ స్వామి కాగా, ఆయన ఉత్తరాధికారిగా కుప్పా వేంకటేశ్వర ప్రసాద శర్మ "విధుశేఖర భారతీ తీర్థ స్వామి"గా 23వ జనవరి 2015న నియమింప బడి జైత్ర యాత్రలు కొనసాగిస్తున్నారు. కాగా శృంగేరీ మహా సంస్థానానికి 33వ పీఠాధిపతిగా ఉన్న శ్రీసచ్చిదానంద శివాభినవ నృసింహ భారతీ మహాస్వామి శంకరుని అవతారంగా విశ్వవ్యాపిత ప్రశాంసాపాత్రులైనారు.

32వ పీఠాధిపతయైన శ్రీనరసింహ భారతి స్వామి (1817నుండి 1879) తమ 60వ ఏట ధ్యానముద్రలో ఉన్న సమయాన, తమ ఉత్తరాధికారి నియామకం చేయాల్సిన సందర్భాన్ని అశరీర వాణి ద్వారా విని, అందుకు తగిన భవిష్యత్ ఆచార్యత్వానికై, ఎన్నో జాతకాలు తెప్పించుకుని, పరిశీలించారు. ఇందుకు 8ఏళ్ళ సమయం తీసుకున్నారు. తగిన వ్యక్తి జాతకాన్ని పొందారు. మైసూరుకు చెంది, శివస్వామి పేరు గలిగిన ఏడు ఏళ్ళ బాలుడిని పిలిపించుకుని, తమ పక్కనే ఆసీనుని గావించుకుని, ఆ బాలుడు ఏమి కావాలని అనుకుంటున్నాడని ప్రశ్నించారు. అప్పుడా బాలుడు సదరు సందర్భోచితంగా, ఉపనిషత్ సూత్రాలకు అనుసరణీయమైన, గురువు మానవ రూపంలోనున్న దైవమని సంస్కృత శివ స్తోత్రం పఠించారు. అలా శివస్వామి సమాధానం జగద్గురువుల ఆనందానికి పాత్రమైంది. 1886లో నృసింహ భారతి స్వామి, శివస్వామిని, "శ్రీసచ్చిదానంద శివాభినవ నృసింహ భారతి"గా యోగపట్టానొసంగి, దీక్షాదక్షుల చేశారు. ఎనిమిదేళ్ళ యువ సన్యాసి సుదీర్ఘ సాంప్రదాయ కర్మల సమన్వయ కారణంగా రోజంతా శ్రమించిన అనంతరం, అలసట చెంది, విశ్రాంతి తీసుకొన్నారు. అయితే తమ నిద్రాణ స్థితిలో సర్వోహం సర్వోహం అంటూ నినదించారు. తద్వారా ఆ బాలకుని అంతర్లీనంగా ఉన్న ఆధ్యాత్మిక శక్తి వ్యక్తీకరణకు జగద్గురువులే ఆశ్చర్య చకితులైనారు. అలా జగద్గురు ఆశీస్సులతో సకల విద్యా పారంగులైనారు.

12ఏళ్ళు గురువుతో పర్యటనలకు వెళ్ళి, శృంగేరికి తిరిగి వచ్చి, 1879లో పరమాచార్యులకు దేహ విముక్తి కాగా, శ్రీసచ్చిదానంద శివాభినవ నృసింహ భారతీ స్వామి శృంగేరీ పీఠాధీశ్వరులైనారు. 1912 మార్చి 20న పరమాచార్య విదేహ ముక్తినొందగా, నరసింహ వనంలో ఖననం చేయబడగా, ఆయన సమాధిపై లింగ ప్రతిష్ఠ జరిగింది. ఏప్రిల్ 7న చంద్రశేఖర భారతీ స్వామి పీఠాధీశులైనారు. ఆది శంకరభగవత్పాదులకు, శివాభివన నృసింహ భారతి స్వామికి అనేక పోలికలున్నాయి. ఈయన కూడా ఆది శంకరులకు వలెనే బాల్యంలో పితృవియోగులైనారు. శివస్వామి తమ సోదరుని ద్వారా ఉపనయన సంస్కారం చేయించబడి, వేదం సంస్కృతాధ్యయనానికి ఉద్యుక్తులైనారు. దేశమంతా తిరిగి జనబాహుళ్యానికి సనాతన ధర్మాన్ని బోధించారు. శృంగేరిలో సద్విద్య సంజీవని పేరున పాఠశాలను స్థాపించి, వేదాలు, సంస్కృతాధ్యయనాలకు ఏర్పాట్లు గావించారు. బెంగళూరులో కళ్యాణ నగరిలో భారతీయ ప్రౌఢ విద్యాభిర్వర్ధిని శాస్త్ర పాఠశాలను నెలకొల్పి, పూర్వ ఉత్తర మీమాంస శాస్త్రాల సాంప్రదాయ అధ్యయన ఏర్పాట్లు చేశారు. ఆది శంకర జన్మస్థలమైన కాలడి పునరుజ్జీవనం గురించి యోచించారు. ఎందరో సన్యాసులు పరమాచార్య వద్ద శిక్షణ పొందారు. విద్యాభ్యాసం చేశారు. ముఖ్యులలో శ్రీవేంకటరమణ సరస్వతి, శ్రీ భారతీ కృష్ణ తీర్థగా మారి గోవర్ధన పీఠాధిపతిగా మారారు. కే.రామచంద్ర అయ్యర్, సిద్ధ శ్రీరామానంద సరస్వతిగా మారారు. సిద్ధ విల్లిమలై శ్రీసచ్చిదానంద జగద్గురువుల వద్ద దీక్ష మొదట స్వీకరించి, అర్ధనారిగా మారి వైర్యాగ్యాన్ని పొంది వానప్రస్త్రాశ్రమాన్ని స్వీకరించారు. వివిధ దేవాలయాల సందర్శనా సందర్భాలలో జగద్గురు నోట జాలువారిన శ్లోకాలు భక్తి సుధా తరంగిణి సంపుటిగా ప్రచురితాలైనాయి.

హిందువులే కాక, ముస్లింలు, క్రైస్తవులు, ఆయనలో పవిత్రత, స్వచ్ఛత, దైవత్వాలను చూశారు. ఆచార్యునితో సంభాషణ జీవితంలోని కలవరం, సంక్షోభాలను దూరం చేశాయని ట్యూటర్ ఫ్రాజర్ ఒప్పుకున్నారు. జగద్గురువులు ఉత్తమ గుణ సంపన్నులని, ఆకర్షిత వ్యక్తిత్వమని, వేదాంత శాస్త్ర చిక్కుముడులను విప్పడంలో పరిపూర్ణ సాధికారికత కలవారని, ఎందరికో సమస్యల పరిష్కర్తగా వ్యవహరించారని, మతం పేరుతో అనైతిక అనుసరణలను ఖండించి, వైదిక ధర్మాన్ని బోధించిన మహనీయులని ఛార్లెస్ జాన్సన్ పేర్కొన్నారు.



–ఆర్కె సంగనభట్ల
9440595494

# వార్తలన్నీ నకిలీవని కొట్టిపారేసింది

ఈ ఏడాది నోబెల్ శాంతి బహుమతి రేసులో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పోటీదారుగా ఉన్నారంటూ వార్తలు వెల్లువెత్తాయి. ప్రపంచ దేశాల మధ్య శాంతియుత వాతావరణం నెలకొనేలా ఆయన ఎంతో కృషి చేశారని, దీన్ని గుర్తిస్తూ ఆయనకు నోబెల్ బహుమతిని అందజేసే అవకాశాలు



లేకపోలేదంటూ స్వయానా ఆ కమిటీ డిప్యూటీ లీడర్ ఆష్లే టోజే ప్రకటించారనేది ఆ వార్తల సారాంశం. మోదీ– శాంతి బహుమతిని అందుకుంటారనే అభిప్రాయాలు వ్యక్తం అయ్యాయి. రష్యా–ఉక్రెయిన్ మధ్య సుదీర్ఘకాలంగా కొనసాగుతూ వస్తోన్న యుద్ధాన్ని నిలువరించడానికి మోదీ కృషి చేశారని, దీనికోసం ఆయన ఆ రెండు దేశాధినేతలు వ్లాదిమిర్ పుతిన్, వొలొదిమిర్ జెలెన్‌స్కీతో పలుమార్లు ఫోన్ లో సంభాషించారంటూ వార్తలొచ్చాయి. ఈ కృషిని నోబెల్ కమిటీ గుర్తించిందని, ఇక ఆయనకు అత్యంత ప్రతిష్ఠాత్మకమైన నోబెల్ శాంతి బహుమతి అందుతుందంటూ అటు సోషల్ మీడియాలో కుప్పలు తెప్పలుగా పోస్టులు కనిపించాయి. వాటన్నింటిపైనా నోబెల్ కమిటీ స్పందించింది. ఆ వార్తలన్నీ నకిలీవని కొట్టిపారేసింది. దీనిపై ఆష్లే టోజే స్వయంగా దీనిపై మాట్లాడారు. తాను చెప్పిందొకటి.. బయట ప్రచారంలోకి వచ్చిందొకటని తేల్చి చెప్పారు. ఈ సంవత్సరం నోబెల్ శాంతి బహుమతి రేసులో ప్రధాని మోదీ పోటీదారుగా ఉన్నారంటూ వచ్చిన వార్తలు ఏమాత్రం వాస్తవం కాదని స్పష్టం చేశారు. ఢిల్లీలో ఓ కార్యక్రమంలో తాను మాట్లాడిన మాటలకు సంబంధించిన ఓ ట్వీట్– తప్పుడు సందేశాన్ని పంపించిందని వ్యాఖ్యానించారు.

తాను నోబెల్ కమిటీ డిప్యూటీ లీడర్ హోదాలో భారత్‌లో పర్యటించట్లేదని గుర్తు చేశారు. ప్రస్తుతం తాను ఇంటర్నేషనల్ పీస్ అండ్ అండర్‌స్టాండింగ్ కమిటీ డైరెక్టర్‌గా మాత్రమే ఇక్కడికి వచ్చానని పేర్కొన్నారు. భారత్ కు ఓ అత్యంత సన్నిహితుడిగా ఉంటోన్నానని చెప్పుకొచ్చారు. అంతే తప్ప– ఈ సంవత్సరం నోబెల్ శాంతి బహుమతి రేసులో ప్రధాని మోదీ గట్టి పోటీదారుగా ఉన్నారని తాను చెప్పానంటూ వచ్చిన వార్తల్లో వాస్తవం లేదని, అది పూర్తిగా ఫేక్ న్యూస్ అని తేల్చి చెప్పారు.యుద్ధాలు చేయడానికి ఇది తగిన సమయం కాదంటూ ప్రధాని మోదీ చేసిన ప్రకటనను ఆయన ఉటంకించారు. ఆ ప్రకటనను తాను స్వాగతిస్తోన్నానని వ్యాఖ్యానించారు. యుద్ధాల ద్వారా కాకుండా చర్చలు, శాంతియుత వాతావరణం మధ్య వివాదాలను పరిష్కరించుకోవాల్సిన అవసరం ఉందనే సంకేతాలను భారత్ పంపించిందని గుర్తు చేశారు. రష్యా–ఉక్రెయిన్ యుద్ధం విషాదకర ఘటనగా అభివర్ణించారు.

# ఇదో పెద్ద స్కామ్

**గ్రూప్-1 పరీక్షలు వెంటనే రద్దు చేయాలి**

**కాంగ్రెస్ ఎమ్మెల్యే జగ్గారెడ్డి డిమాండ్**

**హైదరాబాద్, మార్చి 17 (ప్రజామంటలు):** తెలంగాణలో సంచలనం సృష్టించిన టీఎస్‌పీఎస్సీ ప్రశ్నాపత్రం లీకేజ్ వ్యవహారంపై తాజాగా




కాంగ్రెస్ ఎమ్మెల్యే జగ్గారెడ్డి స్పందించారు. గ్రూప్-1 పరీక్షలను వెంటనే రద్దు చేసి, వీటిని మళ్లీ నిర్వహించాలని సీఎం కేసీఆర్‌ని కోరారు. టీఎస్‌పీఎస్సీలో ఉద్యోగం చేస్తున్న ప్రవీణ్ 'గ్రూప్-1' పేపర్‌ను లీక్ చేసినట్టు నిర్ధారణ అయ్యిందన్నారు. వాళ్లు పేపర్‌ని అమ్ముకొని పెద్ద మొత్తంలో సొమ్ము చేసుకున్నట్లు తెలుస్తోందని, ఇదొక పెద్ద స్కామ్ అని పేర్కొన్నారు. ఎంతోమంది నిరుద్యోగుల, ఉద్యోగుల భవిష్యత్తు దీనిపై ఆధారపడి ఉంటుందని.. అలాంటి టీఎస్‌పీఎస్సీలో పని చేసే ప్రతి ఒక్కరిపై నిఘా పెట్టాల్సిన బాధ్యత ప్రభుత్వానిదేనని తెలిపారు. ఇది తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ఇచ్చిన మొదటి గ్రూప్-1 నోటిఫికేషన్ అని.. దీనికి పబ్లిక్ సర్వీస్ కమిషన్ ఛైర్మన్ జనార్దన్ రెడ్డి పూర్తి బాధ్యత వహించాలని అన్నారు. టీఎస్‌పీఎస్సీపై పూర్తి నమ్మకం పోయే విధంగా వ్యవహరించారని మండిపడ్డారు. కాబట్టి.. ప్రభుత్వం వెంటనే గ్రూప్-1 పరీక్షలు రద్దు చేసి, మరోసారి పరీక్షలకు నోటిఫికేషన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ వ్యవహారంలో సీఎం కేసీఆర్ వెంటనే ఇవ్వాలని కోరుతున్నానని చెప్పారు. కాగా.. రేణుక అనే అమ్మాయి ప్రవీణ్‌తో ఉన్న సాన్నిహిత్యంతో, తన సోదరుడి పరీక్షల కోసం ప్రశ్నాపత్రం ఇవ్వాల్సిం దిగా కోరగా, అతడు నేరుగా ఆమె వాట్సప్ నెంబర్‌కు పంపించడం జరిగింది. పేపర్‌ను సిస్టమ్ నుంచి డౌన్‌లోడ్ చేసేందుకు గాను.. ప్రవీణ్‌కు రాజశేఖర్ అనే వ్యక్తి సహకరించాడని విచారణలో తేలింది. అయితే.. రేణుక సోదరుడు దీనిని ఎక్స్‌క్యాష్ చేసుకోవాలన్న ఉద్దేశంతో, పెద్ద మొత్తంలో డబ్బులు వసూలు చేసి, తన సన్నిహితులకు పేపర్ లీక్ చేయడం జరిగింది. అయితే.. డబ్బులిచ్చే విషయంలో తేడా రావడంతో ఓ యువకుడు ఈ పేపర్ లీకైందన్న విషయాన్ని పోలీసులకు తెలిపాడు. అలా ఈ వ్యవహారం బట్టబయలు అయ్యింది.

# అగ్నిప్రమాదంతో ఘొల్లుమన్న ఓరుగల్లు!!

**వరంగల్, మార్చి17(ప్రజామంటలు):** సికింద్రాబాద్ లోని స్వప్నలోక్ కాంప్లెక్స్ లో చోటు చేసుకున్న అగ్ని ప్రమాద ఘటన తీవ్ర విషాదాన్ని మిగిల్చింది. సికింద్రాబాద్ ప్యారడైజ్ ప్రాంతంలోని బట్టల షాపులతోపాటు, పలు ప్రైవేట్ ఆఫీసులకు నిలయమైన స్వప్నలోక్



కాంప్లెక్స్ నిన్న సాయంత్రం విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా అగ్ని ప్రమాదానికి గురైంది. రంగంలోకి దిగిన అగ్నిమాపక సిబ్బంది మంటలను అదుపు చేయడానికి తీవ్రంగా కష్టపడవలసి వచ్చింది. స్వప్నలోక్ కాంప్లెక్స్‌లో ఏడో అంత స్తులో షార్ట్ సర్క్యూట్ కారణంగా ప్రారంభమైన మంటలు భవనమంతటా వ్యాపించడంతో పాటు, ఐదవ అంతస్తులో పేలుడు సంభవించి మంటలు మరింత తీవ్రం అయ్యాయి. దీంతో అందులో చిక్కుకున్న ఆరుగురు దుర్మరణం పాలయ్యారు. అయితే సికింద్రాబాద్లో చోటుచేసుకున్న ఈ దారుణ ఘటన ఉమ్మడి వరంగల్ జిల్లాలో విషాదాన్ని మిగిల్చింది. ఓరు గల్లు బిడ్డలను ఈ దుర్ఘటన చిదిమేసింది. హైదరాబాద్లో జరిగిన అగ్ని ప్రమాద ఘటనలో మృతి చెందిన వారిలో ఐదుగురు ఉమ్మడి వరంగల్ జిల్లాకు చెందిన వారే కావడంతో జిల్లా ఒక్కసారిగా ఉలిక్కిపడింది. సికింద్రాబాద్ స్వప్నలోక్ కాంప్లెక్స్ అగ్ని ప్రమాద ఘటనలో చనిపోయిన ఐదుగురు యువత కుటుంబాలలో తీవ్ర విషాదం చోటుచేసుకుంది. వరంగల్ జిల్లా నర్సంపేటకు చెందిన ముగ్గురు, మహబూబాబాద్ జిల్లాకు చెందిన ఇద్దరు మృతి స్థానికంగా ఆవేదనకు గురిచేసింది. మహబూ బాబాద్ మండలం సురేష్ నగర్ కు చెందిన 22సంవత్సరాల ప్రమీల, కేసముద్రం మండలం ఇంటికన్నె గ్రామానికి చెందిన 23సంవత్సరాల ప్రశాంత్, వరంగల్ జిల్లా నర్సంపేట మండలం ఖానాపూర్ తండాకు చెందిన 22ఏళ్ల బి శ్రావణి, నర్సంపేట మండలం మగ్గిపల్లికి చెందిన 22ఏళ్ల వెన్నెల, నర్సంపేట కు చెందిన 22ఏళ్ల వి శివ మృతి చెందినట్టు పోలీసులు అధికారికంగా ధ్రువీకరించారు. వీరంతా దట్టమైన పొగ కారణంగా మృతి చెందినట్లుగా వైద్యులు నిర్ధారించారు. పాతికేళ్లలోపు వయసున్న యువతీ యువకులు అందరూ కాల్ సెంటర్ బిఎం 5 లో పనిచేస్తున్న వారిగా గుర్తించారు. ఇదిలా ఉంటే సికింద్రాబాద్ స్వప్నలోక్ కాంప్లెక్స్ లో జరిగిన అగ్ని ప్రమాద ఘటనపై రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు తీవ్ర విచారం వ్యక్తం చేశారు. అగ్ని ప్రమాద ఘటన అత్యంత దురదృష్టకరమని ఆయన అన్నారు. ఆ ఘటనలో మృతి చెందిన వాళ్ళందరికీ మంత్రి నివాళులర్పించారు. వారి కుటుంబాలకు తన ప్రగాఢ సంతాపాన్ని, సానుభూతిని తెలియజేశారు. ఆయా కుటుంబాలను ప్రభుత్వపరంగా ఆదుకుంటామని మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు స్పష్టం చేశారు.

# రాహుల్ గాంధీకి నోటీసులు

**న్యూఢిల్లీ,మార్చి17:** ఢిల్లీ పోలీసులు మరో సంచలనానికి తెర తీశారు. అఖిల భారత కాంగ్రెస్ కమిటీ మాజీ అధినేత, వాయనాడ్ లోక్ సభ సభ్యుడు రాహుల్ గాంధీకి తాజాగా నోటీసులు పంపించారు. పలు కీలక అంశాలను అందులో పొందుపరిచారు. వాటికి సమాధానాలను ఇవ్వాలని, సమగ్ర వివరాలను అందజేయాలనీ ఆదేశించారు. దీనిపై కాంగ్రెస్ పార్టీ అభ్యంతరాను వ్యక్తం చేస్తోంది. మరోసారి రాజకీయ కక్షసాధింపు చర్యలకు పాల్పడుతున్నారంటూ ఆరోపిస్తోంది. లైంగిక వేధింపులకు పాల్పడిన వారి వివరాలను తమకు అందజేయాలంటూ ఢిల్లీ పోలీసులు- రాహుల్ గాంధీకి పంపించిన ఈ నోటీసుల్లో పొందుపర్చడం ప్రాధాన్యతను సంతరించుకుంది. భారతీయ జనతా పార్టీ పరిపాలనలో పలువురు మహిళలు లైంగిక వేధింపులకు గురవుతున్నారని, బాధితులు తనను కలుసుకుని- భద్రత కల్పించేలా కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడిని తీసుకుని రావాలని కోరారంటూ ఇదివరకు రాహుల్ గాంధీ వ్యాఖ్యానించిన విషయం తెలిసిందే.(భారత్ జోడో యాత్ర సందర్భంగా జమ్మూ కాశ్మీర్ శ్రీనగర్ లో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో రాహుల్ గాంధీ ఈ వ్యాఖ్యలు చేశారు ఈ విషయాన్ని పోలీసులకు ఎందుకు తెలియజేయలేదంటూ తాను ప్రశ్నించగా- అందుకు ఆమె నిరాకరించారని చెప్పారు. పోలీసులను పిలవొద్దని విజ్ఞప్తి చేశారని పేర్కొన్నారు.

# అకాలవర్షం.. అపారనష్టం



**మొదటిపేజీతరువాయి..**

యార్డుల్లో అమ్మకానికి తెచ్చిన వేరుశనగ, కల్లాల్లో మిర్చి పంటల అకాల వర్షాలకు తడిసి తీవ్ర నష్టం వాటిల్లిందని రైతులు వాపోతున్నారు. ఇలా పంటలు తడవడం వల్ల రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మార్కెట్ యార్డుల్లో పంటలు తడిస్తే ఎవరు కొనుగోలు చేస్తారని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇంకా రెండు రోజుల పాటు వానలు పడుతున్న నేపథ్యంలో రైతులు తీవ్ర ఆందోళనలో వున్నారు. జగిత్యాల జిల్లా కేంద్రంలో కొత్త బస్టాండ్ చౌరస్తా, ధరూర్ క్యాంప్, విద్యానగర్, ఉస్మాన్ పుర,ప్రాంతాల్లో వర్షం కురిసింది. రాయికల్ , సారంగాపూర్ , బీర్పూర్ పలు మండలాల్లో ఉరుములు మెరుపులతో తేలికపాటి నుంచి మోస్తారు వర్షాలు కురుస్తున్నాయి. అలాగే కొడిమ్యల మండల కేంద్రంలో భారీ వర్షం కురిసింది. సంగారెడ్డి జిల్లాలో ఈదురు గాలులు



బలంగా వీస్తున్నాయి. మునిపల్లిలో మామిడి రాలిపోయింది. న్యాల్ కల్ లో వడగండ్లకి పుచ్చకాయ పంట ధ్వంసం అయ్యింది. మళ్ళీ వర్షం వస్తుండటంతో అన్నదాతలు ఆందోళనలో వ్యక్తం చేస్తున్నారు. ఈదురు గాలులు బలంగా వీస్తున్నాయి. పలు చోట్ల ఉరుములు మెరుపులతో కూడిన మోస్తరు వర్షం కురిసింది. వానలకు పలు గ్రామాల్లో విద్యుత్ కి అంతరాయం ఏర్పడింది. దీంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మహబూబ్ నగర్ ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఉరుములతో కూడిన భారీ వర్షం కురిసింది. వేర్వేరు చోట్ల పిడుగుపాటుకు ముగ్గురు మృతి చెందారు. ఐజ, మానవపాడు మండలాల్లో కల్లాల లోని మిర్చి తడిసి ముద్దైంది.దీంతో రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇక గద్వాల మార్కెట్ యార్డ్ లో వర్షపు నీటికి అమ్మకానికి తెచ్చిన వేరుశనగ కొట్టుకుపోవడంతో రైతన్నలు లబోదిబో మంటున్నారు. ఉమ్మడి మెదక్ జిల్లాలో వాన ముసురుకుంది. చాలా చోట్ల ఉదయం నుంచి చిరుజల్లులు కురుస్తున్నాయి. నిన్నటి వడగళ్ల వానతో చాలా చోట్ల పంటలు పాడై పోయాయి. దీంతో అన్నదాతలు కన్నీరు పెట్టుకున్నారు. అప్పులు చేసి పంటలు వేశామని ఇప్పుడు అకాల వర్షాలకు పంటలు దబ్బుతిని, నీట మునిగాయంటూ.. వాపోతున్నారు. నిజామాబాద్ జిల్లాలో అకాల వర్షాలతో వ్యవసాయ మార్కెట్ యార్డులో పసుపు బస్తాలు తడిసి ముద్దయ్యాయి. దీంతో.. నేడు మార్కెట్ యార్డుకు సెలవు ప్రకటించింది. జిల్లాలోని ఆర్మూర్,బాల్కొండ మెండోరా,వేల్పూర్ ముప్కాల్, మండలాల్లో మొక్క జొన్న తడిసి పోయింది. వర్ష సూచనతో పసుపు కొనుగోళ్లు నిలిపి వేశారు అధికారులు. దీంతో.. వరుస సెలవులతో రైతుల ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కరీంనగర్ జిల్లా గన్నేరువరం మండలంలో అకాల వర్షాలకు వరి, మొక్కజొన్న పంటలు అక్కడక్కడ దెబ్బతిన్నాయి. దురుగాలులతో ట్రాక్టర్ల పై విరిగిపడ్డ చెట్లు రెండు ట్రాక్టర్ల ఇంజన్లు ధ్వంసమయ్యాయి. మండలంలోని మాదాపూర్ గ్రామంలో అకాల వర్షానికి మొక్కజొన్న పంట నెలకొరిగింది దీంతో రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

# బీఆర్ఎస్ పార్టీని తరిమికొట్టే రోజులు దగ్గరపడ్డాయి

**జేపీ జాతీయ ఉపాధ్యక్షురాలు డీకే అరుణ**

**హైదరాబాద్, మార్చి17(ప్రజామంటలు):** బీఆర్ఎస్ పార్టీని తెలంగాణ నుంచి తరిమికొట్టే రోజులు దగ్గరపడ్డాయని బీజేపీ జాతీయ ఉపాధ్యక్షురాలు డీకే అరుణ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. గన్‌పార్క్ వద్ద శాంతియుతంగా నిరసన తెలుపుతున్న బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్, ఎమ్మెల్యే ఈటెల రాజేందర్‌ను అరెస్ట్ చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నానని అన్నారు. ఈ రాష్ట్రంలో శాంతియుతంగా నిరసన తెలిపే హక్కు కూడా లేదా? అని ప్రశ్నించారు. తమ నాయకులతో పోలీసులు వ్యవహరించిన తీరు దౌర్భాగ్యమని మండిపడ్డారు. మహిళా నాయకులతో పోలీసులు దురుసుగా ప్రవర్తించారని, వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. తమ సహనాన్ని చేతగానితనంగా అనుకోవద్దని హెచ్చరించారు. మేము నిరసన తెలపొద్దు కానీ.. మీరు, మీ పార్టీ నాయకులు మాత్రం తెలంగాణలో, దేశ రాజధాని ఢిల్లీలో ఎక్కడైనా ధర్నాలు చేసుకోవచ్చా? అని నిలదీశారు. కాగా.. టీఎస్‌పీఎస్సీ ప్రశ్నాపత్రం లీకేజ్ వ్యవహారంపై బండి సంజయ్ గన్‌పార్క్ వద్ద నిరసన దీక్ష చేపట్టారు. ఈ దీక్షలో ఈటల కూడా పాల్గొన్నారు. ఈ లీకేజ్‌పై వాస్తవాలు తెలుసుకునేందుకు టీఎస్‌పీఎస్సీ కార్యాలయానికి వెళ్తున్నట్టు బండి సంజయ్ ప్రకటించడంతో.. పోలీసులు గన్ పార్క్‌ను చుట్టుముట్టారు. అలాగే.. ఈటల రాజేందర్ మాట్లాడుతుండగానే మైక్ కట్ చేశారు. టీఎస్‌పీఎస్సీ కార్యాలయం వైపు వెళ్లకుండా బండి సంజయ్, ఈటలను అడ్డుకున్నారు. దీంతో.. అక్కడ ఉద్రిక్త వాతావరణం నెలకొంది. ఆ ఇద్దరికి రక్షణగా కార్యకర్తలు, మహిళలు అక్కడికి



చేరుకున్నారు.

ఈ క్రమంలో పోలీసులు, కార్యకర్తల మధ్య తీవ్ర స్థాయిలో పెనుగులాట చోటు చేసుకుంది. గందరగోళ వాతావరణం నెలకొన్న నేపథ్యంలో.. బండి సంజయ్, ఈటలను పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ అరెస్ట్‌ని ఖండిస్తూ బీజేపీ మండిపడుతోంది. ఈ నేపథ్యంలోనే డీకే అరుణ పై విధంగా ఆగ్రహం వ్యక్తం చేశారు.

# మళ్లీ పెరుగుతున్న కరోనా కేసులు

**తెలంగాణ సహా 6 రాష్ట్రాలకు కేంద్రం లేఖ**

**న్యూఢిల్లీ,మార్చి17(ప్రజామంటలు):** కరోనా పాజిటివ్ కేసులు మళ్లీ పెరుగుతున్న వేళ తెలంగాణ సహా ఆరు రాష్ట్రాలను కేంద్ర ప్రభుత్వం హెచ్చరించింది. ఈ జాబితాలో తెలంగాణ పొరుగునున్న మహారాష్ట్ర, కర్ణాటకతోపాటు తమిళనాడు, కేరళ, గుజరాత్ ఉన్నాయి. ఈ మేరకు ఆయా రాష్ట్రాల ఆరోగ్య శాఖ అధికారులకు కేంద్ర ఆరోగ్య శాఖ కార్యదర్శి రాజేశ్ భూషణ్ గురువారం లేఖలు రాశారు. తెలంగాణ వ్యాప్తంగా ఈ నెల 8వ తేదీ వరకు 132 కేసులు నమోదు కాగా, మార్చి 15వ తేదీ నాటికి వాటి సంఖ్య 267కి పెరిగినట్టు రాష్ట్ర వైద్య, ఆరోగ్యశాఖ కార్యదర్శి ఎస్ఏఎం రిజ్వీకి రాసిన లేఖలో ఆయన పేర్కొన్నారు. ఈ నెల రెండో వారంలో పాజిటివిటీ రేటు 0.31 శాతానికి చేరిందని వెల్లడించారు. ఈ నేపథ్యంలో కొవిడ్ వైరస్ వ్యాప్తి నియంత్రణకు తగిన చర్యలు తీసుకోవాలని తెలంగాణ ఆరోగ్య శాఖను ఆదేశించారు. ఈ నెల 8 నుంచి 15వ తేదీ మధ్యలో దేశవ్యాప్తంగా 2,082 నుంచి 3,254కి కేసులు పెరిగాయని తెలిపారు. మహారాష్ట్ర, గుజరాత్, తమిళనాడు, కేరళ, కర్ణాటక రాష్ట్రాలను కూడా కేంద్రం ఇదే విధంగా అప్రమత్తం చేసింది. వైరస్ కట్టడికి చర్యలు తీసుకోవాలని సూచించిన రాజేష్ భూషణ్.. అకస్మాత్తుగా కేసులు ఎందుకు పెరుగుతున్నాయో దృష్టిసారించాలని పేర్కొన్నారు. అంతేకాకుండా టెస్ట్, ట్రాక్, ట్రీట్, వ్యాక్సినేషన్ విధానాన్ని కచ్చితంగా అమలుచేయాలని స్పష్టంచేశరు. ఇన్ఫ్లుయెంజా, తీవ్ర శ్వాసకోశ సంబంధ సమస్యలు ఎదుర్కొంటున్న వారిపై దృష్టి సారించి, పర్యవేక్షించాలని దిశానిర్దేశం చేశారు. వైరస్ను ప్రాథమిక స్థాయిలోనే అదుపు చేసేందుకు ప్రత్యేక నిఘా ఉంచాలని.. అంతర్జాతీయ ప్రయాణికులు, గుర్తించిన ఆస్పత్రులు, స్థానిక క్లస్టర్లలో నమోదైన కేసులకు సంబంధించిన నమూనాలను జన్యు విశ్లేషణకు పంపాలని ఆదేశించారు. అర్హులైన వారందరూ బూస్టర్ డోస్ తీసుకునేలా చర్యలు చేపట్టాలని సూచించారు. తెలంగాణలో గురువారం ఒక్కరోజే కొత్తగా 27 పాజిటివ్ కేసులు నమోదయ్యాయి. ఇందులో అత్యధికంగా హైదరాబాద్లో 12 కేసులు నమోదు కాగా, సంగారెడ్డి జిల్లాలో రెండు, మిగిలిన 13 కేసులు 13 జిల్లాల్లో నమోదయ్యాయి. ప్రస్తుతం రాష్ట్రంలో 281 యాక్టివ్ కేసులు ఉన్నాయి. ఈ నెల 10 నుంచి 16వ తేదీ మధ్య హైదరాబాద్లో అత్యధిక కేసులు నమోదయ్యాయి. మరోవైపు.. గత ఏడాది నవంబరు 12వ తేదీన దేశవ్యాప్తంగా 734 కేసులు నమోదుకాగా.. నాలుగు నెలల విరామం తర్వాత మళ్లీ గురువారం కొత్తగా నమోదైన కేసుల సంఖ్య 700 దాటింది. ఈ క్రమంలోనే కేంద్ర ప్రభుత్వం అప్రమత్తమై... ఎక్కువ కేసులు నమోదవుతున్న రాష్ట్రాలను హెచ్చరించింది.

దేశంలో తొలి కరోనా కేసు గుర్తించి మూడేళ్లు దాటింది. మహమ్మారి తగ్గుముఖం పట్టి సాధారణ వాతావరణం నెలకొందని భావిస్తున్న తరుణంలో కొత్త వేరియంట్ తో పాటు ఇన్ఫ్లుయెంజా కేసులు దడ పుట్టిస్తున్నాయి. భారత్లో తాజాగా కరోనా కొత్త వేరియంట్ XBB 1.16 వెలుగుచూడటం కలవరపాటుకు గురి చేస్తోంది.అత్యంత వేగంగా వ్యాపించే ఈ ఎక్స్బీబీ రకం వేరియంట్ను ఇప్పటికే చాలా దేశాల్లో గుర్తించారు. అయితే రాబోయే రోజుల్లో కరోనా కేసుల పెరుగుదలకు ఈ వేరియంటే కారణం కావచ్చని నిపుణులు అభిప్రాయపడుతున్నారు.

# నిజామాబాద్ జిల్లాలో ర్యాగింగ్ కలకలం

**సీనియర్స్ ఈవ్‌టీజింగ్ చేస్తున్నారంటున్న విద్యార్థులు ఫిర్యాదుధ**

**నిజామాబాద్,మార్చి17(ప్రజామంటలు):** నిజామాబాద్ జిల్లా ర్యాగింగ్ రక్కసి జడలు విచ్చుకుంది. డిచ్ పల్లి మండలం బర్దిపూర్ శివారులోని తిరుమల ఇన్ స్టిట్యూట్ అఫ్ డెంటల్ సైనెన్స్ కాలేజీ లో ర్యాగింగ్




కలకలం రేపుతోంది. సీనియర్స్ చేస్తున్న ర్యాగింపై గతంలో ఫిర్యాదు చేసిన యాజమాన్యం ఏమాత్రం పట్టించుకోవడంలేదని వాపోతున్నారు విద్యార్థులు. అయితే కాలేజ్‌లో ర్యాగింగ్ జరగలేదంటుంది కాలేజ్ యాజమాన్యం.. ఇద్దరు విద్యార్థుల మధ్య గొడవను ర్యాగింగ్‌గా చిత్రీకరించే ప్రయత్నం చేస్తున్నారని కరెస్పాండెంట్ పద్మావతి, వైస్ ప్రిన్సిపాల్ మహేష్ ఆరోపిస్తున్నారు. కాగా.. బీ ఫార్మసీ సెకండియర్ చదువుతున్న తమను సీనియర్స్ ర్యాగింగ్ పేరిట వేధిస్తున్నారని కాలేజీలో అమ్మాయిలు ఆందోళనకు దిగారు. కాలేజీకి సంబంధంలేని వాళ్లు కూడా క్యాంపస్ లోకి వస్తున్నారన్నారు. మేనేజ్ మెంట్ కి ఎన్నిసార్లు చెప్పినా చర్యలు తీసుకోవడం లేదని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కొంతమంది తల్లిదండ్రులకు విషయం తెలియడంతో అక్కడికి వచ్చి నిరసన తెలిపారు. పోలీసులు వచ్చి స్టూడెంట్స్ తో పాటు వారి తల్లిదండ్రులకు నచ్చజెప్పి పంపించారు. ర్యాగింగ్ చేస్తున్న నలుగురు స్టూడెంట్స్‌లను అదుపులోకి తీసుకున్నారు. గొడవలకు కారణమైన వారిపై చర్యలు తీసుకుంటామని కరస్పాండెంట్ పద్మ తెలిపారు.అయితే.. పోలీసుల తీరుపై విద్యార్థినుల ఆగ్రహం వ్యక్తం చేశారు. తిరుమల విద్యాసంస్థలో ర్యాగింగ్ చేసిన స్టూడెంట్స్ ను అదుపు తీసుకుని వదిలేయడం పట్ల విద్యార్థులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. ఫార్మసీ కళాశాలలో జరిగింది ర్యాగింగ్ కాదు, గొడవ అంటూ పోలీసులు చెబుతున్నారని విద్యార్థినులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. జూనియర్ విద్యార్థినిలు సీనియర్లపై చెప్పులు, నీళ్ల బాటిళు విసిరి ఆగ్రహం వ్యక్తం చేశారని పోలీసులు తెలిపారు. అయితే సీనియర్లు ర్యాగింగ్ చేస్తున్నారని తెలిపిన పోలీసులు మాత్రం వారిని వదిలిపెట్టడం ఏంటని విద్యార్థినులు ప్రశ్నిస్తున్నారు.

# సచ్చినోళ్ళకు సంతాపం.. బతికి ఉన్నోళ్లకు పరిహారం

**ప్రభుత్వం తీరుపై బండి సంజయ్ మండిపాటు**

**హైదరాబాద్,మార్చి17:** సచ్చినోళ్ళకు సంతాపం.. బతికిఉన్నోళ్లకు పరిహారం అన్నట్లున్నది రాష్ట్ర ప్రభుత్వం తీరు అని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ అన్నారు. సికింద్రాబాద్‌లో అగ్నిప్రమాదం జరిగిన స్వప్నలోక్ కాంప్లెక్స్‌ను బండి సంజయ్ సందర్శించి పరిశీలించారు. సంఘటన జరిగినప్పుడు ప్రభుత్వం తూతూ మంత్రంగా చర్యలు తీసుకుంటుందని.. ఇలాంటి దుర్ఘటన జరిగి ఎంతమంది చనిపోతు న్నప్పటికీ కేటీఆర్, కేసీఆర్ స్పందించక పోవడం దారుణమన్నారు బండి సంజయ్.

లిక్కర్ కేసులో కవిత ఇరుకుంటే రాష్ట్రమంత్రి వర్గమంతా అక్కడికి వెళ్ళింది..కానీ ఈ ఘటనపై స్పందించరని మండిపడ్డారు. పూర్తిగా విచారణ జరిపి మళ్ళీ ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని బండి సంజయ్ డిమాండ్ చేశారు. గతంలో జరిగిన అగ్నిప్రమాద ఘటనలతో రాష్ట్ర ప్రభుత్వం ఏమి చర్యలు తీసుకుందని బండి సంజయ్ ప్రశ్నించారు. అధికార యంత్రాంగం అంతా ఏమి చేస్తుందని నిదీశారు. దుర్ఘటన జరిగిన వెంటనే తూతూమంత్రాంగా నష్టపరిహారం ప్రకటించి చేయి దులుపు కుంటుంది రాష్ట్ర ప్రభుత్వమని వ్యాఖ్యానించారు.. టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికలలో ప్రజలు బీఆర్ఎస్ పార్టీకి ప్రజలు తగిన గుణపాఠం చెప్పారని బండి సంజయ్ పేర్కొన్నారు.

# పేపర్ లీకేజీ కేసులో దర్యాప్తు ముమ్మరం

**దర్యాప్తులో రాజకీయ నాయకుల ఫోటోలు లభ్యం**

**కీలక విషయాలను వెల్లడించిన సిట్**

**హైదరాబాద్, మార్చి17 (ప్రజామంటలు):** టీఎస్‌పీఎస్సీ పేపర్ లీకేజీ కేసులో దర్యాప్తు ముమ్మరం చేసింది. దర్యాప్తులో కొందరు రాజకీయ నాయకుల ఫోటోలు లభ్యమయ్యాయని అన్నారు సిట్ దర్యాప్తు అధికారి వెంకటేశ్వర్లు.. రాజకీయ నేతల పాత్రపై దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు. ఈ కేసులో రాజకీయ నాయకుడైన రాజశేఖర్ రెడ్డి పాత్ర కీలకంగా మారిందన్నారు. రాజశేఖర్ రెడ్డి, ప్రవీణ్ కలిసి లక్ష్మీని ట్రాప్ చేశారని సిట్ అధికారి చెప్పడం విశేషం. లక్ష్మీ దగ్గర పాస్‌వర్డ్, ఐడీలను దొంగలించారని.. మొత్తం ఐదు పేపర్లను కాపీ చేసుకున్నట్లు సమాచారం. ఏయే పేపర్లు లీక్ అయ్యాయి అనే దానిపై దర్యాప్తు చేస్తున్నామన్నారు. ఏఈ పరీక్ష పేపర్‌ను రేణుకకు అమ్మింది ప్రవీణ్ అని తెలిపారు. గ్రూప్ 1 పరీక్ష పేపర్‌పై దర్యాప్తు చేస్తున్నామని.. ప్రవీణ్ రాసిన పరీక్షలో అధిక మార్కులు రావడంపై దర్యాపు సాగుతుందన్నారు.ప్రవీణ్ ఎవరెవరికి పేపర్ ఇచ్చారన్నదానిపై విచారణ చేస్తున్నామన్నారు. ప్రవీణ్, రాజశేఖర్, మరికొందరి ఫోన్లను ఫోరెన్సిక్ ల్యాబ్‌కు పంపించామన్నారు.




ఫోరెన్సిక్ నివేదిక ఆధారంగా చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు సిట్ అధికారి వెంకటేశ్వర్లు. ఇదిలావుంటే, మంత్రి కేటీఆర్ నిన్న కొన్ని ఆరోపణలు చేశారు. టీఎస్‌పీఎస్‌లో ఔట్‌సోర్సింగ్ ఉద్యోగిగా పనిచేస్తున్న రాజశేఖర్ రెడ్డి బీజేపీ సపోర్టర్‌గా బీఆర్ఎస్ నేతలు ఆరోపిస్తున్నారు. వోట్ ఫర్ బీజేపీ అంటూ అతను గతంలో చేసిన సోషల్ మీడియా పోస్టులను బయటకు తీసుకొస్తున్నారు. పలువురు బీజేపీ నేతలతో రాజశేఖర్ రెడ్డి దిగిన ఫొటోలను కూడా.. బయటపెడుతున్నారు. ప్రభుత్వాన్ని బద్నాం చేయాలనే కుట్రతోనే బీజేపీ నేతలు ఇదంతా చేస్తున్నట్టు అనుమానం కలుగుతోందని ఆరోపిస్తున్నారు మంత్రి కేటీఆర్.

# గీత కార్మిక వృత్తి ప్రమాదకరం, ప్రభుత్వమే ఆదుకోవాలి

**ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి**

**జగిత్యాల మార్చ్ 17(ప్రజా మంటలు):** చెట్టు పై నుండి పడి తీవ్రంగా గాయపడిన గీతా కార్మికుడు తిరుమల శ్రీనివాస్ ను ప్రభుత్వం ఆదుకోవాలని పట్టభద్రుల



ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్ రెడ్డి అన్నారు. సారంగపూర్ మండలం పోచంపేట్ గ్రామానికి చెందిన గీతాకార్మికుడు శ్రీనివాస్ ఇటీవల కల్లు గీసేందుకు చెట్టు ఎక్కి, జారీ పడి తీవ్రంగా గాయ పడ్డాడు. తీవ్రంగా గాయపడిన శ్రీనివాస్ మంచానికే పరిమితం కావడంతో శ్రీనివాస్ కుటుంబాన్ని ప్రభుత్వం ఆర్థికంగా ఆదుకోవాలని జీవన్ రెడ్డి కోరారు. వారి వెంట బేతి శంకర్, ఆకు రాజీరెడ్డి, తిరుపతి తదితరులు ఉన్నారు.

## పదవ తరగతి పరీక్షలకు పకడ్బందీ ఏర్పాట్లు

**జనగామ మార్చి 17 (ప్రజామంటలు):** ఏప్రిల్ 3 నుండి 13 వరకు జరగబోయే పదవ తరగతి వార్షిక పరీక్షలకు జనగామ జిల్లా నుండి 6748 విద్యార్థులు 42 పరీక్షా కేంద్రాలలో రాస్తున్నారు. ఈ పరీక్షా కేంద్రాల చీఫ్ సూపరింటెండెంట్ లకు, డిపార్ట్మెంటల్ ఆఫీసర్లకు, కస్టోడియన్లకు, కస్టోడియన్లకు, నోడల్ ఆఫీసర్లకు మండల విద్యాశాఖ అధికారులకు ఒక్క రోజు అవగాహన సమావేశం జిల్లా కలెక్టర్ సిహెచ్.



శివలింగయ్య, అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్ తో కలిసి శుక్రవారం, కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలులో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... జిల్లా కలెక్టర్ సిహెచ్ శివలింగయ్య ఎస్ఎస్సి పరీక్షా కేంద్రాలలో విద్యార్థులకు అన్ని వసతులు సమకూర్చవలసిందిగా పరీక్షలు నిర్వహణకు తీసుకొనవలసిన జాగ్రత్తలు, పాటించవలసిన నియమ నిబంధనలను వివరించారు. పరీక్షలు సజావుగా నిర్వహించేందుకు చీఫ్ సూపర్డెంట్లు పూర్తి బాధ్యత వహించాల్సిందిగా జిల్లా కలెక్టర్ సూచించారు. పరీక్ష జరుగు కేంద్రాలలో 144 సెక్షన్ విధించి, త్రాగునీరు, మరుగుదొడ్లు, విద్యుత్ అంతరాయం లేకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి కె. రాము, బి. అర్జున్ కుమార్, మండల నోడల్ అధికారులు, అన్ని పరీక్ష కేంద్రాల చీఫ్ సూపర్డెంట్లు, డిపార్ట్మెంట్ ఆఫీసర్లు పాల్గొన్నారు.

## జనగామ ఎస్.ఐ. బదలీ, సత్కరించిన కాంగ్రెస్ నాయకులు

**జనగామ మార్చి 17 (ప్రజామంటలు):** ఎస్.ఐ. జీనత్ బదలీపై వెళుతున్న సందర్భంగా శాలువతో సత్కరించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు. జనగామ



నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ చెంచారపు శ్రీనివాస్ రెడ్డి జనగామ పట్టణ అధ్యక్షుడు ధర్మ పురి శ్రీనివాస్, జక్కుల వేణుమాధవ్, జనగామ పట్టణ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు యండి మాజిద్ జనగామ నియోజకవర్గ సోషల్ మీడియా కన్వీనర్ పిట్టల సతీష్, బండారు శ్రీనివాస్, వేముల మల్లేశ్ దేవర సత్తయ్య, యూత్ కాంగ్రెస్ నాయకులు సౌద మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## 35వ రోజుకు చేరిన రిలే నిరాహార దీక్షలు

**జనగామ మార్చి 17 (ప్రజామంటలు):** జనగామ పట్టణంలోని ఇందిరమ్మ 3దవ విడత లబ్ధిదారులు గత 35 రోజులుగా రిలే నిరాహార దీక్షలు చేస్తున్నారు. పట్టాలు ఇవ్వాలని 3దవ విడత ఇందిరమ్మ కాలనీ కమిటీ సభ్యులు కందుకూరి కస్తూరి



డిమాండ్ చేశారు. శుక్రవారం చిట్యాల ఐలమ్మ నగర్ డబల్ బెడ్రూమ్ ల వద్ద మూడో విడత ఇందిరమ్మ లబ్ధిదారుల రిలే నిరాహార దీక్షలు 35వ రోజు దీక్షలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎర్ర రజిత, మనీ, బాలమని, సుజాత, బాబురావు, కమల, శాంత, లక్ష్మి, మంజుల, రేణుక, లక్ష్మి, యాదమ్మ తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ అధికారుల నిర్లక్ష్యానికి నిండు ప్రాణం బలి

- పార్కు వాకింగ్ ట్రాకింగ్ పై తెగిపడిన కరెంట్ హైటెన్షన్ వైరు
- పద్మారావునగర్ లో విషాద ఘటన

**సికింద్రాబాద్ మార్చి 17 (ప్రజామంటలు):** పద్మారావునగర్ పార్కులో విషాదం చోటు చేసుకొంది. శుక్రవారం ఉదయం 6 గంటలకు వాకింగ్ కోసం పార్కుకు వచ్చిన పార్శీగుట్ట బాపూజీ నగర్ కు చెందిన వాకర్ ప్రదీప్ (40) కరెంట్ షాకుతో దుర్మరణం పాలయ్యాడు. వివరాలు ఇవి..ఎప్పటిలాగే ప్రదీప్ శుక్రవారం ఉదయం పార్కులోనికి నడుచుకుంటూ వెళుతుండగా వాకింగ్ ట్రాక్ పై పడి ఉన్న 11 కె.వి కరెంట్ హైటెన్షన్ వైర్ కాలికి తగలడంతో షాకు తగిలి అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. గురువారం రాత్రి నుంచి కురిసిన వర్షానికి పార్కులోని కరెంట్ వైర్ తెగి కిందపడినట్లు సమాచారం. పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని డెడ్బాడీని గాంధీ మార్చురీకి తరలించారు. మృతుడి కుటుంబసభ్యులు పార్కు వద్దకు చేరుకొని కన్నీరు మున్నీరయ్యారు. ప్రదీప్ కు భార్య లక్ష్మీ, ఇద్దరు సంతానం ఉన్నారు. కుమారుడు ఇంటర్ ఫస్ట్ ఇయర్, కూతురు 9 వతరగతి చదువుతున్నారు.

**విద్యుత్ శాఖాధికారుల నిర్లక్ష్యం ఇది...**
**మాజీ మంత్రి, బీజేపీ నేత మర్రి శశిధర్ రెడ్డి**

కేవలం ఒక రాత్రి వర్షానికే హైటెన్షన్ కరెంట్ వైర్ తెగి కిందపడటం ఏమిటనీ, కరెంట్ ఎర్తింగ్ కాగానే ట్రిప్పు అయి, కరెంట్ సరఫరా నిలిచిపోవాలని, ఇదంతా సంబంధిత కరెంట్ అధికారులు, సిబ్బంది నిర్లక్ష్యమే కారణమని మాజీ మంత్రి, బీజేపీ నాయకులు మర్రి శశిధర్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. మృతుడు ప్రదీప్ ఫ్యామిలీ మెంబర్స్ తో కలసి బీజేపీ నాయకులు పద్మారావునగర్ పార్కు ఎదురుగా మెయిన్



రోడ్డుపై బైఠాయించి, ధర్నా నిర్వహించారు. మృతుడి ఫ్యామిలీకి రూ. 25 లక్షల ఎక్స్రేషియా, కుటుంబ సభ్యుల్లో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని డిమాండ్ చేశారు. మర్రి శశిధర్ రెడ్డి విద్యుత్ శాఖ సీఎండీ కి ఫోన్ చేసి పరిస్థితిని వివరించారు. నష్టపరిహారంతో పాటు కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని, పార్కులో ఉన్న మిగిలిన కరెంట్ తీగలను తొలగించాలని కోరారు. స్పందించిన కరెంట్ డీఈ శ్రీధర్ పార్కు వద్దకు వచ్చి దహన సంస్కారాలకు తక్షణ సాయం రూ 25 వేలు, ఫ్యామిలీలో ఒకరికి విద్యుత్ శాఖలో ఒకరికి ఉద్యోగం ఇస్తామని హామినివ్వడంతో ఆందోళన విరమించారు. ధర్నా కార్యక్రమంలో జిల్లా బీజేపీ ప్రెసిడెంట్ శ్యాంసుందర్, కార్పొరేటర్లు కె. సరళ, సుప్రియా నవీన్ గౌడ్, నాయకులు బండపల్లి సతీష్ కుమార్, గుంటి సత్యనారాయణ, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.



**ప్రభుత్వ సాయం రూ 5లక్షలు**
**మంత్రి తలసాని**

ప్రదీప్ కుటుంబసభ్యులను మంత్రి తలసాని శ్రీనివాసయాదవ్ గాంధీ ఆసుపత్రిలో మార్చురీ వద్ద పరామర్శించారు. అధికారులతో మాట్లాడి రూ 5లక్షల సాయం, అలాగే ఆపద్బాంధు కింద రూ 50 వేలు, ఇస్తామని హామినిచ్చారు. తక్షణ సాయం కింద రూ 10 వేలు అందచేశారు. ప్రమాదంపై విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకుంటామన్నారు.

## ఉద్యోగ్య నియామకాల నోటిఫికేషన్లు రద్దు చేసి విచారణ జరిపించాలి

**జనగామ మార్చి 17 (ప్రజామంటలు):** బహుజన సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ కేంద్రంలో టిఎస్ పిఎస్సి చైర్మన్ జనార్ధన్ రెడ్డి పదవి కాలంలో వచ్చిన ఉద్యోగ్య నియామకాల నోటిఫికేషన్లు రద్దు చేసి విచారణ జరిపించాలని డిమాండ్ చేసింది. బహుజన సమాజ్ పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ఆర్.ఎస్ ప్రవీణ్ కుమార్ టిఎస్ పిఎస్సి అసిస్టెంట్ ఇంజనీర్లు నోటిఫికేషన్ల నియామకంలో జరిగిన పేపర్ లికెజ్ అంశాలపై ఈనెల 15వ తేదీన ప్రెస్ మీట్ నిర్వహించిన 48 గంటల్లో టిఎస్ పిఎస్సి చైర్మన్ జనార్ధన్ రెడ్డి పదవీకాలంలో వచ్చిన అన్ని నోటిఫికేషన్ లపై సిబి,సిబిఐ విచారణ జరిపించి లీకైన పరీక్షలను రద్దు చేయాలని లేని పక్షంలో హైదరాబాద్ నడిబొడ్డున "ఆమరణ నిరాహార దీక్ష" చేపడుతానని పిలుపునిచ్చి శుక్రవారం బహుజన సమాజ్ పార్టీ రాష్ట్ర కార్యాలయం హైదరాబాద్ లో శాంతియుతంగా చేపట్టిన "ఆమరణ నిరాహార దీక్ష"ను తెలంగాణ ప్రభుత్వం భగ్నం చేయడానికి బహుజన సమాజ్ పార్టీ-స్టేషన్ ఘన్పూర్ నియోజకవర్గ కమిటీ తీవ్రంగా ఖండించింది. భయపడి రద్దు చేయడం గ్రూప్1 బహుజన సమాజ్ పార్టీ విజయంగా ప్రకటిస్తున్నామని ప్రకటించారు. ఈ కార్యక్రమం బహుజన్ సమాజ్ పార్టీ స్టేషన్ ఘన్పూర్ నియోజకవర్గం ఉపాధ్యక్షులు మేకినపల్లి చక్రపాణి అధ్యక్షత వహించగా ముఖ్యఅతిథిగా జిల్లా అధ్యక్షులు తాళ్లపల్లి వెంకట స్వామి మాట్లాడుతూ టిఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పడి ఈ తొమ్మిది ఏళ్ల పాలనలో ఇలాంటి ఉద్యోగ నియామకాలు వేయకుండా ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ లైన బహుజన నిరుద్యోగ సమాజానికి తీవ్ర నష్టం చేసింది నిరుద్యోగులకు చైతన్యం రాకుండా రాష్ట్రంలో ఉన్న 13వేల గ్రామాలలో 3000 వైన్ షాపులు 60 వేల బెల్ట్ షాపులు ఓపెన్ చేయించి తెలంగాణ యువత జీవితాలను



బుగ్గిపాలు చేసిందన్నారు. ఈ రాష్ట్రంలో లిక్కర్ ఏరులై పారిస్తూ లిక్కర్ స్కామ్ లో ఇరికిన తన బిడ్డకు సెక్యూరిటీగా ప్రభుత్వంలో ఉన్న మంత్రులు ప్రజాప్రతినిధులు వంత పాడడం,పరీక్ష పత్రాల లీకేజీలతో 30 లక్షల నిరుద్యోగుల జీవితాలు నాశనం అయితే ఈ ప్రభుత్వం, ఈ ప్రభుత్వంలో ఉన్న బాధ్యులు మాట్లాడకపోవడం అత్యంత సిగ్గుచేటు అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్టేషన్ ఘన్పూర్ నియోజకవర్గ ఇన్చార్జ్ సింగపురం సమ్మయ్య, నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి జేడి యాకుబ్, స్టేషన్ ఘన్పూర్ మండల ప్రధాన కార్యదర్శి జలగం ప్రవీణ్, బివిఎస్ నియోజవర్గ కన్వీనర్ నీరటి దీపక్ రాజ్ తదితరులు పాల్గొన్నారు.

## బిఎస్పీ ఆధ్వర్యంలో రహదారి దిగ్బంధం

**గొల్లపల్లి మార్చి 17 (ప్రజామంటలు):** బీఎస్పీ స్టేట్ చీఫ్ డా. ఆర్.ఎస్. ప్రవీణ్ కుమార్ మరియు బిఎస్పీ కార్యకర్తల అక్రమ అరెస్టు" లకు నిరసనగా ధర్మపురి నియోజకవర్గ ఇంచార్జి నక్క విజయ్ కుమార్ ఆధ్వర్యంలో గొల్లపలి మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద ప్రధాన రహదారిని దిగ్బందించి నిరసన తెలియజేశారు ఈ సందర్బంగా విజయ్ కుమార్ మాట్లాడుతూ.... తెలంగాణలోని 30 లక్షల మంది విద్యార్థుల జీవితాలను ప్రభావితంచేసే గ్రూప్ వన్ మరియు ఇతరత్ర పోటీ పరీక్ష పత్రాల లీకేజీ వ్యవహారాన్ని ఎండగడుతూ గ్రూప్ వన్ పరీక్షను వెంటనే రద్దుచేసి టి.ఎస్.పి.ఎస్సీ ని ప్రక్షాళన చెయ్యాలనే సదుద్దేశ్యంతో బిఎస్పీ రాష్ట్ర కార్యాలయంలో శాంతియుతంగా ఆమరణ నిరాహార దీక్షకు దిగిన డా. ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ సీఎం కేసీఆర్ పోలీస్ వ్యవస్థను పెట్టి అక్రమంగా అరెస్టు చెయ్యడం అప్రజాస్వామికం, అన్యాయమని, ఇది కేసీఆర్ నియంత్రత్వ పాలనకు నిదర్శనమని ప్రవీణ్ కుమార్ ప్రభుత్వం వెంటనే భేషరత్తుగా క్షమాపణచెప్పి వారిని హౌజ్ అరెస్టు నుండి రిలీజ్ చేసి, టి.ఎస్.పి.ఎస్సీ ని ప్రక్షాళన చెయ్యాలని లేనియెడల రాష్ట్రవ్యాప్తంగా బిఎస్పీ ఆధ్వర్యంలో ఉద్యమాన్ని ఉధృతం చేస్తామన్నారు. ఈ నిరసన కార్యక్రమంలో బిఎస్పీ వెల్గటూర్, పెగడపల్లి, ధర్మారం, బుగ్గారం మండలాల అధ్యక్షులు బచ్చల స్వామి, గొడుగు నరేష్ యాదవ్, గొడుగు అనిల్, గజ్జెల స్వామి, నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు ముంజ లీలగౌడ్, నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి నక్క గంగాధర్,



సీనియర్ నాయకులు కొత్తూరి శంకర్, పెంట మల్లేశం, నియోజకవర్గ మీడియా ఇంచార్జి మద్దెల రాజశేఖర్, బివిఎఫ్ కన్వీనర్ రామడుగు వెంకటేష్, దీకొండ అజయ్, చెన్న శ్రీనివాస్, బచ్చల సుమన్, స్వామి, అనిల్, కనుకుట్ల నర్సయ్య, జంగిలి అఖిల్ తదితరులు పాల్గొన్నారు.

## టిఎస్ పిఎస్సి పేపర్ లీక్‌పై సిబిఐ విచారణ జరపాలి

**జనగామ మార్చి 17 (ప్రజామంటలు):** టిఎస్ పిఎస్సి పేపర్ లీక్ పై సిబిఐ విచారణ జరపాలని వైఎస్ఆర్ తెలంగాణ పార్టీ స్టేషన్ ఘనపూర్ కో ఆర్డినేటర్ , ఇంచార్జి సంగాల యిర్మీయా అన్నారు. శుక్రవారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ నిరుద్యోగుల టిఎస్ పిఎస్సి విశ్వసనీయత కోల్పోయిందని, రాష్ట్ర వ్యాప్తంగా 33 లక్షల మంది నిరుద్యోగులు ఉద్యోగాల కోసం టిఎస్ పిఎస్సి లో రిజిస్టర్ చేసుకున్నారు. బోర్డ్ చైర్మన్ కి సెక్రటరీ కి తెలిసే పాస్ వర్డ్ లు బయటికి ఎలా లీక్ అయ్యాయని అంగట్లో సరుకులు అమ్మినట్లు పేపర్లు అమ్ముతున్నారని రహస్యంగా ఉండాల్సిన సమాచారం బయటికి ఎలా వచ్చిందని పేపర్ లీకుల వెనుక బోర్డ్ చైర్మన్, నుంచి మంత్రుల స్థాయి వరకు హస్తం ఉందని అన్నారు.కవిత కేసుల మీద



ఉన్న శ్రద్ధ టిఎస్ పిఎస్సి పేపర్ లీక్ మీద లేదు. లీక్ పైన ముఖ్యమంత్రి కేసీఆర్ ఎందుకు స్పందించడం లేదని, టిఎస్ పిఎస్సి ది పెద్ద స్కామ్ అందుకే సీబీఐ తో విచారణ చేయాలని, లేకుంటే సిట్టింగ్ జడ్జితో విచారణ చేయాలని డిమాండ్ చేస్తున్నామని తెలిపారు. అదేవిధంగా వైస్సార్ తెలంగాణ పార్టీ అధినేత్రి షర్మిల ని టిఎస్పి ఎస్సి లో ప్రశ్నపత్రాల అమ్మకాలు, పరీక్ష నిర్వహణలో నిరసిస్తూ టిఎస్పి ఎస్సి ముట్టడికి షర్మిల పిలుపునిచ్చిన మేరకు హౌస్ అరెస్ట్ చేయడం పిరికిపంద చర్య అని అన్నారు.నిత్యం నిరుద్యోగుల సమస్యలపై పోరాడే షర్మిల గారిని ధర్నాకు అడ్డుకోవడం సరికాదన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా యూత్ అధ్యక్షులు ఊరడి శ్రీనివాస్, జిల్లా ఐ.టి. వింగ్ అధ్యక్షులు మేడ ప్రశాంత్ , మోహన్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఈ పంచాయతీ అపరేటర్ ఉద్యోగాల ఎంపికలో అక్రమాలు

**మల్లాపూర్ మార్చి 17 (ప్రజామంటలు):** ప్రజాప్రతినిధులు, అధికారుల అండతో అనర్హులకు ఉద్యోగాలు, నిరుద్యోగుల అవసరాలను కొందరు అవకాశంగా మార్చుకుంటున్నారు. ఉద్యోగాలు ఇస్తామంటూ మధ్యపెట్టి డబ్బులు దండుకుంటున్నారు. మరి కొందరు ప్రజాప్రతినిధులు, అధికారుల అండతో డబ్బులు వసూలు చేసి అనర్హులకు ఉద్యోగాలు అప్పగిస్తున్నారు. తాజాగా జగిత్యాల జిల్లాలోని మల్లాపూర్ లో ఇలాంటి సంఘటన వెలుగులోకి వచ్చింది. ఈ పంచాయతీ క్లస్టర్ ఆపరేటరు ఉద్యోగ నియమాకాల కోసం లక్షలు వసులు చేశారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. గతేడాది జగిత్యాల జిల్లా కలెక్టర్ కార్యాలయం నుండి మండల ప్రజా పరిషత్ కార్యాలయాల్లో 18 ఈ పంచాయతి ఆపరేటర్ ఉద్యోగాల నియామకానికై నోటిపికేషన్ జారి చేశారు. వీటి ప్రాథమిక నియామకాన్ని మండల పరిధి ఎంపిడివో లకు అప్పగించారు. కలెక్టర్ ఆదేశాలను తమకు అనుకులంగా మార్చుకున్న కొందరు అధికారులు ఇష్టానుసారంగా వ్యవహరించారని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. మండలాల వారిగా ఉద్యోగానికి 1 : 2 ప్రకారం ఎంపిక చేసి జిల్లా కమిటి కి పంపాల్సి ఉంటుంది. కాని మండల అధికారులు సంబంధిత నియామకానికి ఎలాంటి పత్రిక ప్రకటన ఇవ్వకుండా తమకు అనుకులమైన వారి నుండి దరఖాస్తులు తీసుకొని గట్టు చప్పుడు కాకుండా జిల్లా స్థాయి కమిటికి 1:2 ప్రకారం పంపించినట్లు విశ్వసనీయ సమాచారం. లక్షలు చేతులు మారినట్లు అనుమానం ఈ పంచాయతీ ఆపరేటర్ నియామాకాలు జరిగే సమయంలో ఎలాంటి పత్రిక ప్రకటన ఇవ్వకుండా తమ అనుకూల అభ్యర్థులను మొక్కుబడిగా ఎంపిక చేసినట్లు నిరుద్యోగులు చెబుతున్నారు. ఎప్పటి వరకు దరఖాస్తులు స్వీకరించాలనే విషయమై స్పష్టత లేకుండా దరఖాస్తు చేసుకున్న వారిని కాదని తమకు నచ్చిన వారిని ఎంపిక చేసి ఆ వివరాలను జిల్లా స్థాయి ఎంపిక కమిటికి అందించినట్లు తెలుస్తోంది. ఈ ప్రక్రియలో ఓ బడా ప్రజాప్రతినిధి ప్రమేయంతో పెద్ద ఎత్తున డబ్బులు చేతులు మారినట్లు ఆరోపణలు వస్తున్నాయి. ఒక్కొక ఉద్యోగానికి ఒక లక్ష నుండి 1.5 లక్షలు చేతులు మారినట్లు విశ్వసనీయ సమాచారం. సమాచార హక్కు చట్టంతో వెలుగులోకి నిర్మల్ జిల్లా కడెం మండలానికి చెందిన సామాజిక కార్యకర్త ముత్యం రఘు, సదరు మండల అభివృద్ధి అధికారికి సమాచారం కొరకు దరఖాస్తు చేయగా అధికారులు ఇచ్చిన సమాచారంతో నకిలి సర్టిఫికెట్లతో ఉద్యోగం పొందినట్లు వెలుగులోకి వచ్చింది. అంతేకాకుండా అధికారులు మండలంలో దరఖాస్తు చేసిన అభ్యర్థులలో ఏ ఒక్కరికి కూడా సమాచారం ఇవ్వకుండా తుది రాత పరీక్షకు గైర్హాజరైనట్లు చూపిస్తూ తమ అనుకూల అభ్యర్థినే మాత్రమే రాత పరీక్షకు పంపినట్లు స్పష్టమైంది. ఇట్టి విషయమై సదరు సామాజిక కార్యకర్త పలుమార్లు కలెక్టర్ కు ఫిర్యాదు చేసినట్లు తెలిసింది. ఏది ఏమైనా అధికారుల కాసుల కక్కుర్తితో అర్హులైన నిరుద్యోగులకు మాత్రం అన్యాయం జరిగిందనేది నగ్న సత్యం. ఇట్టి విషయంపై ఉన్నతాధికారులు నిష్పక్షపాత విచారణ జరిపి బాధ్యులపై చర్యలు చేపడతారో లేదో వేచి చూడాలి.

## అనారోగ్యంతో బాధపడుతున్న చిన్నారి

**వాట్సాప్ గ్రూప్స్ దాతల సహాయం రూ. 92,300**

**బుగ్గారం మార్చి 17 (ప్రజామంటలు):** జగిత్యాల జిల్లా బుగ్గారం మండలం సిరికొండ గ్రామానికి చెందిన రజిత అనే చిన్న పాప ఆరోగ్య పరిస్థితిని సామాజిక మాధ్యమాల ద్వారా పోస్ట్ చేసిన విషయాన్ని బద్దం జితేందర్ రెడ్డి, గోవిందుపల్లి



గ్రామానికి చెందిన వారు తెలుసుకొని, సింగపూర్ లో ఉన్న తెలుగు సమాజం బొమ్మారెడ్డి వారి ఆధ్వర్యంలోని వాట్సాప్ గ్రూప్స లో మరియు బద్దం జితేందర్ రెడ్డి యొక్క స్టేటస్ లో చిన్నారి రజిత ఆరోగ్యం, పరిస్థితి విషమంగా ఉందని పోస్ట్ చేసిన వెంటనే మా యొక్క తోటి స్నేహితులు, సింగపూర్ లో ఉన్నవారు మరియు ఇండియాలో ఉన్నవారు అందరూ వెంటనే స్పందించి వారికి తోచిన విధంగా సహాయం చేశారు. వారు అందరూ కలిసి పంపించిన డబ్బులు మొత్తం 92,300 రావడం జరిగింది. వాటిని ఇండియాలో ఉన్న వారి స్నేహితుల ద్వారా చిన్నారి రజిత వాళ్ళ అమ్మ, నాన్నలకు గ్రామ సర్పంచ్ ఆధ్వర్యంలో అందచేయడం జరిగింది. వారికి సరైన వైద్యం అందించి సరైన సమయంలో డబ్బులు ఏర్పాటు చేసిన వారికి ప్రతి ఒక్కరికి వారి తల్లిదండ్రులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అలాగే వారి పాప ఆరోగ్యం ఇప్పుడు కాస్త మెరుగుగానే ఉందని తెలిపారు.

# దర్యాప్తుకు సహకరించండి

**ఎంపీ అవినాష్ రెడ్డికి హైకోర్టులో చుక్కెదురు**

**మధ్యంతర పిటిషన్లను తోసిపుచ్చిన హైకోర్టు**

**అమరావతి, మార్చి 17 (ప్రజామంటలు):** వైఎస్ వివేకా హత్య కేసు విచారణకు సంబంధించి కడప ఎంపీ అవినాష్ రెడ్డి వేసిన మధ్యంతర పిటిషన్లను తెలంగాణ హైకోర్టు తోసిపుచ్చింది. సీబీఐ విచారణకు సహకరించాలని ఆదేశించింది. అరెస్ట్ విషయంలోనూ జోక్యం చేసుకోబోమని కోర్టు వెల్లడించింది. తదుపరి విచారణపై స్టే ఇవ్వలేమని స్పష్టం చేసింది. వివేక హత్య కేసు విచారణలో ఆడియో, వీడియో రికార్డింగ్ చేయాలని దర్యాప్తు అధికారులకు ధర్మాసనం సూచించింది. అవినాష్ రెడ్డి విచారణ ప్రాంతానికి న్యాయవాదిని అనుమతించలేమని.. కానీ న్యాయవాదికి కనిపించేలా విచారణ చేయాలని ఆదేశించింది. తనపై తొందరపాటు చర్యలు తీసుకోకుండా సీబీఐని నిలువరించాలని, విచారణకు పిలవకుండా అడ్డుకోవాలని అవినాష్‌రెడ్డి కోర్టును కోరారు. తాజాగా అందుకు నిరాకరిస్తూ న్యాయస్థానం తీర్పు ఇచ్చింది. అటు వైఎస్ అవినాష్ రెడ్డి, ఇటు తండ్రి భాస్కర్ రెడ్డి, ఇద్దర్నీ వరుసగా విచారిస్తూ హీట్ పెంచేస్తోంది సీబీఐ. ఇన్నాళ్లూ అటూఇటూ తిరిగిన వైఎస్ వివేకా మర్డర్ కేసు చివరికి అవినాష్‌రెడ్డి ఫ్యామిలీ దగ్గరకొచ్చి ఆగింది. ఇప్పటివరకు తెరపైకి వచ్చిన పేర్లన్నీ సైడ్ అవుతూ ఎంపీ అవినాష్‌రెడ్డి ఆయన తండ్రి భాస్కర్‌రెడ్డి చుట్టే తిరుగుతోంది.ఎంపీ అవినాష్‌రెడ్డి ఫ్యామిలీ నుంచి మొత్తం ఐదుగురు విచారణను ఎదుర్కొంటున్నారు. అందులో అవినాష్‌రెడ్డి మెయిన్ పర్సన్ కాగా, ఆ తర్వాత ఆయన తండ్రి భాస్కర్‌రెడ్డి, పెదనాన్నలు ప్రకాష్‌రెడ్డి, ప్రతాప్‌రెడ్డి, చిన్నాయన మనోహర్‌రెడ్డి ఉన్నారు. వీళ్లందరినీ ఇప్పటికే అనేకసార్లు పిలిచి ప్రశ్నించింది సీబీఐ. అయితే, పెదనాన్నలు ప్రకాష్‌రెడ్డి, ప్రతాప్‌రెడ్డి, చిన్నాయన మనోహర్‌రెడ్డి పాత్ర లేదని దాదాపు నిర్ధారణకు వచ్చేసిన సీబీఐ తమ ఫోకస్ మొత్తం అవినాష్‌రెడ్డి, ఆయన తండ్రి భాస్కర్‌రెడ్డిపై పెట్టింది. అయితే, సీబీఐ అభియోగాలను తప్పుబడుతున్నారు అవినాష్‌రెడ్డి. అసలు విచారణే సరిగా జరగడం లేదంటున్నారు. తాము చెప్పేది సీబీఐ వినడం లేదన్న ఆయన వెర్షన్. ఒక వ్యక్తి చెప్పిన మాటల ఆధారంగా దర్యాప్తు చేస్తే నిజాలు ఎలా బయటికి వస్తాయంటున్నారు అవినాష్. సీబీఐ విచారణ వెనక రాజకీయ కుట్రలు ఉన్నాయంటున్నారు అవినాష్‌రెడ్డి. తప్పుడు ఆధారాలతో కేసును తప్పుదోవ పట్టిస్తున్నారని ఆరోపించారు. నిరపరాధులను కాపాడాల్సిన సీబీఐనే కంచే చేను మేస్తే ఇక తమకు దిక్కెవరు అంటూ ఆవేదన వ్యక్తంచేస్తున్నారు అవినాష్‌రెడ్డి.



# నడిరోడ్డులో పోలీసుపై కత్తితో దాడి!

**కాకినాడలో వెలుగుచూసిన ఘటన**

**అమరావతి, మార్చి 17 (ప్రజామంటలు):** కొబ్బరి బోండాలు నరికే కత్తితో కొబ్బరి బోండాల వ్యాపారి... మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ పై దాడికి పాల్పడ్డాడు. అంతా చూస్తుండగా.. నడిరోడ్డుపై ఇష్టం వచ్చినట్లుగా నరకడంతో.. అతడి శరీర భాగాలు అన్ని రోడ్డుపై పడిపోయాయి. ముఖ్యంగా కాళ్లు, చేతుల వేళ్లు, పేగులు బయటకు వచ్చాయి. రోడ్డంతా రక్తసిక్తమైంది. కాకినాడ నగరంలో దేవాదాయ ధర్మాదాయ శాఖ కార్యాలయం వద్ద హత్యాయత్నం జరిగింది. కొబ్బరి బోండాల వ్యాపారి.. కొబ్బరి బోండాలు నరికే కత్తితో, నడిరోడ్డుపై మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ పై కత్తితో విచక్షణా రహితంగా దాడికి పాల్పడ్డాడు. ఈ దాడిలో మోటర్ వెహికల్ ఇన్స్పెక్టర్ శరీర భాగాలు (పేగులు,చేతి వేళ్లు) తెగి కింద పడ్డాయి. విషయం గుర్తించిన ఓ వ్యక్తి అతడిని ఆపే ప్రయత్నం చేయగా.. అతిడిపైకి కూడా కత్తి దూశాడు నిందితుడు. జనమంతా పోగవుతుండడంతో అక్కడి నుంచి పారిపోయాడు. నిందితుడు వెళ్లిన వెంటనే స్థానికులంతా తీవ్రంగా గాయపడిన క్షతగాత్రుడుని ప్రభుత్వ ఆసుపత్రికి చికిత్స నిమిత్తం తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. అలాగే ఇందుకు సంబంధించిన వీడియోలు నెట్టింట ప్రస్తుతం వైరల్ గా మారాయి. కాకినాడ నగరంలో పోలీసుల పహారా సాధారణంగా ఎక్కువగా ఉంటుంది. ఇందులో ట్రాఫిక్ ఆంక్షలు అయితే మరీ ఎక్కువగా ఉంటాయి. ఎందుకంటే ఎక్కువ వన్ వే పద్ధతిలోనే కాకినాడలో రోడ్లపై వాహనాలు తిరుగుతుంటాయి. ఇటీవల కాలంలో మైనర్లు ర్యాష్ డ్రైవింగ్ ఎక్కువై ప్రమాదాలు జరుగుతుండడంతో పోలీసులు తనిఖీలను మరింత ఎక్కువ చేశారు. దీంతో కొందరు కుర్రాళ్లు పోలీసుల విస్తుపోయే స్కెచ్ ఒకటి వేశారు. ట్రాఫిక్ అప్డేట్స్ పేరుతో వాట్సాప్ గ్రూప్ క్రియేట్ చేసి కొందరిని అడ్మిన్లుగా చేశారు. దీంతో కాకినాడవ్యాప్తంగా 802 మంది సభ్యులుగా చేరిపోయారు. ఇందులో ఎక్కువగా మైనర్లే ఉన్నారు. ఈ గ్రూప్ సభ్యులు ఎవ్వరైనా పోలీసులు ఎక్కడ మాటు వేశారో వెంటనే గ్రూప్లో అప్డేట్ చేయడం, వాయిస్ మెసేజ్ లేదా టెక్స్ట్ మెసేజ్ చేయడం, వెంటనే అటువైపుగా వెళ్లేవారు అలెర్ట్ అయ్యి అక్కడ నుంచి వేరే మార్గంలో జారుకోవడం షరా మామూలు అయిపోయింది. అంతే కాదండోయ్ ఈ అప్ డేట్లో కూడా కాస్త కామెడీని పండిస్తున్నారు. ట్రాఫిక్ పోలీసులకు వేరే పేర్లు పెట్టి ఆ పేర్లతోనే అప్డేట్ ఇవ్వడం పోలీసులను గుర్తించారు. ఇటువంటి వాట్సాప్ గ్రూప్ల వల్ల సమాజానికి నష్టం ఏమీ కాదు కానీ ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘిస్తున్నారనే వాట్సాప్ గ్రూప్ అడ్మిన్లుకు కౌన్సిలింగ్ ఇవ్వడం జరిగిందని ట్రాఫిక్ సీఐ చైతన్యకృష్ణ తెలిపారు. పోలీసుల తనిఖీలపై ఎప్పటికప్పుడు ఈ వాట్సాప్ గ్రూప్ సభ్యులు సమాచారం అందిస్తున్నారని, అయితే గ్రూపులో ఉన్నవారిలో చాలామందికి డ్రైవింగ్ లైసెన్సు లేవన్నారు. ర్యాష్ డ్రైవింగ్, మద్యం సేవించి వాహనాలు నడపడం, అంతే కాకుండా రోడ్డు నిభందనలు ఉల్లంఘించడం వంటి పనులు చేస్తూ పోలీసుల నుంచి తప్పించుకునే అవకాశం ఉన్నందున వీరికి కౌన్సిలింగ్ నిర్వహించి వాట్సాప్ గ్రూప్ను డిలీట్ చేయించడం జరిగిందని వెల్లడించారు.

# పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల కౌంటింగ్‌లో అక్రమాలు

**వైసీపీపై చంద్రబాబు ఈసీకి ఫిర్యాదు**

**అమరావతి,మార్చి 17 (ప్రజామంటలు):** పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల కౌంటింగ్లో అక్రమాలపై రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారికి చంద్రబాబు లేఖ రాశారు. వెంటనే తగిన చర్యలు తీసుకోవాలంటూ, ఆధారాలతో కూడిన వీడియోను కూడా చంద్రబాబు ఎన్నికల అధికారులకు అందజేశారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల కౌంటింగ్లో జరిగిన అక్రమాలకు సంబంధించిన వ్యవహారంపై టీడీపీ సీరియస్ అయ్యింది. కౌంటింగ్ సెంటర్లో భద్రత పెంచడంతోపాటు నిబంధనలు అమలు అయ్యేలా చూడాలని ఎన్నికల సంఘానికి చంద్రబాబు లేఖ రాశారు. అనంతపురం కౌంటింగ్ సెంటర్లో వైసీపీ లీడర్లు చొరబాటు ఘటనను లేఖలో ప్రస్తావించిన టీడీపీ అధినేత.. అధికారులపై చర్యలు తీసుకోవాలన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల కౌంటింగ్ ప్రక్రియలో అధికార వైసీపీ అక్రమాలు, ఉల్లంఘనలకు పాల్పడుతోందని చంద్రబాబు మండిపడ్డారు. వైసీపీ మూకలు అక్రమ పద్దతుల ద్వారా పట్టభద్రుల ఎమ్మెల్సీ కౌంటింగ్ ప్రక్రియను ప్రభావితం చేసే ప్రయత్నం చేస్తునారని ఆరోపించారు. అనంతపురంలో పశ్చిమ రాయలసీమ గ్రాడ్యుయేట్ నియోజకవర్గం ఎమ్మెల్సీ ఎన్నికల్లో అక్రమాలకు ప్రయత్నించారని లేఖలో పేర్కొన్నారు. రాత్రి 10.30 గంటల ప్రాంతంలో వైసీపీ లీడర్లు ఎలాంటి పాసులు లేకుండా కౌంటింగ్ సెంటర్లోకి అక్రమంగా వెళ్లి అలజడి సృష్టించారని అన్నారు. టీడీపీ కౌంటింగ్ ఏజెంట్లపై దాడి చేసి కౌంటింగ్ స్టేషన్లో గందరగోళం సృష్టించారన్నారు. వారిని అరెస్టు చేయకుండా పోలీసులు టీడీపీకి చెందిన కౌంటింగ్ ఏజెంట్ ధనంజయరెడ్డిని అరెస్టు చేశారని చంద్రబాబు మండిపడ్డారు. ఓటమిని నుంచి బయటపడడానికి వైసీపీ నేతలు కౌంటింగ్ స్టేషన్పై దాడికి పాల్పడ్డారని తెలుస్తోందన్నారు. ఎన్నికల్లో గెలుపొందేందుకు ఇలాంటి అక్రమాలు వైఎస్ఆర్సీపీకి అలవాటుగా మారాయని చంద్రబాబు విరుచుకుపడ్డారు. అధికార వైఎస్సార్సీపీ ఒత్తిడి కారణంగా ఎన్నికల సిబ్బంది చట్ట ప్రకారం విధులు నిర్వర్తించలేకపోతున్నారని అభిప్రాయపడ్డారు. మూడు పట్టభద్రుల నియోజకవర్గాల కౌంటింగ్ కేంద్రాల్లో తక్షణమే భద్రత పెంచాలని విజ్ఞప్తి చేశారు.

# గాంధీ ఆసుపత్రిలో ఉద్రిక్తత

- **సికింద్రాబాద్ ఫైర్ యాక్సిడెంట్ మృతులకు పోస్టుమార్టం**
- **మృతుల కుటుంబసభ్యుల రోదనలతో విషాద ఛాయలు**
- **రూ. 5 లక్షల ఎక్స్‌గ్రేషియా ప్రకటించిన మంత్రులు**
- **పోటాపోటీగా బీజేపీ, కాంగ్రెస్ ఆందోళనలు**

**సికింద్రాబాద్ మార్చి 17 (ప్రజామంటలు):** నిన్న సికింద్రాబాద్ స్వప్నలోక్ కాంప్లెక్స్ ఫైర్ యాక్సిడెంట్ లో చనిపోయిన ఆరుగురి డెడ్ బాడీలకు శుక్రవారం గాంధీ ఆసుపత్రిలో పోస్టుమార్టం చేశారు. అనంతరం వారి స్వస్థలాలకు డెడ్ బాడీలను ప్రత్యేక అంబులెన్స్ ల్లో తరలించారు. మృతుల బంధువులు, ఫ్యామిలీ మెంబర్స్ శుక్రవారం తెల్లవారు జామునే గాంధీ ఆసుపత్రి మార్చురీ వద్దకు చేరుకొని బోరుమని రోదించడం అందరిని కలచివేసింది. మృతులంతా 22 నుంచి 25 ఏండ్లలోపే వారు కావడం, అంతా మధ్యతరగతి ఫ్యామిలీలకు చెందిన వారని వారి బంధువులు రోదిస్తూ పేర్కొన్నారు. వారి రోదనలతో గాంధీ ఆసుపత్రిలో విషాధ ఛాయలు అలుముకున్నాయి.

**పోలీసులతో వాగ్వివాదం:**

అసలు తమ పిల్లలు ఎలా చనిపోయారు. కారణం ఏమిటీ? ఆరుగురు ఒకేసారి చనిపోవడం ఏమిటీ? మాకు సమాదానం కావాలంటూ మృతుల కుటుంబసభ్యులు గాంధీ ఆసుపత్రిలో పోలీసులతో వాగ్వివాదానికి దిగారు. దీనికి బాధ్యులు ఎవరంటూ ప్రశ్నించారు. మరో వైపు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా గోపాలపురం ఎసీపీ ఆధ్వర్యంలో పెద్ద సంఖ్యలో పోలీసులు గాంధీ ఆసుపత్రిలో ఉదయమే చేరుకొని బందోబస్తు నిర్వహించారు. మీడియాను గాంధీ ఆసుపత్రిలోనికి అనుమతించకుండా మెయిన్ గేట్ వద్దనే పోలీసులు అడ్డుకున్నారు. దాంతో ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు పోలీసుల అత్యుత్సాహం పట్ల నిరసన తెలిపారు.

**మృతుల కుటుంబాలను ఆదుకుంటాం**
**మంత్రులు తలసాని, మహమూద్ అలీ**

సికింద్రాబాద్ ఫైర్ యాక్సిడెంట్ లో ఆరుగురు చనిపోవడం దురదృష్టకరమని రాష్ట్ర మంత్రులు తలసాని శ్రీనివాసయాదవ్, మహముద్ అలీ అన్నారు. గాంధీ ఆసుపత్రికి వచ్చిన ఇద్దరు మంత్రులు మృతుల కుటుంబసభ్యులను పరామర్శించి, సంతాపం తెలిపారు.



సంఘటనకు బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. ప్రభుత్వం తరపున మృతుల కుటుంబాలకు రూ 5 లక్షల చొప్పున ఎక్స్ గ్రేషియా అందచేస్తామన్నారు.

**క్యూనెట్ సంస్థపై చర్యలు తీసుకోండి:**

అగ్నిప్రమాదానికి కారణం క్యూనెట్ సంస్థ నిర్వాహకుల నిర్లక్ష్యమే కారణమని, వీరిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని మృతుల కుటుంబసభ్యులు డిమాండ్ చేశారు. ఆసుపత్రి ఆవరణలో వీరు ఆందోళన నిర్వహించడంతో కాసేపు ఉద్రిక్తత పరిస్థితులు నెలకొన్నాయి. పోలీసులు వీరిని సముదాయించే ప్రయత్నం చేశారు. క్యూనెట్ ఆఫీస్ లో ఫైర్ ఎక్విప్ మెంట్ సరిగా లేదని, కనీసం సిబ్బందికి ప్రతినెలా జీతాలు సక్రమంగా చెల్లించచం లేదన్నారు. ఒక్కొక్క సిబ్బందితలా మరో ఇద్దరిని సంస్థలో చేర్పిస్తే ..అప్పుడు వీరికి జీతాలు ఇస్తామని చెప్పారని వారు పేర్కొన్నారు. మహబూబ్బాద్ కు చెందిన ప్రమీలా అనే యువతి కుటుంబానికి పెద్ద దిక్కుగా ఉండగా, ఫైర్ యాక్సిడెంట్ఆమె విగత జీవిగా మారడంతో ఆమె ఫ్యామిలీ దిక్కు లేకుండా అయింది. త్రివేణి, వెన్నెల, ప్రమీల, శ్రావణి, శివ, ప్రశాంత్ ల డెడ్బాడీలకు పోస్టుమార్టం పూర్తయిన తర్వాత ప్రత్యేక అంబులెన్స్ ల్లో వారి, వారి



స్వస్థలాలకు తరలించారు.

**పోటా పోటీగా బీజేపీ, కాంగ్రెస్ ఆందోళనలు:**

సికింద్రాబాద్ ఘటనకు బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని, ప్రభుత్వ నిర్లక్ష్యమే సిటీలో వరసగా జరుగుతున్న ఫైర్ యాక్సిడెంట్లకు కారణమంటూ గాంధీ ఆసుపత్రిలో బీజేపీ, కాంగ్రెస్, ఆప్ పార్టీల ఆధ్వర్యంలో ఆందోళన నిర్వహించారు. ఆయా పార్టీల నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో గాంధీ కి చేరుకొని ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. పోలీసులు వీరిని అదుపులోకి తీసుకొని బలవంతంగా వ్యాన్ లో ఎక్కించి పోలీస్ స్టేషన్ లకు తరలించారు.

# బొడ్రాయి పండుగలో పాల్గొన్న ఎమ్మెల్యే వొడితల

**భీమదేవరపల్లి మార్చి 17 (ప్రజామంటలు):** గ్రామ దేవతల అనుగ్రహంతో ప్రజలంతా ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలతో తులతూగాలని హుస్నాబాద్ ఎమ్మెల్యే వొడితల సతీష్ కుమార్ అన్నారు. మండలంలోని విశ్వనాథ కాలనీ గ్రామంలో జరుగుతున్న బొడ్రాయి పండుగ ఉత్సవాలలో శుక్రవారం ఎమ్మెల్యే వొడితల



సతీష్ కుమార్ పాల్గొన్నారు. శుక్రవారం మండలంలోని విశ్వనాథ కాలనీ గ్రామంలో జరుగుతున్న గ్రామ దేవతల ప్రతిష్టాపన వేడుకలకు హనుమకొండ జిల్లా జడ్పీ చైర్మన్ డాక్టర్ సుధీర్ కుమార్ తో కలిసి హాజరయ్యారు. ప్రతిష్టాపించిన భూదేవి, లక్ష్మీ సమేత నాభిశిల బొడ్రాయి, పోచమ్మ తల్లి హనుమాన్ విగ్రహాలకు ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ%ొా%. గ్రామ దేవతల ఆశీస్సులు ఎల్లవేళలా గ్రామంపై ఉండి పాడిపంటలు, పశుసంపద పెంపొంది ఆయురారోగ్యాలతో, సుఖ సంతోషాలతో ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా గ్రామంలో నూతనంగా ప్రతిష్ట చేసిన





బొడ్రాయికి పూలమాలవేసి ప్రతిష్ట చేసిన గురువులచే ఆశీర్వాదాలు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో హనుమకొండ జడ్పీ చైర్మన్ డాక్టర్ సుధీర్ కుమార్, గ్రామ సర్పంచ్ వల్లపు అనిత రమేష్, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# ఆన్‌లైన్ భద్రత కోసం మనం సైబర్ శుభ్రత పాటించాలి

- **'వార్తాలాప్' పేరిట ఒకరోజు మీడియా వర్క్ షాప్ నిర్వహించిన పీఐబీ**

**సికింద్రాబాద్ మార్చి 17 (ప్రజామంటలు):** సమాచార ప్రదానం కోసం ఇంటర్నెట్, ఎలక్ట్రానిక్ ఉపకరణాల సురక్షిత వినియోగంపై పాత్రికేయులకు మెలకువలతోపాటు అవగాహన కల్పన లక్ష్యంగా శుక్రవారం సీజీవో టవర్స్ లోని పత్రికా సమాచార సంస్థ (పిఐబి) ఆడిటోరియంలో 'వార్తాలాప్' పేరిట ఒకరోజు వర్క్ షాప్ నిర్వహించింది. డిజిటల్ ఆర్థిక వ్యవస్థ కార్యాచరణ బృంద ఇతివృత్తం 'స్టే సేఫ్ ఆన్‌లైన్' కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు




చేసిన ఈ వర్క్'షాప్ నిర్వహణకు 'సి-డాక్' సహకారం అందించింది. ఈ సందర్భంగా అదనపు డైరెక్టర్ జనరల్ శ్రుతి పాటిల్ మాట్లాడుతూ..- "మీడియా-ప్రభుత్వం మధ్య సంబంధాల బలోపేతం" ఈ 'వార్తాలాప్' ప్రధాన ధ్యేయమని వివరించారు. మీడియా ద్వారా ప్రజలకు సమాచారం చేరవేసే మార్గాన్వేషణ కోసమే ఈ వర్క్‌షాప్ నిర్వహణ ఉద్దేశమని ఆమె తెలిపారు. సామాన్య ప్రజల కోసం కేంద్ర ప్రభుత్వం చేపట్టిన వివిధ కార్యక్రమాలను ఆమె ప్రముఖంగా ప్రస్తావించారు. ప్రభుత్వ పథకాల సమాచారం ప్రజలకు చేరాలంటే ప్రజాస్వామ్యానికి నాలుగో స్తంభమైన మీడియాకు ముందుగా వాటిగురించి తెలియాల్సిన అవసరం ఉందన్నారు. భారత ప్రభుత్వ ఎలక్ట్రానిక్స్-సమాచార సాంకేతిక మంత్రిత్వశాఖ పరిధిలోని ఇన్ఫర్మేషన్ సెక్యూరిటీ ఎడ్యుకేషన్ అండ్ అవేర్‌నెస్ (ఐఎస్ఇఎ) ప్రాజెక్ట్ మేనేజర్లు ఎం.జగదీష్ బాబు, తయ్యబ్ నౌషాద్ ప్రధానాంశంపై వక్తలుగా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా జగదీష్ బాబు మాట్లాడుతూ- సైబర్ ప్రపంచ వ్యవహారాల్లో అనూహ్య, అదృశ్య ముప్పులు ఉంటాయని పేర్కొన్నారు. ఇంటర్నెట్‌లో తాము సురక్షితమని ఏ ఒక్కరూ భావించే వీల్లేదని ఆయన స్పష్టం చేశారు. మన కార్యకలాపాలపై డేగకళ్లతో పర్యవేక్షణ ఉంటుంది కాబట్టి, సైబర్ పరిశుభ్రత పాటించడం అవశ్యమన్నారు. మొబైల్ వాడకందారులలో కేవలం 49 శాతం మాత్రమే 'యాంటీ వైరస్'



యాప్ వినియోగిస్తున్నారని పేర్కొన్నారు. సైబర్ ముప్పు పొంచి ఉన్నందున వ్యక్తిగత సమాచార భద్రత, చౌర్యం నివారణ కోసం మొబైల్ వాడకందారులు ప్రతి ఒక్కరూ తమ స్మార్ట్ ఫోన్లలో 'యాంటీవైరస్' ఉపయోగించాలని తయ్యబ్ నౌషాద్ తన ప్రసంగంలో విజ్ఞప్తి చేశారు. సామాన్యులకు జర్నలిస్టులు ఒక సామాజిక బాధ్యతగా భావించి సైబర్ నేరాలు, వాటి నివారణపై అవగాహన కల్పించాలని కోరారు. కార్యక్రమంలో పిఐబి హైదరాబాద్ జాయింట్ డైరెక్టర్ వి. బాలకృష్ణ స్వాగతోపన్యాసం చేశారు. వివిధ మీడియా సంస్థల నుంచి 60 మందికి పైగా పాత్రికేయులు ఈ వర్క్ షాప్‌లో పాల్గొన్నారు.

# నేడు పద్మారావునగర్‌లో జ్యోతిష్ సదన్

**సికింద్రాబాద్ మార్చి 17 (ప్రజామంటలు):** పద్మారావునగర్ లోని కొత్త స్వరాజ్య విహార్ లో ఈనెల 18 శనివారం జ్యోతిష్ సదన్ పేర సెమినార్ ను నిర్వహిస్తున్నట్లు ఆర్గనైజర్స్ డా. వాణి వినోద్, డా. సూర్యకాంతి, సావిత్రి మహేశ్ లు పేర్కొన్నారు. ముఖ్య అతిథిగా ఇండియన్ కౌన్సిల్ ఫర్ ఆస్ట్రోలజికల్ సైన్సెస్ (ఐసీఏఎస్) సీనియర్ వైస్ ప్రెసిడెంట్ గాయత్రి దేవి వాసుదేవ్ హాజరవుతారని తెలిపారు. మహిళా దినోత్సవం సందర్భంగా ఐసీఏఎస్ సికింద్రాబాద్ మహిళా విభాగం ఆధ్వర్యంలో ఈ సెమినార్ ను నిర్వహిస్తున్నామన్నారు.



# నూతన గ్రామ పంచాయతీ భవనానికి శంకుస్థాపన

**చిల్పూర్ మార్చి 17 (ప్రజామంటలు):** మండలం లోని క్రిష్ణాజిగూడెం గ్రామంలో ఎంజిఎన్ఆర్జిఎస్ నిధుల ద్వారా 20 లక్షల వ్యయంతో నూతన గ్రామ పంచాయతీ భవనానికి శంకుస్థాపన మరియు చక్రితండ లో సిఆర్ఆర్ నిధుల ద్వారా 15లక్షల వ్యయంతో నూతన బిటి రోడ్డు



నిర్మాణానికి స్టేషన్ ఘణపూర్ ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య జనగామ జిల్లా పరిషత్ చైర్మన్ & బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పాగాల సంపత్ రెడ్డి శంకుస్థాపన చేసినారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.... గ్రామల అభివృద్ధిలో తెలంగాణ రాష్ట్రం దేశానికే ఆదర్శం. సిఎం కేసిఆర్ నాయకత్వంలో గ్రామాలు ఆదర్శంగా నిలిస్తుయి తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ అంజలీదేవి రవీందర్ రెడ్డి, యంపిటిసి సాదం నరసింహులు, మండల పార్టీ అధ్యక్షులు రమేష్ నాయక్, యంపిటిసిల ఫోరం అధ్యక్షులు రవీందర్, మార్కెట్ డైరెక్టర్ రాజన్ బాబు, మంత్రి నాయకులు తీగల మహేందర్, గ్రామ శాఖ అధ్యక్షులు జక్కుల రాజయ్య, వర్కింగ్ ప్రెసిడెంట్ ఊరడి రాములు, నాయకులు విష్ణు, వెంకటేశ్వర్లు, చేరాలు, ఆనందం, మం వెంకటేశ్వర్లు, మహిళ నాయకురాలు రమ మరియు ఇతర నాయకులు, పార్టీ శ్రేణులు, గ్రామస్తులు ఉన్నారు.

# మినీ టెక్స్ టైల్ పార్క్ స్థలాలను పరిశీలించిన మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు

**జనగామ మార్చి 17 (ప్రజామంటలు):** జనగామ జిల్లా కొడకండ్లలోని అంబేద్కర్ కాలనీ ఎదురుగా గల ప్రభుత్వ స్థలాన్ని మంత్రి పరిశీలించారు. అనంతరం రామవరం రోడ్డులో గల స్థలాన్ని మంత్రి పరిశీలించారు. మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు మాట్లాడుతూ.... మంత్రి కేటీఆర్ చేతుల మీదుగా త్వరలో కొడకండ్లలో మినీ టెక్స్టైల్ పార్కుకు శంకుస్థాపన చేస్తారన్నారు. కనీసం 20 ఎకరాల స్థలం అవసరం కాగా, భవిష్యత్తు అవసరాల రీత్యా అంతకంటే ఎక్కువ స్థలాన్ని పరిశీలిస్తున్నాం. అంబేద్కర్ నగర్ ఎదురుగా గల 50 ఎకరాల స్థలాన్ని పార్క్ కి అప్పగిస్తే భవిష్యత్తులో టెక్స్టైల్ పార్క్ విస్తరణకు ఎక్కువ అవకాశాలు ఉన్నాయన్నారు.అలాగే రామవరం రోడ్డులో గల పది ఎకరాల స్థలం, అదనంగా మరోచోట 18 ఎకరాల స్థలం కూడా టెక్స్టైల్ పార్కు అప్పగించాలని ఆలోచిస్తున్నామన్నారు. ప్రస్తుతం స్థలాలను



పరిశీలిస్తున్నాం. అన్ని రకాల పరిశీలనల తర్వాత స్థలాల కేటాయింపు జరుగుతుందని తెలిపారు. కొడకండ్ల లో మినీ టెక్స్టైల్ పార్క్ ఏర్పాటుతో ఇక్కడి ప్రజల కష్టాలు తీరనున్నాయి, వలస వెళ్లే ఇక్కడి ప్రాంతాల ప్రజలు తిరిగివచ్చే అవకాశం ఉందన్నారు. ఇక్కడి చేనేత కార్మికులకే కాక, చేనేత వృత్తిపై ఆధారపడి జీవిస్తున్న ఇతర వర్గాల ప్రజలకు కూడా ఉపాధి లభిస్తుందన్నారు. మినీ టెక్స్టైల్ పార్క్ ఏర్పాటుతో కొడకండ్ల రూపు రేఖలు మారరున్నాయని అన్నారు. కేటీఆర్ చేతుల మీదుగా త్వరలోనే శంకుస్థాపన జరుగుతుంది.సాధ్యమైనంత వేగంగా స్థల సేకరణ కేటాయింపు జరగాలని అధికారులని ఆదేశించిన మంత్రి ఎర్రబెల్లి. ఈ కార్యక్రమంలో జనగామ జిల్లా అడిషనల్ కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, ఆర్డీవో కృష్ణవేణి, స్థానిక ప్రజా ప్రతినిధులు, టిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, రెవెన్యూ ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ఢిల్లీలో రామ్ చరణ్‌కు ఘన స్వాగతం

'ఆర్ఆర్ఆర్' సినిమాతో గ్లోబల్ స్టార్ గా గుర్తింపు తెచ్చుకున్నారు రామ్ చరణ్. 'ఆస్కార్' వేడుకల్లో తన స్టైల్ అండ్ స్వాగ్ తో ఇంటర్నేషనల్ మీడియాను సైతం ఆకట్టుకున్నారు. ఆస్కార్ వేడుకలకు ముందే అమెరికా వెళ్లిన చరణ్ అక్కడ వరుసగా కార్యక్రమాల్లో పాల్గొనడమే కాకుండా అంతర్జాతీయ స్థాయిలో అవార్డులను కూడా అందుకున్నారు. ఇక ఆస్కార్ వేడుకల్లో సతీమణి ఉపాసనతో కలసి పాల్గొని ప్రత్యేక ఆకర్షణ గా నిలిచారు. 95వ ఆస్కార్ అవార్డుల కార్యక్రమంలో 'ఆర్ఆర్ఆర్' సినిమాలోని 'నాటు నాటు' పాటకు అవార్డు వచ్చిన విషయం తెలిసిందే. ఈ వేడుక తర్వాత మూవీ టీమ్ అంతా హైదరాబాద్ కు తిరిగి వచ్చేశారు. అయితే రామ్ చరణ్ మాత్రం ఢిల్లీలో లాండ్ అయ్యారు. ఢిల్లీ విమానాశ్రయం వద్ద రామ్ చరణ్ రాక కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేశారు అభిమానులు. వేలాదిగా మెగా అభిమానులు అక్కడికి తరలి వచ్చారు. ఆర్ఆర్ఆర్ బ్యానర్లు, చరణ్ ఫ్లెక్సీలు పట్టుకొని రామ్ చరణ్ కు ఘన స్వాగతం పలికారు. చరణ్ అభిమానులతో కలసి సెల్ఫీలు కూడా దిగారు. ఆ ఫోటోలు నెట్టింట వైరల్ అవుతున్నాయి. ఇక ఢిల్లీ విమానాశ్రయం వద్ద రామ్ చరణ్ మాట్లాడారు. ఆస్కార్ అవార్డు రావడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. ఇక నుంచి 'నాటు నాటు' పాట మాస్ సాంగ్ కాదని, ఇది ప్రజల అందరి పాటని వ్యాఖ్యానించారు. ఈ సినిమాకు ఆస్కార్ రావడం చాలా సంతోషంగా ఉందని, మూవీ దర్శకుడు రాజమౌళి, సంగీత దర్శకుడు కీరవాణితో పాటు టీం అందరికీ పేరుపేరునా ధన్యవాదాలు తెలపుతున్నానన్నారు రామ్ చరణ్. ఢిల్లీ లో అడుగుపెట్టిన రామ్ చరణ్ ఈ రోజంతా బిజీబిజీగా గడపనున్నారు. ఆయన సాయంత్రం ప్రధాని మోడీను కూడా కలవనున్నారు. అలాగే ఈరోజు 'ఇండియా టుడే కాంక్లేవ్' ఈవెంట్ లో పాల్గొననున్నారు. ఢిల్లీలో జరగనున్నఈ ఈవెంట్ లో ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ, క్రికెటర్ సచిన్ లతో పాటు రామ్ చరణ్ కూడా అతిథిగా పాల్గొన్నున్నారు. అలాగే జాన్వీ కపూర్, మలైకా అరోరా ఇలా ఒక్కోరంగం నుంచి ప్రముఖ వ్యక్తులను ఈ కార్యక్రమానికి ఆహ్వానించినట్టు తెలుస్తోంది. ఇక రామ్ చరణ్ ప్రధాని మోడీతో భేటీ పై కూడా రామ్ చరణ్ అభిమానులు ఆరా తీస్తున్నారు. చరణ్ ప్రత్యేకంగా మోడీను కలవడం వెనుక ఏమైనా రాజకీయ కోణాలు ఉన్నాయా అనే వార్తలు కూడా వస్తున్నాయి. ఏదేమైనా రామ్ చరణ్, ప్రధాని మోడీ భేటీ ఇటు ఇండస్ట్రీలోనూ అటు రాజకీయంగానూ చర్చనీయాంశమవుతోంది. ఇక రామ్ చరణ్ ఈ కార్యక్రమాలు పూర్తయిన తర్వాత తన రెగ్యులర్ షూటింగ్ లలో పాల్గొననున్నారు. ఆయన ప్రస్తుతం దర్శకుడు శంకర్ డైరెక్షన్ లో 'ఆర్ సి 15' సినిమాలో నటిస్తున్నారు. ఈ మూవీలో కియార అద్వానీ హీరోయిన్ గా నటిస్తోంది. ప్రముఖ నిర్మాత దిల్ రాజు ఈ మూవీను ప్రతిష్టాత్మకంగా తెరకెక్కిస్తున్నారు.



# చాలినన్ని థియేటర్లు దొరకలేదట

రణ్‌బీర్ కపూర్, శ్రద్ధ కపూర్ జంటగా నటించిన సినిమా తూ జూటీ మే మక్కర్. లవ్ రంజన్ దర్శకత్వం వహించారు. చాన్నాళ్ల తర్వాత రామ్‌కామ్‌కి హిందీలో మంచి ఆదరణ దక్కిందనే రివ్యూలు వచ్చాయి. వారం దాటిన తర్వాత కూడా రాక్ చేస్తోంది ఈ సినిమా అయితే తొలి తొమ్మిది రోజుల్లో ఈ సినిమాకు 82 కోట్లు మాత్రమే కలెక్ట్ అయ్యాయి. అయితే, 100 కోట్ల క్లబ్‌లో కచ్చితంగా చేరుతుందనే మాటలు వినిపిస్తున్నాయి. అజయ్ దేవ్‌గణ్ నటిస్తున్న బోళా విడుదలయ్యే వరకు థియేటర్లలో ఈ సినిమాకు పెద్ద కాంపిటిషన్ అయితే లేదు. ఓ వైపు పఠాన్ ఇంకా థియేటర్లలో ఉండటం వల్ల తూ జూటీకి చాలినన్ని థియేటర్లు దొరకలేదట. మంచి థియేటర్లు పడి ఉంటే ఇప్పటికే 120 కోట్ల కలెక్షన్లు వచ్చేవన్నది మేకర్స్ మాట. ఇంటర్నేషనల్ మార్కెట్‌లో ఈ సినిమా కలెక్షన్లు 3 మిలియన్లు దాటింది. ఆల్రెడీ ఓవర్సీస్ బిజినెస్ 5 మిలియన్లకు జరిగింది. మేకర్స్ ఎక్స్ పెక్ట్ చేసిన కలెక్షన్లు 30 పర్సెంట్ డ్రాప్‌లో ఉన్నప్పటికీ, మౌత్ టాక్ మాత్రం బావుంది. ప్యాండమిక్ తర్వాత విడుదలైన సినిమాల్లో ఎనిమిదో పొజిషన్‌ని గానీ, తొమ్మిదో పొజిషన్‌ని గానీ ఈ చిత్రం హోల్డ్ చేస్తుందనే మాటలున్నాయి. పెళ్లి తర్వాత రణ్‌బీర్‌కి కలిసొస్తోంది. ఆలియాతో ఆయన ఫస్ట్ టైమ్ చేసిన బ్రహ్మాస్త్ర మంచి హిట్ అయింది. ఇప్పుడు తూ జూటీ మే మక్కర్‌కి కూడా చాలా మంచి స్పందన వస్తోంది. తొలి రోజు 14.25 కోట్లు, రెండో రోజు 9.25కోట్లు, మూడో రోజు 9 కోట్లు, నాలుగో రోజు 14.5, ఐదో రోజు 14.25, ఆరో రోజు 5.40 కోట్లు, ఏడో రోజు 5.25 కోట్లు, ఎనిమిదో రోజు



4.70 కోట్లు, తొమ్మిదో రోజు 4.40 కోట్లు నెట్ కలెక్షన్లు తెచ్చుకుంది ఈ మూవీ. ఇందులో శ్రద్ధకపూర్ బికినీ డ్రస్సులకు ఫిదా అవుతున్నారు బాలీవుడ్ తంబిలు. రణ్‌బీర్ సినిమా సక్సెస్ అయినందుకు దగ్గరివారికి పార్టీ ఇచ్చారు ఆలియా.

# 'సార్' ఓటీటీలోకి వచ్చేసాడు.

తమిళ్, హిందీ, ఇంగ్లీష్ అనే తేడా లేకుండా అన్ని ఇండస్ట్రీల్లో సినిమాలు చేస్తూ హిట్ కొడుతున్నాడు ధనుష్. పాన్ ఇండియా ఇమేజ్ తో పాటు పర్ఫెక్ట్ యాక్టర్ అనే ఇమేజ్ ని కూడా మైంటైన్ చేస్తున్న ధనుష్, తెలుగులో మొదటిసారి చేసిన సినిమా 'సార్'. తమిళ్ లో 'వాతి'గా రిలీజ్ అయిన ఈ మూవీని సితార ఎంటర్టైన్మెంట్స్ ప్రొడ్యూస్ చేసింది. వెంకీ అట్లూరి తెలుగులో ధనుష్ కి సాలిడ్ స్టార్ట్ ఇచ్చాడు. అన్ని సెంటర్స్ లో పాజిటివ్ టాక్ తెచ్చుకున్న 'సార్' సినిమా ఇప్పటికీ కొన్ని సెంటర్స్ లో స్ట్రాంగ్ హోల్డ్ ని మైంటైన్ చేస్తోంది. సోషల్ కాజ్ ఉన్న సార్ సినిమా ధనుష్ కి తెలుగులో సాలిడ్ డెబ్యు ఇచ్చింది. విజయ్, కార్తి, సూర్య, రజినీకాంత్, కమల్ హాసన్ లాంటి హీరోలకి తెలుగులో ఎప్పటినుంచో మార్కెట్ ఉంది కానీ ధనుష్ మొదటి సినిమాతోనే క్రియేట్ చేసిన ఇంపాక్ట్ ఎవరూ ఇవ్వలేకపోయారు. ఇప్పటివరకూ సార్ సినిమా తెలుగు తమిళ భాషల్లో కలిపి వంద కోట్లకి పైగానే రాబట్టింది. ఇందులో ఎక్కువ శాతం కలెక్షన్స్ తెలుగు నుంచే వచ్చినవి కావడం విశేషం. కొత్త సినిమాల విడుదలతో సార్ సినిమాకి కాస్త థియేటర్స్ కౌంట్ తగ్గాయి. దాదాపు సార్ సినిమా థియేట్రికల్ రన్ కంప్లీట్ అవ్వడంతో, ఒటీటీలో ప్రత్యక్షం అయిపోయింది. ఒటీటీ దిగ్గజం నెట్ ఫ్లిక్స్ లో సార్ సినిమా, వాటి సినిమా ఈరోజు నుంచి స్ట్రీమ్ అవుతున్నాయి. థియేటర్ లో ధనుష్ యాక్టింగ్ ని మిస్ అయిన వాళ్లు ఇంట్లో కూర్చోని చూస్తూ ఈ వీక్ ఎండ్ ని ఎంజాయ్ చెయ్యండి.



## ఓటీటీలో విడుదల కానున్న

# అక్షయ్ సినిమా

అక్షయ్‌కుమార్‌కి ఇప్పటికి తొమ్మిది బ్యాక్ టు బ్యాక్ ఫ్లాపులున్నాయి. జయాపజయాలు మనల్నేం చేయవు. మన కర్తవ్యం మనం చేసుకుంటూ ముందుకు సాగాల్సిందేనని అంటున్నారు అక్షయ్‌కుమార్. బచ్చన్ పాండే, సమ్రాట్ పృథ్వీరాజ్, రక్షా బంధన్, రామ్ సేతు, సెల్ఫీ వరుసగా విడుదలై ఫ్లాప్ అయ్యాయి. అయినా అవన్నీ నాకేం పట్టవన్నట్టున్నారు అక్షయ్‌కుమార్. వాటిని పట్టించుకుంటూ కూర్చుంటే ముందుకు సాగలేం అన్నది అక్షయ్ చెబుతున్న మాట. ప్రస్తుతం ఆయన చేతిలో ఓఎంజీ2, క్యాప్సూల్ గిల్, సూరరైపోట్రు రీమేక్, బడేమియా చోటుమియా, హెరాఫెరీ3 తో పాటు ఇంకా కొన్ని సినిమాలున్నాయి. అక్షయ్ సినిమాలకు థియేట్రికల్ రన్ రాకపోవడంతో, ఓఎంజీ2ని ఓటీటీలో విడుదల చేయాలని అనుకుంటున్నారట మేకర్స్. అయితే దీని మీద మిక్స్ ఒపీనియన్స్ వస్తున్నాయి. ఓఎంజీ2ని థియేటర్లలోనే విడుదల చేయాలి. ఫస్ట్ పార్టుకి స్పెషల్ అభిమానులు ఉన్నారు. అలాంటప్పుడు సెకండ్ పార్టుని అనామకంగా ఎందుకు ఓటీటీలో విడుదల చేయడం అని ఓ నెటిజన్ అభిప్రాయపడ్డారు. మరో ఫ్యాన్ మాత్రం ఇది మంచి డెసిషనే అన్నారు. చూడాలనుకున్నవారికి ఓటీటీలో అందుబాటులో ఉండం మంచిదేగా అని అన్నారు. అయితే ఇంకో నెటిజన్ మాత్రం –ఫ్యాన్స్ మధ్య అభిప్రాయ బేధాలను పక్కనపెడితే, ఓటీటీలో విడుదల చేయడం మంచి నిర్ణయం కాదు. అక్షయ్ ఎన్నాళ్లుగానో ఎదురుచూస్తున్న బాక్సాఫీస్ సక్సెస్‌ని ఓఎంజీ2 తప్పక అందిస్తుంది. ఒకవేళ సినిమాలో ఏమైనా కాంట్రవర్షియల్ పాయింట్స్ ఉండటం వల్ల, థియేట్రికల్ రిలీజ్ చేయడం ఎందుకు అని భావిస్తే నో ప్రాబ్లం. అలాంటివేమీ లేని పక్షంలో థియేట్రికల్ రిలీజ్‌కి వెళ్లడమే బెటర్ అని అన్నారు. ఓఎంజీని ఉమేష్ శుక్లా తెరకెక్కించారు. ఓఎంజీ2ని అమిత్ రాయ్ రూపొందించారు. 2021లో ఈ సినిమా ఫస్ట్ లుక్ పోస్టర్ విడుదలైంది. ఇప్పటికీ విడుదల తేదీని ప్రకటించలేదు మేకర్స్. ఓఎంజీ తెలుగులో గోపాల గోపాల పేరుతో రిలీజ్ అయింది.



# క్షమాపణలు చెప్పిన సింగర్ కాలభైరవ

'నాటు నాటు' పాటకు ఆస్కార్ దక్కడం, అక్కడి వేదికపై లైవ్ పెర్ఫామెన్స్ ఇవ్వడంపై సింగర్ కాలభైరవ హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సోషల్ మీడియా వేదికగా తన సంతోషాన్ని షేర్ చేసుకున్నారు. 'ఆర్ఆర్ఆర్' లో భాగమై బెస్ట్ ఒరిజినల్ సాంగ్ కేటగిరీ కోసం ఆస్కార్స్?లో పెర్ఫార్మెన్స్ ఇచ్చే అవకాశం వచ్చినందుకు కృతజ్ఞతుడిగా భావిస్తున్నా. ప్రత్యక్షంగా, పరోక్షంగా అందరూ సహకరించడం వల్లే ఈ ఘనత సాధ్యమైంది. రాజమౌళి బాబా, నాన్న, ప్రేమ్ రక్షిత్ మాస్టర్, ఎస్ఎస్ కార్తికేయ అన్న.. వారందరి కృషి వల్లే ఈ పాట విశ్వవ్యాప్తమైంది. ప్రపంచవ్యాప్తంగా ఉన్న సినీ ప్రేమికులతో, సంగీత ప్రియులతో డాన్స్ చేయించిందీ పాట' అని అందరికీ థ్యాంక్స్ చెప్పారు కాలభైరవ. ఇదంతా బాగానే ఉంది కానీ ఈ పోస్టులో యంగ్ టైగర్ జూనియర్ ఎన్టీఆర్, మెగా పవర్‌స్టార్ రామ్‌చరణ్ పేర్లను ప్రస్తావించడం మర్చిపోయాడు. దీంతో వారి ఫ్యాన్స్ కాలభైరవపై మండిపడుతున్నారు. సోషల్ మీడియా వేదికగా తనపై వస్తోన్న నెగెటివిటీని గ్రహించిన కాలభైరవ వెంటనే మరో పోస్ట్ పెట్టాడు. 'నాటు నాటు', 'ఆర్ఆర్ఆర్ ఇంత విజయవంతమవ్వడానికి తారక్ అన్న, చరణ్ అన్నలే కారణమని చెప్పడంలో నాకు ఎలాంటి సందేహం లేదు. అయితే అకాడమీ వేదికపై ప్రదర్శనలో అవకాశం రావడానికి నావైపుగా ఎవరెవరు సహకరించారనేది నేను మాత్రమే మాట్లాడా. అంతకుమించి ఇంకేమీ లేదు. అయితే అది తప్పుగా అర్థమైంది. ఇందుకు హృదయపూర్వకంగా క్షమాపణలు కోరుతున్నా' అని ట్వీట్ చేశారు కాలభైరవ. కాగా ఆస్కార్ వేడుకలో 'నాటు నాటు' పాటకు లైవ్ పెర్ఫామెన్స్?తో అదరగొట్టారు కాలభైరవ, రాహుల్ సిప్లిగంజ్. వీళ్ల పాటకు హాలీవుడ్ డాన్సర్లు స్టేజీ పెర్ఫామెన్స్ అందరినీ ఆకట్టుకున్నారు.

# మనసు గుబులుగా ఉంది

చాలా కాలం తర్వాత డైరెక్టర్ కృష్ణవంశీ తెరకెక్కిస్తోన్న లేటేస్ట్ చిత్రం రంగమార్తండ. బ్రహ్మానందం, రమ్యకృష్ణ, ప్రకాష్ రాజ్ ప్రధాన పాత్రలలో నటిస్తోన్న ఈ ఇప్పటికే షూటింగ్ కంప్లీట్ చేసుకుని విడుదలకు సిద్ధమయ్యింది. అన్ని కార్యక్రమాలు పూర్తైన ఈ మూవీ ఉగాది కానుకగా ఈనెల 22న ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. ఈ ప్రచార కార్యక్రమాల్లో భాగంగా గురువారం ఈ మూవీ స్పెషల్ షో వేశారు. సినీ ప్రముఖులు, డైరెక్టర్స్, ప్రొడ్యూసర్స్ ఈ చిత్రాన్ని వీక్షించి డైరెక్టర్ కృష్ణవంశీపై మరోసారి ప్రశంసలు కురిపించారు. ఇప్పటికే డైరెక్టర్ శేఖర్ కమ్ముల స్పందిస్తూ.. రంగమార్తండ చూస్తున్నంతసేపు తాను కన్నీళ్లు ఆపుకోలేకపోయానని అన్నారు. ఈ చూస్తే తన గుండె బరువయిపోయిందని.. మనసంతా గుబులుగా ఉందని అంటున్నారు సింగర్ సునీత. తాజాగా రంగమార్తండ స్పెషల్ షో చూసిన సింగర్ సునీత ఈ చిత్రంపై ఆసక్తికర కామెంట్స్ చేశారు. 'ఒక లో ఒక మూడు క్యారెక్టర్స్.. ఎంతో ఇంపాక్ట్ క్రియేట్ చేశాయి. ప్రకాష్ రాజ్, రమ్యకృష్ణ, బ్రహ్మానందం వారి పెర్ఫ్మెన్స్ తో గుండె అంత బరువైపోయింది. మనసంత గుబులుగా అనిపిస్తుంది. ఇటువంటి రెగ్యులర్ గా ఉంటే బయటపడేందుకు రకరకాల మార్గాలు వెతుకుతుంటాం. కానీ నాకు మాత్రం ఆ బరువు చాలా బాగుంది. మనసు గుబులుగా ఉన్నా అందులో ఉండిపోవాలనిపిస్తోంది. అలాంటి గొప్ప పెర్ఫామెన్స్ నటీనటుల నుంచి తీసుకురావడం డైరెక్టర్ కృష్ణవంశీ గారికే సాధ్యమం. ఈ మీ హృదయాన్ని కదిలించే సన్నివేశాలు చాలా ఉన్నాయి ' అంటూ చెప్పుకొచ్చారు సునీత.

# జపాన్‌లో 'ఆర్ఆర్ఆర్' అరుదైన రికార్డు

ప్రపంచ వ్యాప్తంగా 'ఆర్ఆర్ఆర్' హవా ఇప్పట్లో తగ్గేలా కనిపించడం లేదు. దర్శకధీరుడు రాజమౌళి దర్శకత్వంలో తెరకెక్కన ఈ సినిమాలో రామ్ చరణ్, ఎన్టీఆర్ లు ప్రధాన పాత్రలలో నటించారు. ఈ సినిమా విడుదల అయినప్పటి నుంచీ సంచలనాలను క్రియేట్ చేస్తూనే ఉంది. ఈ సినిమా అంర్జాతీయంగా ప్రశంసలు అందుకోడమే కాకుండా ఎన్నో ఇంటర్నేషనల్ అవార్డులను అందుకుంది. అన్నిటికంటే ముఖ్యంగా ఇటీవలే ఈ మూవీలో 'నాటు నాటు' పాటకు గానూ బెస్ట్ ఒరిజినల్ సాంగ్ కేటగిరీలో ఆస్కార్ అవార్డు వరించింది. దీంతో ఈ మూవీ పేరు ప్రపంచ వ్యాప్తంగా మారుమోగింది. ఈ సంతోషంలో ఉండగానే 'ఆర్ఆర్ఆర్' మూవీ మరో సరికొత్త రికార్డును సృష్టించింది. అదేంటంటే.. ఈ సినిమాను గతేడాది అక్టోబర్ 21 న జపాన్ దేశంలో విడుదల చేశారు. అక్కడ కూడా 'ఆర్ఆర్ఆర్' సూపర్ హిట్ టాక్ ను సొంతం చేసుకుంది. తాజగా జపాన్ లో రూ..80 కోట్లు కలెక్షన్లు సాధించి అత్యధిక వసూళ్లు సాధించిన తొలి ఇండియన్ సినిమాగా రికార్డుకెక్కింది. ఇక అక్కడ రూ.100 కోట్లు వసూళ్లు చేసిన క్లబ్లో చేరే రికార్డు ఒక్కటే బాకీ ఉంది. 'ఆర్ఆర్ఆర్' కు ప్రపంచ వ్యాప్త గుర్తింపు రావడంతో ఈ సినిమాను జపాన్ లో కూడా రిలీజ్ చేశారు మేకర్స్. అక్కడ కూడా 'ఆర్ఆర్ఆర్' తన సత్తాను చాటింది. ఈ సినిమాను అక్కడ విడుదల చేసినప్పటినుంచీ నిరంతరాయంగా థియేట్రికల్ రన్ కొనసాగుతూ దిగ్విజయంగా 20 వ వారంలోకి ప్రవేశించింది. అంతే కాదు ఇప్పటి వరకూ రూ.80 కోట్లకు పైగా వసూలు చేసి రికార్డు సృష్టించింది. జపాన్ లో 44 నగరాలలో 209 స్క్రీన్ 31 ఐమాక్స్ లలో విడుదలైన ఈ సినిమా అత్యధిక వసూళ్లు సాధించిన ఇండియన సినిమాగా నిలిచింది. ఈ సినిమా థియేట్రికల్ రన్ టైమ్ ముగిసే సరికి రూ.100 కోట్ల కలెక్షన్లను సాధిస్తుందని ఫిల్మ్ వర్గాలు అంచనా వేస్తున్నారు. నిజంగా జపాన్ లో ఈ మూవీ రూ.100 కోట్ల మార్క్ దాటితే మరో సంచలనమే అవుతుందని చర్చించుకుంటున్నారు ఫిల్మ్ లవర్స్. ఇక ఇటీవలే ఈ సినిమాలోని 'నాటు నాటు' పాటకు ఆస్కార్ అవార్డు లభించింది. మొట్టమొదటి సారిగా ఓ పక్కా ఇండియన్ సినిమాకు ఆస్కార్ రావడంతో భారతీయులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. మార్చి 13 న అమెరికాలో జరిగిన ఆస్కార్ వేడుకల్లో 'నాటు నాటు' పాటకు బెస్ట్ ఒరిజినల్ సాంగ్ కేటగిరీలో ఆస్కార్ వరించింది. అలాగే విశ్వవేదికపై 'నాటు నాటు' పాట లైవ్ ప్రదర్శనతో ఆస్కార్ వేదిక దద్దరిల్లింది. ఆస్కార్ రాకతో 'ఆర్ఆర్ఆర్' మూవీ టీమ్ పై ప్రశంసలు జల్లు కురుస్తోంది. ఇటీవలే మూవీ టీమ్ అమెరికా నుంచి తిరిగి స్వదేశానికి వచ్చింది.



PRINTED AND PUBLISHED BY V.NARSINGAM, ON BEHALF OF CH.V. PRABHAKAR RAO AND PRINTED AT SRI SHARADHA OFFSET PRINTERS. H.NO.9-14/8/3, BUGGARAM VILLAGE AND MANDAL, BUGGARAM GRAMAPANCHAYATH- 505454, JAGTIAL DISTRICT, TELANGANA STATE.. PUBLISHED AT 6-6-206,PADMA NAGAR, JAGTIAL - 505327, JAGTIAL DISTRICT, TELANGANA STATE.
EDITOR : CH V. PRABHAKAR RAO, RNI T.C. TELTEL/2021/81092.
PHONE : 9391533339 EMAIL: prajamantalu@gmail.com